సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మా ప్రత్యేకత.

న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 151 వెల : 4 శుక్రవారం 16 మే 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



# సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

- కాళేశ్వరం వద్ద సిఎం, మంత్రుల పుణ్యస్నానం
- సరస్వతీ మాత విగ్రహాన్ని ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

**కాళేశ్వరం,మే15:** కాళేశ్వరం వద్ద సరస్వతీ పుష్కరాలు ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరస్వతీ పుష్కరస్నానం ఆచరించారు. గురువారం సాయ ంత్రం కాళేశ్వరం చేరుకున్న సిఎం రేవంత్.. సరస్వతీ పుష్కర ఘాట్ ను ప్రారంభించారు. అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి లతో కలిసి పుష్కరస్నానం ఆచరించారు. ఆ తర్వాత సరస్వతీదేవి విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించారు. అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు- చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని, భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. గోదావరి,

వివరాలు 2లో

# కంచె గచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధరించండి

- యధాతథ స్థితి కొనసాగించకుంటే జైలుకెళ్లక తప్పదు
- భూములపై మరోమారు విచారించిన సుప్రీం
- విచారణ జూలై 18కి వాయిదా వేసిన ధర్మాసనం



**/న్యూఢిల్లీ,మే15:** హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? అనేది స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చర్యలు మొదలు పెట్టారని ధర్మాసనం మరోసారి ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలంది. కేంద్ర సాధికార సంస్థ దాఖలు చేసిన నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది సమయం కోరారు. పర్యావరణానికి జరిగే నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టకపోతే సీఎస్ సహా కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా విజిల్ బ్లోయర్స్, విద్యార్థులపై కేసుల

వివరాలు 2లో



## అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

- ఆ భయంతోనే కులగణనకు మోడీ అంగీకారం
- బీహార్పర్యటనలో రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,మే15:** దేశంలో అణ గారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోదీ కులగణనకు అంగీకరించారని

వివరాలు 2లో

## కర్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు

- ముందు వెళ్లి క్షమాపణలు చెప్పండి
- మధ్యప్రదేశ్ మంత్రికి సుప్రీం ఆదేశాలు



**/న్యూఢిల్లీ,మే15:** సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు చేసినం దుకు ముందుగా క్షమాపణలు చెప్పాలని మధ్యప్రదేశ్ మంత్రిని సుప్రీం ఆదేశిం చింది. ముందు వెళ్లి హైకోర్టులో క్షమాపణలు చెప్పండి. ఇలాంటి అంశాల్లో కాస్త సున్నితంగా వ్యవహరించండని ఆగ్రహం వ్యక్తంచేసింది. పాకిస్థాన్‌తో పోరుకు సంబంధించి మీడియాకు వివరాలు వెల్లడిస్తూ వచ్చిన సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. హైకోర్టు ఆదేశాల మేరకు ఆయనపై కేసు కూడా నమోదైంది. ప్రస్తుతం ఈ వ్యవహారం సుప్రీం కోర్టుకు చేరింది. హైకోర్టు ఆదేశాలపై ఆయన అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిం చారు. మంత్రి పిటిషన్‌ను శుక్రవారం విచారించేందుకు కోర్టు అంగీకరించింది. అంతేగాకుండా

వివరాలు 2లో

## 8వేల కోట్ల ఫీజు బకాయిలు

- తక్షణమే చెల్లించి ఆదుకోండి
- సిఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ



**/హైదరాబాద్,మే15:** తక్షణమే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని తెలంగాణ ప్రభు త్వాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రూ. 8వేల కోట్ల బకాయిలు పేరుకు పోయాయి. బకాయిలు చెల్లించక పోవడంతో ప్రైవేటు- కళాశాలలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీ రింగ్ కళాశాలలు మూతపడ్డాయి. కొన్ని కాలేజీ లు ఫీజులు చెల్లించనిదే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రభుత్వమే విస్మరించిందని ఆయన మండిప డ్డారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 8,000 కోట్ల ఫీజు బకాయిలు పేరుకు పోయాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. బండి సంజయ్ పేర్కొన్న వివరాల ప్రకారం, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపో వడంతో ప్రైవేట్ కళాశాలల

వివరాలు 2లో

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి : కేటీఆర్



**/హైదరాబాద్,మే15:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచ గచ్చిబౌలి భూ ముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. ప్రభుత్వం తరఫున వాదిస్తున్న అడ్వకేట్‌ను సుప్రీంకోర్టు హెచ్చరిం చింది. కంచ గచ్చిబౌలి అడవుల విధ్వంసానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు అధికారులను జైలుకు పంపించాలా అంటూ హెచ్చరించింది. రేవంత్ రెడ్డి చేసిన తప్పులకు తెలంగాణ ప్రభుత్వ అధికారులు శిక్ష ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ అధికారులకు సుప్రీంకోర్టు హెచ్చరికలు జారీ చేసింది. రేవంత్ రెడ్డి మూర?త్వం వల్ల అధికా రులు జైలుకు వెళ్లాల్సి వస్తుంది. వీటన్నింటికీ తాను బాధ్యుడిని కాదని రేవంత్ రెడ్డి తప్పించుకునే అవకాశం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై, కంచె గచ్చిబౌలి

వివరాలు 2లో



## యాదాద్రిని దర్శించుకున్న సుందరాంగులు

- పోచంపల్లిలోనూ ఇక్కత్ చీరలపై మక్కువ

**యాదగిరిగుట్ట,మే15:** మిస్‌వరల్డ్ పోటీ కోసం హైదరాబాద్ చేరుకున్న అందగత్తెలు వివిధ ప్రాంతాలను సందర్శిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ గెస్ట్‌హౌస్ నుంచి బ్యాటరీ వాహనాల్లో చేరుకున్న సుం దరీమణులు అఖండ దీపారాధన మండపంలో

వివరాలు 2లో

## అతివల రామప్ప పర్యటనపైనా రాజకీయమా..?

- కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్న బిఆర్ఎస్ నేతలు
- సబితమ్మకు ఇప్పుడు తెలంగాణ గుర్తుకు వచ్చిందా
- మండిపడ్డ మంత్రి సీతక్క



**ములుగు,మే15:** మిస్ వరల్డ్ కంటేస్టెంట్ల ములుగు, రామప్ప దేవాలయ పర్యటనను వివాదాస్పదం చేస్తున్నారని బిఆర్ఎస్‌పై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రతి అంశాన్నీ వక్రీకరించడం బిఆర్ఎస్‌కు పరిపాటిగా మారిందని అంటూ ఫైర్ అయ్యారు. ప్రతి చిన్న విషయానికి తెలంగాణ సెంటిమెంటును రుద్ది తెలంగాణ ప్రతిష్టను దిగజార్చవద్దని మంత్రి సీతక్క

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## 8వేల కోట్ల ఫీజు బకాయిలు

(మొదటి పేజీ తరువాయి)

యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అధ్యాపకులకు జీతాలు, సిబ్బందికి భత్యాలు, కాలేజీల నిర్వహణ ఖర్చులు కూడా భరించలేని స్థితిలో ఉన్నాయని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీ రింగ్ కళాశాలలు మూతపడటం ప్రారం భించాయని బండి సంజయ్ హెచ్చరించారు. విద్యార్థులకు ఫీజులు చెల్లించనిదే సర్టిఫికెట్లు- ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల మధ్య వాగ్వాదాలు తీవ్రమై పోలీస్ స్టేషన్ల దాకా కేసులు వెళ్లుతున్నాయని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఫీజు బకాయిలను వన్ టైం సెటిల్ మెంట్ చేయాలని ఒకసారి, మరోసారి 12 వాయిదాల్లో చెల్లిస్తామని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ మాటలను విస్మరించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఈ విద్యా సంవత్సరం నుండే బకాయిలను నిర్ణీత వ్యవధిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బండి సంజయ్ ప్రభుత్వానికి హితవు పలుకుతూ, విద్యార్థుల భవిష్యత్తును, కళాశాలల మనుగడను దృష్టిలో పెట్టు-కుని తక్షణమే బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యారంగంపై ప్రభుత్వం చూపుతున్న అలసత్వం లక్షలాది మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మానసిక క్షోభ కలిగిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారంలో చేసిన తప్పులను ఒప్పుకోవాలి. వందల బుల్డోజర్లతో ధ్వంసం చేసిన కంచె గచ్చిబౌలి అడవులను తిరిగి పునరుద్ధరించాలి. లేకుంటే రేవంత్ రెడ్డికి కోర్టు శిక్షలు తప్పవు. కంచె గచ్చిబౌలి భూములను అమ్మి పది వేల కోట్ల రూపాయల స్కాం చేయడం ముమ్మాటికి అవినీతి, నమ్మక ద్రోహమే. సెలవు దినాల్లో బుల్డోజర్లను పంపి అడవులను ధ్వంసం చేయడం ముమ్మాటికి పర్యావరణ చట్టాల ఉల్లంఘనే. రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్య చర్యల ఫలితంగా పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగింది. కంచె గచ్చిబౌలి భూములను ప్రభుత్వం కాపాడా ల్సిందే. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తాను సృష్టిం చిన విధ్వంసానికి, తన బాధ్యతారాహిత్యానికి, చేసిన పది వేల కోట్ల స్కాంకు బాధ్యత వహించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## యాదాద్రిని దర్శించుకున్న సుందరాంగులు

(మొదటి పేజీ తరువాయి)

జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులు, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలయ ఏఈవో భాస్కర్ తదితరులు ఉన్నారు. అక్టోపస్, తెలంగాణ స్పెషల్ పోలీస్, ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది భద్రతను పర్యవేక్షించారు. టూరిజం విలేజ్‌గా గుర్తింపు తెచ్చుకున్న పోచంపల్లిని ఆఫ్రికా ఖండానికి చెందిన 25 దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించారు. వారికి స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఇక్కత్ చీరల ప్రత్యేకత, తయారీ విధానాన్ని విదేశీ అతిథులు పరిశీలించారు. పలువురు భామలు స్వయంగా చీరలను నేసి సంబరపడ్డారు.

## నాంపల్లి వద్ద రౌడీషీటర్ దారుణ హత్య

/హైదరాబాద్,మే15: నగరంలోని నాంపల్లిలో దారుణం చోటు-చేసుకుంది. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రౌడీషీటర్ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకి వెళితే.. చాంద్రాయణగుట్టకు చెందిన అయాన్ ఖురేషీ ఓ కేసు నిమిత్తం నాంపల్లి కోర్టుకు వచ్చాడు. అనంతరం తిరిగి వెళ్తుండగా ఐదుగురు దుండగులు ఆయన్ను వెంబడిం చారు. క్యాన్సర్ ఆస్పత్రి వద్ద తొలుత బ్యాట్‌తో దాడి చేశారు. అనంతరం కత్తులతో గొంతు కోసి పొట్టలో పొడి చి చంపారు. హత్యకు ఉపయోగించిన బ్యాట్, కత్తులను ఘటనాస్థలంలోనే వదిలి పరారయ్యారు.

## సౌదీలో తెలంగాణ వాసి అనుమానాస్పద మృతి

సూర్యాపేట,మే15: సౌదీ అరేబియాలో కోదాడకు చెందిన వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. షేక్ తాజుద్దీన్ సౌదీలో పదేళ్లుగా కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 8న కాలిన గాయాలతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది కలిసే ఈ త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు జరగనుంది. బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో సరస్వతి నదికి పుష్కరాలు మొదల య్యాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకే బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కరకాలం ప్రారంభమవుతున్నా.. గురువారం సూర్యోదయం నుంచి పుష్కర స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం ఆలయ అర్చకులు వివరించారు. దీంతో గురువారం వేకువజామున 5.44 గంటలకు సరస్వతి ఘాట్ వద్ద శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. కాగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదులు కలిసి త్రివేణి సంగమంగా ప్రవహిస్తోంది. కాళేశ్వర క్షేత్రం వద్ద త్రివేణి సంగమ తీరంలో ఇవాళ్టి నుంచి ఈనెల 26వ తేదీ వరకు సుమారుగా 12 రోజుల పాటు- సరస్వతీ నది పుష్కరాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాళేశ్వరం యాప్, వెబ్ పోర్టల్‌ను ప్రారంభించి, భక్తులు సాంకేతికంగా పొందే సేవలను సైతం అందులో పొందుపరిచారు. సదరు పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సుమారు 50 వేలకు పైగా భక్తులు వచ్చి పుష్కర స్నానం చేయడంతో పాటు- పిండప్రదానం, దంపతీ స్నానం, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్లను దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు- చేశారు.

## కంచె గచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధరించండి

(మొదటి పేజీ తరువాయి)

విషయాన్ని పలువురు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేసినట్లు- తెలపగా.. ఈ పిటిషన్‌తో కలిపి విచారించడం కుదరదని సీజేఐ స్పష్టం చేశారు. కావాలనుకుంటే వేరే పిటిషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు. అనంతరం తదుపరి విచారణను జులై 23కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. హెచ్‌సీయూలో 120 ఎకరాల్లో చెట్ల కూల్చివేత విధ్వంసంపై సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు విచారణ జరిపింది. హెచ్‌సీయూలో విధ్వంసానికి సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ- హెచ్‌సీయూ విధ్వంసాన్ని పరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు-, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ- సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం సైతం నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో మే 15 వరకు మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. గతంలో విచారణ సమయంలోనూ తెలంగాణ ప్రభుత్వం సరైన నివేదిక ఇవ్వాలని.. అలా ఇవ్వకపోతే సీఎస్‌ను జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం విధితమే. చెట్లను నాటడానికి ఏ విధమైన పద్ధతులను అనుసరిస్తారో చెప్పాలంటూ సూచించింది. ప్రభుత్వం, సీఎస్‌ను ఎవరినీ కూడా ఉపేక్షించబోమని హెచ్చరించింది.

## అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాల తరఫున పోరాడుతున్న ప్రతిపక్షానికి ప్రధాని భయపడ్డారని అన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ- విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేవలం 5శాతం మంది ప్రజల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దళితులు, ఓబీసీలు, ఆదివాసీలకు ఈ ప్రభుత్వంలో స్థానం లేదని, కార్పొరేట్ వ్యక్తులకే మోదీ గవర్నమెంట్ వత్తాసు పలుకుతోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, ప్రైవేటు- కళాశాలలు, యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా వీటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకుల్నీ అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బిహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే బిహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన 'శిక్షా న్యాయ్ సంవాద్' కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథిలా యూనివర్సిటీ- ప్రాంగణంలో ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు, అధికారులు ఎంతో ప్రయత్నించారు. యూనివర్సిటీ- గేటు- బయటే నా కారును నిలిపివేశారు. అయినా, నేను వెనకడుగు వేయలేదు. నడుచుకుంటూ సభా వేదిక మీదికి చేరుకున్నాను. బిహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా? మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించింది. ఇదే శక్తి నరేంద్ర మోదీని గద్దె దించుతుంది. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణను మోదీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసని రాహుల్ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కాకుండా...అంబానీ, అదానీల కోసమే పని చేస్తోందని రాహుల్ విమర్శించారు.

## కర్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తీరును తప్పుపట్టింది. ఎలాంటి మాటలు మాట్లాడుతున్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి మీడియాకు వివరాలను వెల్లడించిన కర్నల్ ఖురేషీని ఉద్దేశిస్తూ ఆమెను 'ఉగ్రవాదుల సోదరి' అని విజయ్ షా వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఇదికాస్త తీవ్ర దుమారం రేగడంతో మంత్రి వ్యాఖ్యలను హైకోర్టు బుధవారం సుమోటోగా తీసుకుంది. శత్రుత్వం, విద్వేషాన్ని ప్రోత్సహించినందుకు ఆయనపై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయాలని జస్టిస్ అతుల్ శ్రీధరణ్, జస్టిస్ అనురాధా శుక్లాలతో కూడిన ధర్మాసనం పోలీసులను ఆదేశించింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి తమకు నివేదించాలని రాష్ట్ర డీజీపీని న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ... దేశంలో ఇంకా సమగ్రత, క్రమశిక్షణ, త్యాగం, నిస్వార్థం, గౌరవం, అజేయమైన ధైర్యం నిండి ఉన్న సంస్థ ఒక్క సైన్యం మాత్రమేనని పేర్కొన్నారు. అటు జాతీయ మహిళా కమిషన్ కూడా మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న మహిళలపై ఇటు-వంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని పేర్కొంది. మంత్రి చేసిన వ్యాఖ్యలపై భాజపా సీనియర్ నాయకుడు ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ స్పందించారు. విజయ్ షాను 'మూర్ఖుడు' అని ఆయన సంబోధించారు. మరోవైపు విజయ్ షాపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రధాని మోదీని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది.

## అతివల రామప్ప పర్యటనపైనా రాజకీయమా..?

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. ఈ సందర్భంగా నిన్న మిస్ వరల్డ్ కాంటెస్ట్ వరంగల్ వేయి స్తంభాల గుడి, రామప్ప గుడి వద్ద హెరిటేజ్ వాక్ పర్యటన ఏర్పాట్లు- చేసిన ఉన్నతాధికారులకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. హెరిటేజ్ వాక్ సక్సస్ కావడంతో బిఆర్ఎస్ నేతలు కళ్లలో నిప్పులు పోసుకున్నారని, కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని సె-టైర్లు వేశారు. ఇవంకా ట్రంప్ వచ్చినప్పుడు తోక పట్టుకొని తిరిగిన నాయకుడు.. ఎలాంటి సంస్కృతి సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసన్నారు. గుళ్లలోకి కాళ్ళు కడుక్కొని వెళ్ళడం గిరిజన సంప్రదాయం.. అదే అక్కడ పాటించారు. అందులో ఒక ఈవెంట్ మేనేజ్మెంట్ అమ్మాయి కాళ్ళకు నీళ్ళు పోసింది. దానిని పట్టు-కొని తెలంగాణ ప్రభుత్వం చేసిందని బద్నాం చేస్తున్నారని, నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం కాళ్ళు కడిగితే అందరి కాళ్ళు కడిగించాలి కదా..? దానిని ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గు అనిపించడం లేదా? కవితమ్మ కాళ్ళ దగ్గర కలెక్టర్‌ను కూర్చోబెట్టినప్పుడు.. కేసీఆర్ కలెక్టర్లతో కాళ్ళు మొక్కించుకోవడం మీ దురహంకారం కదా.. దానికి వ్యతిరేకంగానే కదా ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారు. తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత మీకుందా..? అంటూ నిప్పులు చెరిగారు. ఈమధ్య సబితా ఇంద్ర రెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, ఆమె

## క్యాన్సర్‌తో మృతిచెందిన కుటుంబానికి బాసట

● రూ.7లక్షల ఆర్థిక సాయం అందించిన సిఎం రేవంత్

/హైదరాబాద్,మే15: అల్లారుముద్దుగా పెంచుకున్న పాప ఒక్కసారిగా అనారోగ్యానికి గురైంది. ఆసుపత్రికి తీసుకెళితే బ్లడ్ క్యాన్సర్ అని పరీక్షల్లో తేలింది. పాపను రక్షించుకునేందుకు తల్లిదండ్రులు రూ.లక్షలు వెచ్చించారు. విషయం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి రావడంతో పాప చికిత్సకు రూ. 8 లక్షలు మంజూరు చేశారు. వ్యాధి ముదరడంతో పాప ప్రాణాలు కోల్పోయింది. ఆమె చికిత్సకు గతంలో చేసిన వ్యయానికి సంబంధించి మరో రూ.7 లక్షలను సీఎంఆర్ఎఫ్ నుంచి విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడంతో అధికారులు ఆ మొత్తాన్ని విడుదల చేశారు. హైదరాబాద్ ఎల్బీ నగర్‌కు చెందిన రఘు, మంజుల దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె వేదవల్లికి (5) 2022లో తీవ్ర జ్వరం రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు ఆమెకు బ్లడ్ క్యాన్సర్ అని తేల్చారు. పాపను రక్షించుకునేందుకు రెండేళ్ల పాటు తల్లిదండ్రులు పలు ఆసుపత్రుల చుట్టూ తిప్పారు. చికిత్స వ్యయం నానాటికీ భారమవడంతో 2024లో ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో వేదవల్లి చికిత్సకు అవసరమైన రూ.8 లక్షలను మంజూరు చేశారు. చికిత్స అందించినప్పటికీ అప్పటికే వ్యాధి తీవ్రత పెరగడంతో గతేడాది చివరలో వేదవల్లి మరణించింది. ఆమె చికిత్సకు గతంలో ఆ కుటుంబం పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది. దీంతో ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు రూ.7 లక్షలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశం మేరకు మంజూరు చేసిన రూ.7 లక్షల చెక్కును సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు వేదవల్లి తండ్రి రఘుకు గురువారం సచివాలయంలో అందజేశారు.


## వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్

● ముంబై, హైదరాబాద్‌లలో ఇడి సోదాలు

● భారీగా నగదు, ఆభరణాలు స్వాధీనం

/హైదరాబాద్,మే15: హైదరాబాద్‌లో మరోసారి ఈడీ సోదాలు కలకలం సృష్టించాయి. ముంబయి వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్‌లో దర్యాప్తును ఈడీ ముమ్మరం చేసింది. ముంబయి వసాయి విరార్ మున్సిపల్ కార్పోరేషన్ స్కామ్‌లో భాగంగా ఈడీ అధికారులు.. ముంబై, హైదరాబాద్‌తో పాటు 12 ప్రాంతాల్లో గురువారం సోదాలు నిర్వహించారు. ముంబైలో టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ- డైరెక్టర్‌గా పనిచేస్తున్న వైఎస్ రెడ్డి నివాసంలో ఈడీ అధికారులు తనిఖీలు చేసి.. భారీగా నగదును గుర్తించినట్లు సమాచారం. మొత్తం రూ.9 కోట్లకు పైగా నగదుతో పాటు రూ.23.25 కోట్లు విలువ చేసే బంగారం, వజ్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా గురువారం ముంబయి, హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. రూ.9.04 కోట్ల నగదు, రూ.23.25 కోట్లు విలువ చేసే బంగారం, వజ్రాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ తెలిపింది. ముంబయిలోని మిరా భయాందర్ కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసింది. ప్రభుత్వ, ప్రైవేటు- స్థలాల్లో అక్రమ నిర్మాణాలకు 2009 నుంచి అనుమతులు ఇచ్చారు. ఈ కేసులో సీతారాం గుప్తా, అరుణ్ గుప్తా కీలక నిందితులుగా ఉన్నారు. నిందితులు అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టి ప్రజలకు విక్రయించినట్టు- దర్యాప్తులో తేలింది. ఇందులో భాగంగా వీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ- డైరెక్టర్ వైఎస్ రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించింది. సోదాల్లో నిందితుల ఇళ్లలో నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ తెలిపింది.

## ఎయిర్‌పోర్టుల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ చేసే.. టర్కీ కంపెనీ క్లియరెన్స్ రద్దు



న్యూఢిల్లీ,మే15: పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడంతోపాటు డ్రోన్లు, ఆయుధాలు సరఫరా చేసిన టర్కీపై భారత్ కఠిన చర్యలు చేపడుతున్నది. దేశంలోని పలు విమానాశ్రయాల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలు అందించే టర్కీ సంస్థ సెలెబి ఏవియేషన్ సెక్యూరిటీ క్లియరెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ భద్రత దృష్ట్యా, సెలెబి ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ భద్రతా అనుమతిని రద్దు చేసినట్లు అందులో పేర్కొంది. కాగా, టర్కీకి చెందిన సెలెబి ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ సంస్థకు గ్రౌండ్ హ్యాండ్లింగ్ ఏజెన్సీ కేటగిరీ కింద 2022 నవంబర్ 21 అనుమతి లభించింది. ఢిల్లీ, ముంబై, చెన్నైతో సహా తొమ్మిది ప్రధాన విమానాశ్రయాలలో కీలకమైన

# గరిడేపల్లి మండల టిడిపి అధ్యక్షుడిగా ఎన్నికైన కీసరి నాగయ్య ముదిరాజ్

## పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని మండల కార్యకర్తలకు హామీ

**గరిడేపల్లి 15 మే,( న్యూస్ : 9 )** గరిడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ పురోగతికై పునర వైభవాన్ని తీసుకురావడానికి నా వంతుగా కృషి చేస్తానని టిడిపి మండల అధ్యక్షులుగా ఎన్నికైన కీసరి నాగయ్య మండల,గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీ పరిశీలకులు అమరారపు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల కమిటీ టిడిపి అధ్యక్షుడిగా కీసరి నాగయ్య ముదిరాజ్,ప్రధాన కార్యదర్శిగా పోలగాని సురేష్ గౌడ్ లను నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మండల కేంద్రంలో పత్రికా ప్రతినిధులతో కీసరి నాగయ్య మాట్లాడుతూ.



మండలంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం తనవంతుగా కృషి చేస్తానని అన్నారు.అలాగే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పిటిసి స్థానాలకు మండలంలోని అన్ని గ్రామాల్లో పోటీకి సన్నద్ధం చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో అన్ని స్థానాల్లో బలమైన కేడర్ ఉందని,ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని,ఈనాటికి గ్రామాల్లో సిసి రోడ్లు, వ్యవసాయ రోడ్లు,వాటర్ ట్యాంకుల నిర్మాణం,పాఠశాల భవనాలు,ప్రభుత్వ ఆసుపత్రి భవనాలు,బస్టాండ్, విద్యుత్ సబ్ స్టేషన్ వంటి అనేక మౌలిక సదుపాయాలు కేవలం తెలుగుదేశం హయాంలో జరిగినవేనని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి మండలంలోని తెలుగుదేశం కార్యకర్తలకు,నందమూరి మరియు నారా అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా జిల్లా ప్రధాన శ్రేణి వర్గం,కార్యకర్తలు, అభిమానులతో పాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజా సమస్యలు ఎక్కడుంటే మీ ఎమ్మెల్యే, మన ఉన్నతాధికారులు అక్కడుంటారు

**ప్రజా సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు విశ్రమించేదే లేదు..వీలైనంత త్వరగా గ్రామ ప్రజలకు త్రాగు నీటి సదుపాయం కల్పించాలి. సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులకు మిర్యాలగూడ శాసనసభ్యుల ఆదేశాలు.**

**దామరచర్ల 15 మే,(. న్యూస్ : 9** నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలో త్రాగు నీటి సమస్యపై మిషన్ భగీరథ, ఆర్ బ్ల్యూఎస్ మరియు విద్యుత్ ఉన్నతాధికారులతో పాటుగా స్థానిక సిమెంట్ కర్మాగార మేనేజ్మెంట్స్ తో కలసి గ్రామస్థుల సమక్షంలో సమీక్షా సమావేశంను స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వాడపల్లి గ్రామం మరియు పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు త్రాగు నీటి సమస్యతో అనేక ఇబ్బందులు పడుతుండడంతో అందుకు గల కారణాలను విశ్లేషించి సమస్యను పరిష్కరించుట కొరకు ప్రత్యేక పైప్ లైన్స్ ఏర్పాటు చేసి వెంటనే త్రాగు నీటిని అందించాలని అధికారులను



ఆదేశించారు. అలాగే గ్రామస్థులతో మాట్లాడి విద్యుత్ సమస్యల గురించి అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని తెలియచేసారు.అలాగే గ్రామంలో గల శివాలయం, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాల పరిసరాలలో భక్తుల వాహన పార్కింగ్ కోసం స్థలాన్ని పూర్తిగా మట్టితో నింపి చదును చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ...నిరుపేద కుటుంబాల వివాహ శుభకార్యాలకు ఉపయోగ పడేలా పరిసరాలను శుభ్రం చేసి అందుబాటులోకి తేవాలని అంబుజా సిమెంట్స్ యాజమాన్యానికి సూచించారు.స్థానికంగా ఉన్న గంగమ్మ దేవాలయం పరిసరాలలో కూడా ప్రజలకు మౌలిక వసతులను కల్పించాలని తెలియజేయడం జరిగింది.ప్రజా పాలనలో ప్రజలు తమ సమస్యలు విన్నవించుకునేందుకు సంబంధిత అధికారుల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అధికారులనే నేరుగా తమ వద్దకే తీసుకొని వచ్చామని తెలియజేశారు.మేము నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా మేము ముందుంటామన్నారు. శాసనసభ్యులు మా గ్రామ సమస్యలను తెలుసుకొని నేరుగా తమ గ్రామానికే వచ్చి ప్రజల యొక్క పలు సమస్యలు తెలుసుకున్నందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వారితోపాటుగా సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులు, గ్రామ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలయ్యేలా పని చేయాలి అధికారులకు సీఎస్ ఆదేశాలు

**వికారాబాద్, మే 15 :** ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలయ్యే విధంగా అధికారులు పని చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు తెలిపారు. గురువారం వికారాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో వివిధ శాఖల పనితీరు, చేపట్టాల్సిన వివిధ అంశాలపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి వారికి అందేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఒక్క శాతం ఉన్న ఉద్యోగులుగా మనం 99 శాతం ఉన్న ప్రజలకు సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. రైతులు సన్న రకం బియ్యాన్ని పండించే విధంగా ప్రోత్సహించాలని తెలుపుతూ, సన్న బియ్యం



పండించే వారికి అదనంగా 500 రూపాయలు బోనస్ ఇవ్వడంతో పాటు అన్ని కుటుంబాలకు పోషక ఆహారాన్ని అందించే లక్ష్యంగా చౌక ధర దుకాణంల ద్వారా సన్న బియ్యాన్ని ప్రజలకు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు ఉపాధి కలిగేలా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు.రైతు భరోసా, రుణమాఫీ పథకం వివరాలను ప్రధాన కార్యదర్శి సంబంధిత శాఖ అధికారిని సీఎస్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అదే విధంగా విద్యార్థుల్లో మానసిక వికాసాన్ని పెంపొంచేవిధంగా అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా పారిశుద్ధ్య వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం రెవెన్యూ సమస్యలు పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా వెసులుబాటు కల్పించిందని, ప్రజల సమస్యల పరిష్కార దిశగా అధికారులు అంకితభావంతో పని చేయాలని అధికారులకు ఆయన సూచించారు.

# సినిమాపై ఆంధ్రా ఆధిపత్యాన్ని సహించం.. తెలంగాణ సినిమా వేదిక డిమాండ్

**సినిమాపై ఆంధ్రా ఆధిపత్యాన్ని సహించం.. తెలంగాణ సినిమా వేదిక డిమాండ్**

**ఖైరతాబాద్, మే 15 :** ప్రత్యేక రాష్ట్రంలో నేటికీ తెలంగాణ సినిమాపై ఆంధ్రా ఆధిపత్యం కొనసాగుతుందని, దీనిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలంగాణ సినిమా వేదిక స్పష్టం చేసింది. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వేదిక రాష్ట్ర కన్వీనర్ లారా, కో కన్వీనర్ మోహన్ బైరాగి, గౌరవ సలహాదారులు ప్రఫుల్ రాంరెడ్డిలు తెలంగాణ సినిమాకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. రాష్ట్రంలో తెలంగాణ ఫిలిం చాంబర్ పేరుకే ఉందని, చిన్న సినిమాలకు థియేటర్లు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు ఆంధ్ర సినీ పెద్దల చేతుల్లోనే థియేటర్లు ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో థియేటర్ మాఫియా సాగుతున్నదని




ఆరోపించారు. 1993 అక్టోబర్ 4న మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఏర్పడిందని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా ఇంకా ఉమ్మడిగా ఎందుకు కొనసాగుతున్నది ప్రశ్నించారు. ఫిలిం చాంబర్‌లు ఆంధ్రా, తెలంగాణ వేర్వేరుగా ఉండాలని, కానీ ప్రస్తుత చాంబర్‌లో నేటికీ ఆంధ్రా పెత్తనం సాగుతున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన గద్దర్ అవార్డును తెలంగాణ సినిమాలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆంధ్రా, తెలంగాణ సినిమా రంగాల విభజన జరగాలని, తెలంగాణ ఫిలిం చాంబర్‌లో వెంటనే మార్పులు చేయాలని కోరారు. ఇక్కడి సినిమా కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సీనియర్ కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ సినిమా రంగంలోని 24 క్రాఫ్టుల్లో ఈ ప్రాంతం వారే అధికంగా ఉండేలా చూడాలన్నారు. చిన్న సినిమాలకు నెలకు 14 రోజుల్లో అన్ని థియేటర్లలో అవకాశం ఇవ్వాలని కోరారు. తెలంగాణ ఫిలిం చాంబర్‌కు నూతన భవనం నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ఆధారంగా నిర్మించే చిత్రాలకు 30 శాతం సబ్సిడీ ఇవ్వాలని, చిన్న సినిమాల నిర్మాణంలో 20 శాతం రాయితీ కల్పించాలన్నారు. తెలంగాణ సినిమా విభజన జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# నయా మాల్.. మూత బిగుసుకుంటే

అబ్బో.. ఒక్కోసారి టైట్ అయిపోయిన జార్ మూత తిప్పడం అంటే.. పెద్ద తలనొప్పే!! అదెంత కష్టమో అందరికీ తెలుసు. ఫ్రిడ్జ్‌లో ఉన్న పచ్చడి జార్ అయినా.. కొత్త జ్యూస్ బాటిల్ అయినా.. చుట్టూ ఎవరూ లేకపోతే చేతులతో తిప్పితిప్పి చికాకుతో వదిలేయాల్సిన పరిస్థితి. లేదంటే పక్కన ఉన్నవారికి ఇచ్చి ఓపెన్ చేయమంటాం. అలా ఇబ్బందిపడే వాళ్లకోసం మంచి పరిష్కారం ఉంది. అదేంటో తెలుసా? ఈ ఫ్లాస్ట్‌రెయిన్ మల్టీ పర్పస్ గ్రిప్ జార్ %-% బాటిల్ ఓపెనర్. ఇది పెద్దగా కష్టపడే పని లేకుండానే మూతల్ని తీసేస్తుంది. చేతికి సరిగ్గా ఫిట్ అయ్యేలా నాలుగు విభిన్న గ్రిప్ సైజులు ఉంటాయి. లోపల రబ్బర్ గ్రిప్ ఉండటం వల్ల జార్ మూతని గట్టిగా హోల్డ్ చేస్తుంది. ఒక్కసారి పట్టుకుని తిప్పితే చాలు.. చాలా తేలికగా ఓపెన్ కావాల్సిందే. ముఖ్యంగా వృద్ధులకు, చేతిలో బలం తక్కువవాళ్లకు ఇది బాగా ఉపయోగపడుతుంది. హ్యాండ్ బ్యాగులో పెట్టుకుని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. ఈ చిన్న టూల్ ఇంట్లో ఉంటే మూతలు మీ మాట వినాల్సిందే!!

# గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేసి చూపుతాం



**శాసనమండల సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ గిరిజన సంఘాలకు హామీ.**

**మిర్యాలగూడ 15 మే,( న్యూస్ : 9 )**తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అన్ని వ్యవస్థలలో అమలు చేసి చూపుతామని శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాల గూడ పట్టణంలో గురువారం స్థానిక ఎమ్మెల్సీ శంకర్ నాయక్ నివాసం వద్ద టి.ఆర్.జి.ఎస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 24 మరియు 25 తేదీలలో నిర్వహించే రాష్ట్ర శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రవి నాయక్ తో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ బంజారాలు మాట్లాడే "గోర్ బోలి" భాషను అధికారికంగా జాతీయ భాషల జాబితాలో గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి ఆ డ్రాఫ్ట్ ను పంపిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి గిరిజనుల ముందు వరసలో ఉందన్నారు. గిరిజనుల సమస్యలపై వారి అభ్యున్నతికి నిత్యం కృషి చేస్తున్న నాయకులు మరియు కార్యకర్తలు టి.ఆర్.జి.ఎస్ రాష్ట్ర విద్య-వైజ్ఞానిక శిక్షణ తరగతులలో అనేక అంశాలపై అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్,రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్,భాగ్య నాయక్ జిల్లా అధ్యక్షులు,అఖిల్ నాయక్, వినోద్ నాయక్ తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేటీఆర్ కు వినతి

**హైదరాబాద్, మే 15(న్యూస్ 9):** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఈ ప్రక్రియకు చట్టబద్ధత కల్పించాకే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతల రామ్మూర్తి గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కే. కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా రామ్మూర్తి గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బీసీలకు న్యాయం జరిగేలా చూడాలని కేటీఆర్ ను కోరారు. దీనికి స్పందిస్తూ కేటీఆర్, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా, చట్టబద్ధత లేకుండా ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు



చేపట్టే పోరాటానికి టిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుందని, ఎలాంటి పోరాటానికైనా పార్టీ ముందుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈడబ్ల్యూఎస్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుస ప్రభాకర్ రెడ్డి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో చిల్కూరు గ్రామ రైతులకు వ్యవసాయ అవగాహన

**మొయినాబాద్, మే 14(న్యూస్ 9):** మొయినాబాద్ మండలం చిల్కూరు గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతులకు సమగ్ర వ్యవసాయ అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. మెరుగైన వ్యవసాయ ఉత్పాదకత కోసం స్థానిక రైతులకు అధునాతన జ్ఞానం మరియు స్థిరమైన పద్ధతులను అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యం. విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ ఎస్.జి. మహాదేవ మరియు డాక్టర్ రమేష్ శాస్త్రీయ పంటల నిర్వహణ పద్ధతులపై సమగ్ర మార్గదర్శకత్వం అందించారు. నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం మరియు సేంద్రీయ ఎరువులను సమర్థవంతంగా ఉపయోగించడం వంటి కీలక అంశాలపై వారు ప్రత్యేక దృష్టి సారించారు. నేల పరీక్ష, పచ్చిరొట్ట ఎరువుల వాడకం, సమర్థవంతమైన నీరు మరియు ఎరువుల నిర్వహణ వ్యూహాలు, పంట మార్పిడి మరియు వివిధ స్థిరమైన వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖల అధికారులు కూడా ఈ



కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఏడీఏ బి.జె. సురేష్, ఎంఏఓ పట్లోళ్ళ అనురాధ రెడ్డి, ఏఈఓలు నీలం సునీల్ మరియు కీర్తి కృష్ణ ప్రకృతి వ్యవసాయం, చిరుధాన్యాల సాగు మరియు మెరుగైన దిగుబడులు, పర్యావరణ స్థిరత్వం కోసం సమగ్ర ఉద్యానవన పద్ధతుల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పీహెచ్‌డీ స్కాలర్‌లు మేఘన దేవ మరియు అచ్చా జాయిస్ కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. తద్వారా రైతులకు విద్యను అందించడంలో మరియు ఈ ప్రాంతంలో స్థిరమైన వ్యవసాయ అభివృద్ధిని ప్రోత్సహించడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను మరింత బలోపేతం చేశారు.

# ఆపద అని తెలిస్తే చాలు.



**ఇల్లు కాలిన పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

**ఖానాపురం, మే 15, (న్యూస్ 9 ):** ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం కు చెందిన సారా సరిత సాంబయ్య బ్రతుకుదెరువు కోసం కూలి పనులు చేసుకుంటూ వచ్చిన సంపాదనతో సబ్ స్టేషన్ వెనకాల నాలుగు రేకులు వేసుకొని చుట్టూ పరదా కట్టుకుని జీవనం సాగిస్తూ ఉన్నారు. ఈ తరుణంలో మూడు రోజుల క్రితం అనుకోకుండా ఇల్లు అగ్నికి ఆహుతి ఐ ఇంటిలోని సామాను మొత్తం కాలిపోవటంతో దిక్కు తోచని స్థితిలో కట్టుకోవడానికి బట్టలు కూడా లేకుండా రోడ్ న పడిన కుటుంబం తీరును చూసి విషయం తెలుసుకొనీ ఆపదలో ఉన్నారు అని తెలిస్తే చాలు నేనున్నాను అంటూ నర్సంపేట నియోజకవర్గ నాయకులు.. బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బాధితుల ఇంటికి వెళ్లి పరమార్శించి, కాలిన ఇంటిని పరిశీలించి తక్షణమే నిత్యావసర వస్తువుల కొరకు కొంత ఆర్థిక సహాయం అందించి , ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి తో ఫోన్ లో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా తక్షణమే ఇల్లు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. బాధితులు ప్రస్తుతం ఉండడానికి రేకులు, పరదాలు సహాయం చేస్తానని డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, మండల అధ్యక్షులు రాధారపు అశోక్, ఉపాధ్యక్షులు గోలి అరవింద్ రెడ్డి, ప్రధానకార్యదర్శి కలకోటి సహాదేవ్,నర్సంపేట రూరల్ ప్రధానకార్యదర్శి తాళ్లపెల్లి రాము,కార్యదర్శి గోంది కిరణ్, బూత్ అధ్యక్షులు ఈసం లక్ష్మినారాయణ, శ్రీరామోజు సతీష్, చల్ల దిలీప్ రెడ్డి బండోజు లాలు, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తప్పుగా చూపించడానికి నీకు సిగ్గు అనిపిస్తే లేదా సీతక్క



**ములుగు ప్రతినిధి మే 15**
33 మంది ఆడపడుచులు ఒకేసారి కాళ్లు కడుక్కోవాలంటే అక్కడ వరద పారిపోతుంది అని ప్లేట్లు చెంబు టవల్ కాళ్లు కడుక్కోవడానికి ఇచ్చారని గురు వారం మంత్రి సీతక్క అన్నారు ములుగు క్యాంప్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ అక్కడ ఈవెంట్ మేనేజ్మెంట్ నుంచి వచ్చిన ఒక అమ్మాయి చెంబుతో నీళ్లు పోయడమే ఇంకోటి ఏదో చేస్తే అది తప్పుగా చూపించడానికి మీకు సిగ్గు అనిపిస్తే లేదా అని మంత్రి సీతక్క చురక అంటించారు

# మొగుళ్ళ పల్లి హనుమాన్ దీక్ష భక్తులు బైక్ ర్యాలీ



**మొగుళ్ల పల్లి ప్రతినిధి మే 15** :మొగుళ్లపల్లి,ఆరెపల్లె హనుమాన్ దీక్ష భక్తుల కు తెలియజేయునది ఏమనగా ఈనెల 17వ తేదీన శనివారం రోజున ఉదయం ఎనిమిది గంటలకు రేగొండ పోలీస్ స్టేషన్ నుండి భూపాలపల్లి హనుమాన్ దేవాలయం వరకు బైక్ ర్యాలీ లో మొగుళ్ళపల్లి హనుమాన్ దీక్ష భక్తులు పాల్గొనగరలని అరగంట ముందు రావులశాయి రామిరెడ్డి స్వామి హనుమాన్ సేవ సంస్థ వ్యవస్థాపకులు జూకల్లు పెద్దమ్మ తల్లి దేవాలయము కు వచ్చి స్వాములకు బైక్ ర్యాలీలో పాల్గొనాలని చెప్పడం జరిగింది...జై శ్రీరామ్... జై హనుమాన్ బైకు ర్యాలీలో పాల్గొన్న స్వాములకు కొడవటంచ లో బిక్ష ఏర్పాటు చేయబడును

# మా రోడ్డును పాటించుకునే నాధుడే లేడా సారు

**నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తి అయ్యేనో..!**
**చురుగ్గా రోడ్డు నిర్మాణం అనే లోపే నెల పదిహేను రోజుల నుండి ఆగిన సీసీ నిర్మాణం.**



**ములుగు ప్రతినిధి మే15** గత ప్రభుత్వ పాలన నుండి, మంజూరైన నిలిచి పోయిన రోడ్డు నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. గత రెండేళ్ల నుండి దసరా దీపావళి తర్వాత ప్రారంభిస్తామని, పోయిన సంక్రాంతి వచ్చిన నుండి 5 నెలలు కావస్తున్న రోడ్డు పనులు ఎక్కడ వేసిన గొంగడిలా అక్కడే ఉన్నాయి. లక్ష్మీదేవిపేట, రాజేశ్వరరావు పల్లె, ప్రధాన రహదారి యునెస్కో గుర్తింపు పొందిన రామప్పకు,మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామానికి, ప్రాముఖ్యత చూపని,ప్రభుత్వమా.? కాంట్రాక్టర్ల అసమర్థత నా.? గత ప్రభుత్వం రోడ్డు నిర్మాణం చేపట్టిన రెండు సంవత్సరాల వ్యవదిలో మెయిన్ రోడ్ నుంచి 15 మీటర్ల రోడ్డు సీసీ నిర్మాణం నిర్మించారు. ఇది పాలకుల నిర్లక్ష్యమా లేదా ప్రభుత్వ వైఖరినా?.. ఎన్నికలు పూర్తయిన తర్వాత ప్రభుత్వం మారడంతో, చేపట్టినాక కాంట్రాక్టర్లు రోడ్డు పనులు అర్ధాంతరం గా వదిలేయడంతో, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అంబేద్కర్ సర్కిల్ నుండి రామప్ప రహదారి అయిన రోడ్డు నిర్మాణం 3.5 కిలోమీటర్లు ఇప్పటికైన అధికారులు పట్టించుకోవా లని,లేని యెడల జిల్లా అధికారుల దగ్గర నిరసన వ్యక్తం చెస్తాం అని,గ్రామస్థులు కోరారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్దుడు మృతి

**కుత్బుల్లాపూర్, మే 15,:** ఎదురుగా వచ్చిన టాటా ఎసీఈ వాహనం ఢీ కొన్ని ఓ వృద్దుడు మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... దుండిగల్ గ్రామంలో నివాసం ఉంటున్న యాప్రాల్ కృష్ణ (52) తన మేనల్లుడు ఆనంద్ కుమార్ ఇంటికి వచ్చాడు. అయితే గురువారం అతను బాత్‌రూమ్‌లో పడిపోయాడు. వెంటనే అతను సంఘటనా స్థలానికి చేరుకుని, అతని తండ్రి ఊపిరి తీసుకోని అపస్మారక స్థితిలో పడిపోయాడు. తరువాత విచారణలో అతని తండ్రి అంబేద్కర్ విగ్రహం నుండి దుండిగల్ బస్ స్టాప్ వరకు నడిచి వెళుతుండగా, ఇంతలో ఒక టాటా ఎసీఈ (టీఎస్ 08యుఎఫ్ 3637) ఎదురుగా వచ్చి తన తండ్రి యాప్రాల్ కృష్ణ ని ఢీకొట్టడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. అతను టాటా ఎసీఈ డ్రైవరు తాగుబోతు అని అతని పేరు జె.నర్సింగ్ రావు అని తెలిసింది.

# ఘనంగా శ్రీకర్ గుప్తా జన్మదిన వేడుకలు

**ఆశీర్వదించిన మాజీ మంత్రి కెటీఆర్**



**కుత్బుల్లాపూర్, మే 15,:** నిజాంపేట్ కార్పొరేషన్ 22వ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీకర్ గుప్తా జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకర్ గుప్తా ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బిడ్డ కు...నీటిపారుదల శాఖ(ఇరిగేషన్)లో( ఏ ఈ) ఇంజనీరింగ్ కొలువు...

**చదువు మొత్తం సర్కారు పాఠశాలలో.**
**ఇంజనీరింగ్. (ఏ ఈ) సాధించిన**
**గాజుల పల్లవి...**
**రైతు కుటుంబం నుండి ఇంజనీరింగ్ వృత్తి వైపు పయనం..**
**కుటుంబ సభ్యుల ప్రోత్సాహం..**
**అమ్మానాన్నల సహకారం..**
**చదివే లక్ష్యంగా ముందుకు సాగాలని యువతకు**
**దిశా నిర్దేశం..**
**గాజుల పల్లవి ని అభినందించిన..**
**కుటుంబ సభ్యులు.. గ్రామస్తుల**



**ములుగు ప్రతినిధి మే 15** పాపయ్యపల్లి.ఈరోజు ల్లోసర్కారు కొలువు సాధించాలంటే. ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి నిరంతరం కష్టపడి చదివి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నాడు సర్కారు బడిలో చదివి. నేడు ఇరిగేషన్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) కొలువు సాధించిన వెంకటాపూర్ మండలంలో ని పాపయ్యపల్లి గ్రామానికి చెందిన గాజుల పల్లవి విజయ గాథ. పాపయ్యపల్లి గ్రామానికి చెందిన రైతు.గాజుల రజిత. రాజనర్సయ్యలకు ఒక కుమార్తె. ఒక కుమారుడు. సంతానం కుమార్తె కుమారుడిని చదివించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు నిర్మించారు. వారి చదువుకు ఎలాంటి డోకా లేకుండా వారిని ఉన్నంత విద్యవంతులుగా తీర్చిదిద్దారు.. ప్రస్తుతం పల్లవి (గ్రూప్ ఫోర్). ములుగు ఆర్డిఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుంది. బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ జల సౌదాలో.నీటిపారుదల శాఖలో (ఏఈ ఎలక్ట్రికల్)రేగొండ మండలం..అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీ అందుకున్నారు.. చిన్నతనం నుండే చదువుపై ఆసక్తి కనబరిచిన పల్లవిని ఏమాత్రం ఆటంకం లేకుండా నిర్విరామంగా. నిర్విఘ్నంగా. చదివించారు. ఆమె తల్లిదండ్రులు... ఈ క్రమంలోనే నర్సాపూర్ స్కూల్లో ఐదవ తరగతి వరకు చదివించి అనంతరం అప్పటి స్కూల్ ఉపాధ్యాయుడు. గోవింద్ రాజ్ కుమార్. సహకారంతో మడికొండ లోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ గురుకులంలో 5వ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించారు. అనంతరం ఇంటర్ విద్యను కరీంనగర్ ప్రభుత్వ ఇంటర్ కళాశాలసోషల్ వెల్ఫేర్ (సీఈవో). రెసిడెన్షియల్ కళాశాలలో. ఎంపీసీ పూర్తి చేశారు. వృత్తి విద్యా కోర్స్ అయినా బీటెక్. .E.E.E..వరంగల్ కాకతీయ యూనివర్సిటీ లో పూర్తి చేసింది. అనంతరం పట్టు వదలకుండా నిరంతరం చదివి తన జీవిత లక్ష్యంగాటిఎస్పిఎస్ నిర్వహించిన గ్రూప్ ఫోర్ లో జూనియర్ అసిస్టెంట్ గా నీటిపారుదల శాఖలో (ఏఈ) అసిస్టెంట్ ఇంజనీర్ అని తన లక్ష్యం అని తల్లిదండ్రులకు తెలియజేయగా వారి పూర్తి సహాయ సహకారాలు అందించారని. అనంతరం పల్లవి మాట్లాడుతూ లక్ష్య సాధనకు అడ్డు కాదని. పట్టుదలతో శ్రమిస్తే. ఏదైనా సాధించవచ్చు అని చెబుతుంది. నేను రైతు కుటుంబంలో నుండి వచ్చిన దాన్ని కనుక సాగునీటి రంగంలో నాకు ఉద్యోగం వచ్చినందుకు ఆనందంగా ఉందని చదివే లక్ష్యంగా యువత ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. . ఇంతటి పోటీ ప్రపంచంలో రెండు ప్రభుత్వ కొలువు సాధించిన పల్లవిని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు అభినందించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాల వైపు పయనించాలని అభిప్రాయపడ్డారు..

# సీడ్ కంపెనీలకు మంత్రి సీతక్క హెచ్చరిక

**రైతులకు నష్టపరిహారం చెల్లించకపోతే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం**





**ములుగు ప్రతినిధి మే 15** :హైదరాబాదులోని అగ్రికల్చర్ డైరెక్టరేట్ కార్యాలయంలో విత్తన కంపెనీల ప్రతినిధులతో మంత్రి సీతక్క సమావేశం అయ్యారు. వాజేడు, వెంకటాపూర్ మండలాలతో పాటు కన్నాయిగుడెంలో నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు పూర్తి పరిహారం చెల్లించాలని కంపెనీ ప్రతినిధులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ పక్షంలో కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టి, క్రిమినల్ చర్యలు చేపడుతామని హెచ్చరించారు. విత్తన కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా, పలువురు వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా పలు సీడ్ కంపెనీల తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులను సమన్వయం చేసి.. నకిలీ విత్తనాలతో నష్టపోయిన పంటలను, రైతులను వివరాలను సేకరించి అనుగుణంగా రైతులకు కంపెనీల ద్వారా నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్కు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. నకిలీ విత్తనాలను సరఫరా చేసే సహించేది లేదని.. క్రిమినల్ కేసులు నమోదు చేసి జైల్లో వేస్తామని మంత్రి సీతక్క హెచ్చరించారు.

# ప్రేమ తిరస్కరణ కారణంగా వ్యక్తి దారుణ హత్య



**నింధితుడు రిమాండ్**

**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, మే 15** :ప్రేమ తిరస్కరణ కారణంగా ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేసిన సంఘటన కేపీహెచ్ బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గురు వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ జోన్ డిసీపీ సురేష్ కుమార్,కూకట్‌పల్లి డివిజన్ ఏసీపీ కె.శ్రీనివాస రావు, కేపీహెచ్ బీ సీఐ ఎస్.రాజశేఖర్ రెడ్డి, డీఐ కె.రవికుమార్ లు పాల్గొని వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన అయ్యప్ప స్వామి అలియాస్ పవన్ తన స్వగ్రామంలో 9వ తరగతి వరకు చదువుకున్నాడు. అతను చిన్నతనంలోనే తన తల్లిని కోల్పోయాడు తరువాత తన అత్త ఇంట్లో ఉన్నాడు. అతను ఒక అమ్మాయిని ప్రేమించి ఆమెతో జీవితాన్ని ఊహించుకు న్నాడు. అయితే అమ్మాయి తల్లి అతని ప్రతిపాదనను తిరస్కరిం చి, కాళ్ళ నాగేశ్వర్ రావు కుమారుడు కాళ్ళ వెంకట రమణ (32) తో వివాహం జరిపించారు. విషయం తెలుసుకున్న అయ్యప్ప స్వామి ని తీవ్రంగా ప్రభావితం చేసింది, అతను నిరాశకు గురై, మద్యం సేవించడం ప్రారంభించాడు . తన బావమరిది గుబ్బల శివ రామ కృష్ణ అలియాస్ గణేష్ తో తన బాధను చర్చించాడు. తన ఆనందాన్ని తీసివేసినందుకు మృతుడిపై ప్రతీకారం తీర్చుకోవాలనే కోరికను అతను వ్యక్తం చేశాడు.ఈ సంఘటనకు ఆరు నెలల ముందు, మృతుడు , అతని భార్య హైదరాబాద్‌లోని కేపీహెచ్ బీ కాలనీకి వెళ్లారు. అయ్యప్ప స్వామి ఈ విషయం తెలుసుకుని మృతుడి భార్యను మళ్ళీ వెంబడించడం ప్రారంభిం చాడు. ఆమె అతను ఒకప్పుడు ప్రేమించిన మహిళ.ఇది గమనించిన మృతుడు , అతని సహ సోదరుడు అయ్యప్ప స్వామి ని హెచ్చరించి అతనిపై కేసు పెడతానని బెదిరించాడు. అయ్యప్ప స్వామి మరణించిన వ్యక్తిని చంపడమే తన ఆనందాన్ని తిరిగి పొందడానికి ,తాను ప్రేమించిన మహిళతో ఉండటానికి ఏకైక మార్గం అని నిర్ణయించుకున్నాడు. అతను హత్యను ప్లాన్ చేశాడు .మృతుడి కదలికలపై నిఘా పెట్టాడు. మద్యం సేవించే సమయం లో గుబ్బల శివ రామ కృష్ణ , రాజమహేంద్రవరపు అనిల్ తో అతను ఈ ప్రణాళిక గురించి చర్చించాడు. ఇద్దరూ సహాయం చేయడానికి అంగీకరించారు.అతని ప్రణాళికకు మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు.తరువాత,రాజమహేంద్రవరపు అనిల్, నంబిగారి సాయి కుమార్ చట్ట విరుద్ధమైన బాలుడు కి కూడా సమాచారం అందించాడు వారందరూ కలిసి కుట్ర పన్నారు. ఈ నెల 11న అయ్యప్ప స్వామి మరణించిన వ్యక్తిని అనుసరించి ఇతరులకు సమాచారం అందించాడు. వారి ప్రణాళిక ప్రకారం, వారందరూ కెఎస్ఆర్ అయ్యప్ప ఎన్‌క్లేవ్ సమీపంలో గుమిగూడారు. వారు ఒక చికాకును సృష్టించారు.ప్రతిచర్యను రేకెత్తించడానికి మృతుడి బంధువులను దుర్వినియోగం చేయడం ప్రారంభించారు. మృతుడు సెల్లార్ గ్రిల్ దగ్గరికి వచ్చినప్పుడు అయ్యప్ప స్వామి ఆ క్షణాన్ని సద్వినియోగం చేసుకుని, గోడ దగ్గరికి వెళ్లి, తనతో తెచ్చుకున్న కత్తితో అతని ఛాతీ ఎడమ వైపున పొడిచాడు. మృతుడు వెనక్కి తగ్గానని అరిచాడు.అధిక రక్త నష్టం కారణంగా కుప్పకూలిపోయాడు. అతను అక్కడికక్కడే మరణించాడు. నేరం చేసిన తర్వాత, నిందితులందరూ అయ్యప్ప స్వామి నుండి నంబి గారి సాయి కుమార్ సంఘటన స్థలం నుండి పారిపోయారు. అయ్యప్ప స్వామి ని అరెస్టు చేసి అతని నుంచి మొబైల్ ఫోన్ ను , కత్తిని స్వాధీనం చేసుకుని అయ్యప్ప స్వామి ని అరెస్టు చేసి రిమాండ్కు తరలించగా మైనర్ బాలుడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. కేసును గుర్తించడంలో కీలక పాత్ర పోషించిన సిబ్బందికి తగిన రివార్డులు అందజేస్తున్నారు.







# రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

**నార్త్ జోన్ ఎసీపీ జి. శంకర్ రాజు**





**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, మే 15, :** రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని నార్త్ జోన్ ఎసీపీ జి. శంకర్ రాజు అన్నారు. హైదరాబాద్ కమీషనర్ సి.వి. ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ దేవిస్,రాహుల్ హెగ్డే డి.సి.పి. ట్రాఫిక్-1 ఆదేశాల మేరకు బుధవారం నార్త్ జోన్ ఎసీపీ జి.శంకర్ రాజు రోడ్డు ప్రమాదాల గురించి సమాచారం అందించారు.ప్రమాదల నివార ణ అంశం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి వేగం అంతిమ ప్రయాణం అవుతుందని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ మొదలైన ట్రాఫిక్ ఉల్లంఘనలు చేయడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అమూల్యమైన ప్రాణాలు పోగొట్టుకోవడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా హాని కలిగించడం వలన వారియొక్క కుటుంబాలలో విషా దఛాయలు నెలకొంటున్నాయి అని చెప్పారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు ఇది చట్టరీత్యా నేరం. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి మద్యం సేవించి వాహనం నడపడం అతి ప్రమాదకరం అని చెప్పారు. వాహనాలు ఎప్పుడు కూడా నిర్లక్ష్యంగా నడపరాదు అన్నారు. వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 800 మంది సిబ్బంది టీటీఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ , డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ ఎ. గోపాల్ రావు, డిప్యూటీ మేనేజర్ డి. సురేష్ బాబు , హీరోమోటోక్రాప్ మేనేజర్ సాదిక్ , బేగంపేట టిటిఐ సిబ్బంది అయాన్ , కృష్ణ, బాసిట్, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

## రెడ్ బుక్‌లోకి వీరయ్య చౌదరి హంతకులు



**ప్రకాశం జిల్లా :**టీడీపీ నాయకుడు, ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన మాజీ మండల పరిషత్ సభ్యుడు(ఎంపీపీ) వీరయ్య చౌదరిని హత్య చేసిన వారి పేర్లను రెడ్ బుక్‌లో చేర్చన ున్నట్టు మంత్రి నారా లోకేష్ చెప్పారు. తాజాగా ఆయన ప్రకాశం జిల్లా పర్యటనకు వచ్చారు.ఈ సందర్భంగా తొలుత వీరయ్య చౌదరి ఇంటికి వెళ్లి.. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం.. చౌదరి సతీమణి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.అనంతరం మీడియాతో మాట్లాడిన నారా లోకేష్.. వీరయ్య చౌదరికి తనకు మధ్య అన్నదమ్ముల అనుబం ధం ఉందన్నారు. తన యువగళం పాదయాత్రలో తనతో కలిసి వందల కిలో మీటర్లు పాదయాత్ర చేశారని తెలిపారు. తనతో కలిసి.. ప్రజల కష్టాలు విన్నారని.. ఆయన లేరన్న వార్త.. తనను ఎంతో కలిచి వేసింద న్నారు. ప్రజానాయకుడిగా ఎదిగిన వీరయ్య చౌదరి అన్నను కొందరు హత్య చేయడం దారుణమని పేర్కొన్నారు. ఈ కేసులో ఎవరు నిందితులుగా ఉన్నా.. వదిలి పెట్టేది లేదని చెప్పారు.వారి పేర్లను కూడా రెడ్ బుక్‌లో చేర్చనున్నట్టు నారా లోకేష్ చెప్పుకొచ్చారు. ఈ హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్ష పడేలా చేస్తామని, ఈ విషయంలో రాజీ ధోరణి వద్దని తాను పోలీసులకు కూడా చెప్పినట్టు తెలిపారు. వైసీపీ హయాంలో జరిగి నట్టు రాజకీయ హత్యలు తమ హయాంలో చేసేందుకే సాహసించే వారిని అస్సలు వదిలి పెట్టబోమన్నారు.ఇప్పటికే పోలీసులు నిందితుల కోసం వేట సాగిస్తున్నారని.. కొందరు ఇప్పటికే పట్టుబడ్డారని చెప్పారు. అయితే.. అమాయకులను వేధిస్తున్నారన్న వైసీపీ నాయకుల వాదనను విమర్శ లను నారా లోకేష్ తోసిపుచ్చారు. ఇది చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వమని, ఇక్కడ ప్రజా సేవకులే ఉంటారని.. నియంతలు ఉండబోరని.. అంతా పారదర్శకంగానే జరుగుతుందని చెప్పారు.

## వంశీ విడుదల ఇప్పట్లో లేనట్లే ఊహించని షాకిచ్చిన పోలీసులు



**అమరావతి :**మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై కూటమి ప్రభుత్వ పెద్దల ఆగ్రహం ఇంకా చల్లారలేదా? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఇప్పటికే 90 రోజులకు పైగా రిమాండు ఖైదీగా జైలులో ఉన్న వంశీని మరికొ న్నాళ్లు నిర్బంధంలోనే ఉంచే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గన్నవరం టీడీపీ కార్యాల యంపై దాడి కేసులో ఆయనకు నేడో రేపో బెయిలు వస్తుందని అనుకుంటున్న సమయంలో పోలీసులు మరో కేసు బయటకు తీశారు. హనుమాన్ జంక్షన్ పోలీసుస్టేషను పరిధిలో నమోదైన కేసులో ఆయనను అదుపులోకి తీసుకునేందుకు పీటీ వారెంటు దాఖలు చేశారు. దీనిని న్యాయస్థానం అనుమతిస్తే వంశీకి బెయిల్ వచ్చినా ఈ కేసులో మళ్లీ జైలుకు వెళ్లే పరిస్థితులు కనిపిస్తున్నాయి.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని కిడ్నాప్ కేసులో పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 13న హైదరాబాదులో ఆయనను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆ తర్వాత వరుస కేసులు తెరపైకి తెచ్చి మాజీ ఎమ్మెల్యేను రిమాండ్ పై రిమాండ్ విధించేలా వ్యవహరించారని చెబుతున్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసుతోపాటు ఫిర్యాదుదారు సత్యవర్ధన కిడ్నాప్ కేసు నమోదు చేశారు. ఇలా మొత్తం ఆరు కేసులు వంశీపై ఉండగా, ఐదు కేసుల్లో ఆయనకు బెయిల్ మంజూరైంది. ఇంకా గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆయనకు బెయిల్ లభించాల్సివుంది. దీనిపై శుక్రవారం వాదనలు జరిగే అవకాశం ఉండగా, గురువారం మరో పీటీ వారెంటు జారీ చేయడం గమనార్హం.దీంతో వంశీపై కూటమి ప్రభుత్వ పెద్దల ఆగ్రహం చల్లారలేదనేనది స్పష్టమవుతోందని అంటున్నారు. జైలులో మూడు నెలల నుంచి ఉన్న వంశీ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. బాగా నీరసించిపోయి, బరువు తగ్గి శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న ఆయనకు కోర్టుల్లో ఎలాంటి ఉపశమనం దక్కడం లేదు. దీంతో రిమాండులోనే జైలులో కఠిన వేధన అనుభవిస్తున్నారని అంటున్నారు. ఇక పెండింగులో ఉన్న ఏకైక కేసులో బెయిల్ వస్తుం దని వంశీ కుటుంబ సభ్యులు, ఇచ్చారు.

## చినాబ్ పై చుక్ చుక్..శత్రు గుండెల్లో లబ్ డబ్



**ఢిల్లీ :**ఇటీవల పెహల్గాం దాడుల అనంతరం పాకిస్థాన్ పై భారత్ యుద్ధానికి దిగడంతో పౌర విమాన సేవలను రద్దచేశారు. సైనిక దళాలను అత్యవసరంగా తరలించారు.ఇక పెహల్గాంలో దాడి అనంతరం అక్కడినుంచి బయటపడేందుకు పర్యటకులు అప్పటిక పుడు విమాన సర్వీసులను ఆశ్రయిస్తే రేట్లు విపరీతంగా పెంచేశారనే ఆరోపణలు వచ్చాయి.ఇక కశ్మీర్ అంటే అందాల హిమాలయ పర్వతాలు.. మంచు దుప్పటి కప్పుకొనే ప్రదేశాలు.. అలాంటి రాష్ట్రంలో ప్రయాణం కొన్నిచోట్ల అత్యంత క్లిష్టం.కానీ, కేంద్ర ప్రభుత్వం కొన్నేళ్లుగా కశ్మీర్ లో రవాణా మార్గాలను సులభతరం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో రైలు మార్గాలపై ఫోకస్ చేస్తోంది.తాజాగా కట్రా–కాజీగుండ్ మార్గంలో చినాబ్ వంతెన నిర్మాణం పూర్తయింది. దీనిపై స్పెషల్ ట్రైన్ ట్రయల్ రన్ నిర్వహించారు. అయితే, ఇది ప్రయాణికులను కాదు.. సైనిక బలగాలతో రన్ కావడం గమనార్హం.అత్యంత భద్రతాపరమైన ఏర్పాట్ల మధ్య రౌండ్ ట్రిప్ (రాక–పోక) పూర్తిచేసింది. వాస్తవానికి కశ్మీర్ ను మిగతా దేశానికి కనెక్ట్ చేసే ఈ చినాబ్ వంతెన మార్గంపై ట్రయల్ రన్ ను ఏప్రిల్ లోనే ప్రధాని మోదీ ప్రారంభించాల్సి ఉంది. కానీ, క్లిష్టమైన వాతావరణ పరిస్థితుల కారణంగా వాయిదా వేశారు.ఇటీవలి భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతల ప్రభావం ఏమాత్రం లేకుండానే చీనాబ్ మార్గంలో ట్రయల్ రన్ చేపట్టారు. దీంతో సైనిక బలగాల రవాణాకు తేలికైన మార్గం అందుబాటులోకి వచ్చినట్లైంది. ట్రయల్ రన్ స్పెషల్ రైలులో సైనికులు కూడా వెళ్లడం గమనార్హం. కశ్మీర్ కు సైన్యం, ఆయుధాల తరలింపు కూడా సులభం కానుంది.

### భారత విద్యార్థికి అమెరికా కోర్టులో ఊరట హమాస్ ఆరోపణలతో అరెస్ట్



**అమెరికా:**అమెరికాలో హమాస్ భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్నాడనే తీవ్రమైన ఆరోపణలు ఎదు ర్కొన్న భారతీయ విద్యార్థి బదర్‌ఖాన్ సురికి ఎట్టకేలకు ఊరట లభించింది. సుదీర్ఘ నిర్బంధం తర్వాత, అమెరికా న్యాయస్థానం అతడిని తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. టెక్సాస్‌లో ఉన్న అతడిని వర్జీనియాకు వెళ్లడానికి అనుమతించాలని డిస్ట్రిక్ట్ జడ్జి తన ఉత్తర్వుల్లో పేర్కొనడం గమనార్హం. ఈ తీర్పు వెలువడినప్పుడు బదర్‌ఖాన్ సురి భార్య ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్నట్లు ఆమె స్వయంగా తెలిపారు.వాషింగ్టన్ డీసీలోని ప్రతిష్ఠాత్మక జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో పోస్ట్ డాక్టోరల్ పరిశోధన చేస్తున్న బదర్ ఖాన్ సురిని, విశ్వవిద్యాలయంలో హమాస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్నాడని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (%ణుూ%) అధికారులు ఆకస్మికంగా అరెస్టు చేశారు. అంతేకాకుండా, ఆ ఉగ్రవాద సంస్థలోని కొందరు కీలక వ్యక్తులతో అతడికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని కూడా వారు ఆరోపించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో అధికారులు వెంటనే అతడి వీసాను రద్దు చేయడమే కాకుండా, వర్జీనియాలోని అతడి నివాసం నుంచి అదుపులోకి తీసుకోవడం తీవ్ర కలకలం రేపింది.తన అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ, బదర్ ఖాన్ సురి కోర్టును ఆశ్రయించాడు. తన అరెస్టు పూర్తిగా రాజకీయంగా ప్రేరేపించబడిన కుట్రపూరిత చర్య అని అతడు తన పిటిషన్‌లో వాదించాడు. ఈ అంశంపై లోతుగా విచారణ జరిపిన ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ ఆఫ్ వర్జీనియా కోర్టు, అతడికి ప్రాథమికంగా తాత్కాలిక ఉపశమనం కల్పించింది. ఈ కేసులో న్యాయస్థానం నుంచి తుది తీర్పు వచ్చేంతవరకు అతడిని అమెరికా నుంచి బహిష్కరించకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత అతడిని లూసియానాలోని ఇమిగ్రేషన్ డిటెన్షన్ సెంటర్‌లో నిర్బంధించారు. ఇప్పుడు అక్కడినుంచి విడుదల చేస్తూ కోర్టు తుది ఆదేశాలు వెలువరించింది.బదర్ ఖాన్ సురి విడుదల కావడం అతడి కుటుంబ సభ్యులకు, మిత్రులకు ఒక పెద్ద ఊరటనిచ్చింది. ఒక విద్యావంతుడైన పరిశోధకుడిని కేవలం రాజకీయ కారణాల వల్ల అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నించారు. కోర్టు సరైన సమయంలో సరైన తీర్పు వెలువరించిందని, న్యాయం గెలిచిందని అనేక మంది అభిప్రా యపడుతున్నారు. ఈ కేసు అమెరికా, న్యాయవ్యవస్థపై, విదేశీ విద్యార్థుల పట్ల దాని వైఖరిపై అనేక ప్రశ్నలను లేవనెత్తింది.

## అమరావతి రాజధాని నచ్చట్లేదు కేంద్ర మాజీ మంత్రి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి :**టీడీపీ కూటమి ఏపీలో అధికారంలోకి వచ్చాక అమరావతి రాజధాని పట్టాలెక్కింది. శరవేగంగా అమరావతి రాజధాని నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. మూడేళ్ళ వ్యవధిలో అమరావతి రాజధానికి ఒక రూపం ఇవ్వడానికి రంగం సిద్ధమైంది. ఇదిలా ఉంటే అమరావతి రాజధాని మీద మెల్లగా భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. ఈ మధ్యనే వైసీపీ సీనియర్ నేత మాజీ మంత్రి సాకే శైలజానాథ్ అమరావతి రాజధాని కోసం పెద్ద ఎత్తున అప్పులు చేయడాన్ని తప్పు పట్టారు. నిధులు అన్నీ ఒకే చోట పోగు చేస్తే మిగిలిన ప్రాంతాల సంగతి ఏమిటని ప్రశ్నించారు.ఇక తాజాగా కేంద్ర మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత చింతా మోహన్ మాట్లాడుతూ అమరావతి రాజధాని మీద సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతి రాజధాని ఎవరికీ నచ్చట్లేదని కుండబద్ధలు కొట్టారు. రాజధానికి వెయ్యి ఎకరాలు సరిపోవా అని ప్రశ్నించారు. దేశంలోని అన్ని రాజధానులకు వెయ్యి ఎకరాల భూమే ఉందని గుర్తు చేశారు.ఇప్పటికే వేల ఎకరాల భూములను సేకరించి రాజధాని కోసమని చెబుతున్న పాలకులు ఇపుడు మరో 40 వేల ఎకరాలు కావాలి అని అంటున్నారని ఆయన విమర్శించారు. ఇన్నేసి వేల ఎకరాలు దేనికోసమే చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధాని అనేది పారదర్శకంగా ఉండాలి తప్పితే రియల్ ఎస్టేట్ గా మరకూడదని ఆయన స్పష్టం చేశారు.రాజధానికి వేల ఎకరాల భూములను తీసుకుని ఆ భూములను ఎవరికి అమ్ముతున్నారో ఎంతకి అముతున్నారో మాకు తెలుసు అని ఆయన చెప్పుకొచ్చారు. అమరావతి ప్రాంతంలో చిన్న గుంత తవ్వితే నీళ్లు వచ్చే భూమిలో 50 అంతస్తుల బిల్డింగ్ ఎందుకయ్యా చంద్రబాబూ అని నిలదీశారు.ఏపీలో ఎన్నో వెనకబడిన ప్రాంతాలు ఉండగా లక్షల కోట్ల రూపాయల నిధులు వెచ్చించి ఒక్క అమరావతి రాజధానికి పెట్టడం ఎవరికి నచ్చట్లేదు అని ఆయన స్పష్టం చేశారు. అమరావతి రాజధాని విషయంలో ప్రభుత్వం ఏమి చేస్తుందో అక్కడ ఏమేమి జరుగుతున్నాయో అంతా గమనిస్తున్నారని చింతా మోహన్ అన్నారు. రేపటి రోజు న ప్రజల నుంచి వచ్చే అనేక ప్రశ్నలకు స్పష్టం చేశారు.

## భారతీయులకు పెంటగాన్ మాజీ అధికారి సూచన



**అమెరికా:**అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రాజకీయ జీవితంలో ఎన్నో వివాదాలకు కేంద్రబిందువుగా నిలిచారు. తాజాగా, ఆయనపై పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ తీవ్ర విమర్శలు చేశారు. ట్రంప్ ప్రతి విజయానికి క్రెడిట్ తీసుకుంటారని, అది ఆయనకు అలవాటేనని రూబిన్ ఎద్దేవా చేశారు. ముఖ్యంగా భారత్–పాక్ కాల్పుల విరమణ ఒప్పందానికి తానే కారణమని ట్రంప్ చెప్పుకోవడాన్ని ఆయన తప్పుపట్టారు. "ఇంటర్నెట్ నుంచి క్యాన్సర్ నివారణ వరకు ట్రంప్ ఏదీ వదలరు" అని, రూబిన్ విమర్శించారు. అంతేకాదు, అమెరికన్లలాగే భారతీయులు కూడా ట్రంప్ మాటలను పట్టించుకోవద్దని ఆయన సూచించారు.భారత్–పాక్ కాల్పుల విరమణ ఒప్పందంపై ట్రంప్ వ్యాఖ్యలుభారత్–పాక్ మధ్య 2021లో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఒప్పందం తన వల్లే సాధ్యమైందని డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ తీవ్రంగా ఖండించారు. భారత్–పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి ట్రంప్ ఎలాంటి కృషి చేయలేదని, అది పూర్తిగా దౌత్యపరమైన చర్చల ఫలితమని ఆయన స్పష్టం చేశారు.ట్రంప్ వ్యాఖ్యలపై మైఖేల్ రూబిన్ తీవ్ర విమర్శలుడొనాల్డ్ ట్రంప్ తన రాజకీయ జీవితంలో ప్రతి విషయాన్ని తన ఖాతాలో వేసుకోవడానికి ప్రయత్నిస్తారని మైఖేల్ రూబిన్ విమర్శించారు. "ఇంటర్నెట్ నుంచి క్యాన్సర్ నివారణ వరకు ట్రంప్ ఏదీ వదలరు" అని ఆయన ఎద్దేవా చేశారు. ట్రంప్ వ్యాఖ్యలను అమెరికన్లు పట్టించుకోనట్టే, భారతీయులు కూడా పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. ట్రంప్ వ్యాఖ్యలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని, వాటిలో వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు.ట్రంప్ వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం స్పందనభారత్–పాక్ కాల్పుల విరమణ ఒప్పందంపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం ఇంకా స్పందించలేదు. అయితే, భారత అధికారులు ట్రంప్ వ్యాఖ్యలను ఖండిస్తారని భావిస్తున్నారు. ఎందుకంటే, ఈ ఒప్పందానికి ట్రంప్ ఎలాంటి కృషి చేయలేదని భారత అధికారులు గతంలోనే స్పష్టం చేశారు.ట్రంప్ వ్యాఖ్యలపై పాకిస్తాన్ స్పందనభారత్–పాక్ కాల్పుల విరమణ ఒప్పందంపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై పాకిస్తాన్ ప్రభుత్వం కూడా ఇంకా స్పందించలేదు. అయితే, పాకిస్తాన్ అధికారులు ట్రంప్ వ్యాఖ్యలను సమర్థిస్తారని భా విస్తున్నారు. ఎందుకంటే, పాకిస్తాన్ ఎల్లప్పుడూ ఈ ఒప్ప ందా నికి ట్రంప్ సహకరించారని చెబుతూ వస్తోంది.ట్రంప్ వ్యాఖ్యలపై అంతర్జాతీయ సమాజం స్పందనభారత్–పాక్ కాల్పుల విరమణ ఒప్పందంపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై అంత ర్జాతీయ సమాజం కూడా భిన్నంగా స్పందించింది. కొన్ని దేశా లు ట్రంప్ వ్యాఖ్యలను సమర్థిస్తే, మరికొన్ని దేశాలు వాటిని ఖండించాయి.

## అధికారాంతమున వైసీపీ సలహాదారులెక్కడ



**అమరావతి :**అధికారాంతమున చూడవలే ఆ అయ్య సౌభాగ్యముల్ అని ఒక పద్యం ఉంది. అంటే పవర్ లో ఉంటే ఏమీ కనబడదు, అంతా మనవారే, అందరూ మనతోనే అన్నట్లుగా ఉంటుంది. కానీ ఒక్కసారి అధికారం అంతమయినపుడే చూడాలి పెద్దల సౌభాగ్యాలు అని అంటారు. ఎవరూ పలకరు. ఉలకరు. అసలు ఆ వైపు రారు. ఇంకా గట్టిగా చెప్పాలీ అంటే తప్పించుకుని తిరుగుతారు.వైసీపీలో చాలా మంది వ్యవహారాలు కూడా అలాగే ఉన్నాయి అని అంటున్నారు. జగన్ సీఎం గా ఉండగా అనేక మందికి ప్రభుత్వం తరపున పోషించారు. వారికి ఉన్నత పదవులు ఇచ్చారు. తనకు నచ్చారు అంటే చాలు మెచ్చి మెడలో వీరతాడు వేసేవారు. ఆ విధంగా చాలా మంది అర్హులైపోయి అందలాలు ఎక్కేసారు. ఇక మరోటి చెప్పుకుంటే టోటల్ వైసీపీ జమానాలో జంబోజెట్ మాదిరిగా సలహాదారులు ఉండేవారు.

దాదాపుగా వందకు తక్కువ లేకుండా ఈ పదవులు ఉండేవి. ఒక్కొక్కరికి మూడు లక్షలకు తక్కువ కాకుండా సర్కారీ భత్యాలు గౌరవాలు ప్రోటోకాల్స్ అన్నీ సమకూరేవి. ఇలా అయిదేళ్ళ పాటు అన్ని రకాలైన అధికార వైభోగాలు అనుభవించిన ఈ సలహాదారులు వైసీపీ 2024 ఎన్నికల్లో ఓటమి కాగానే గప్ చుప్ అయ్యారు అని అంటున్నారు.వారిలో చాలా మంది ఎక్కడ ఉన్నారో తెలియదుట. వారిని ఏరి కోరి వైసీపీ అధినాయకత్వం ఎంపిక చేసింది. వారి సేవలను ప్రభుత్వం ఉపయోగించుకోవాలనుకుంది. మరి ప్రభుత్వం ఎంతమేరకు వారి సేవలను ఉపయోగించుకుందో తెలియదు కానీ ఇపుడు పార్టీకి వారి సేవలు చాలా అత్యవసరం అని అంటున్నారు.


పార్టీ పరిస్థితి చూస్తే ఏడాది గడుస్తున్నా ఇంకా భారీ ఓటమి నుంచి కోలుకోవడం లేదు. జనం వద్దకు ఎలా వెళ్ళాలో మార్గం తెలియడం లేదు. పార్టీ లీడర్లలో ఎలా చురుకుదనం పుట్టించాలో అర్థం కావడం లేదు. ఈ రకమైన నేపథ్యంలో హఠాత్తుగా పార్టీ పెద్దలకు సలహాదారులు మనకు చాలా మంది వెనకటిలో ఉండేవారు కదా అని గుర్తుకు వచ్చిందంట. అలా గుర్తుకు వచ్చిన వెంటనే వారికి ఫోన్లు కలపమన్నారుట.అయితే ఫోన్లు కలిపినా అటు నుంచి మాత్రం నో ఆన్సర్ అని వస్తోందిట. అంతే కాదు ఫోన్ స్విచాఫ్ అవుతోందిట. చాలా మంది అసలు అందుబాటులో లేరని చెబుతున్నారు. వైసీపీ అధినాయకత్వం చూస్తే జిల్లాల వారీగా సామాజిక సమీకరణలను సైతం లెక్క వేసుకుని వివిధ రంగాలలో సలహాదారులను నియమించింది.ఇపుడు వారి అవసరం ఉందని భావించి ఆయా జిల్లాలకు కబురు చేసినా వారు అక్కడ లేరని జవాబు వస్తోందిట. సలహాదారుల అవసరం ఉంది ఇపుడు అని పార్టీ కోరుకుంటున్నా వారంతా ఏనాడో సైలెంట్ మోడ్ లోకి వెళ్ళిపోయారు. చాలా ఆలస్యంగా అధినాయకత్వం మేలుకుని వారి గురించి ఫోన్ ద్వారా ఆరా తీసేసరికి అంతా ఎవరికి వారుగా సర్దుకున్నారని అంటున్నారు.నిజానికి పార్టీకి పనిచేసేవారు ఎవరో పదవుల కోసం వెంపర్లాడేవారు ఎవరో చూసుకుని మరీ వారిని పోస్టులు ఇచ్చి ఉంటే ఈ రోజున అందులో కొందరైనా ఠంచనుగా పార్టీ ఆఫీసు వద్ద కనిపిం చేవారు కదా అంటున్నారు. అలా కాకుండా తాము మెచ్చమాని తెచ్చి అందలం ఎక్కించిన పుణ్యానికి ఈ రోజున వారు ఎవరూ లేకుండా పోయారని అంటున్నారు. ఈ విషయాలతో అయినా అధినాయక్వానికి పనిచేసే వారుచాలు వినిపిస్తోంది.

## త్రాల్ ఎన్‌కౌంటర్‌లో మిలిటెంట్ హతం తల్లి ప్రాధేయపడినా వినని కొడుకు



**జమ్మూ కాశ్మీర్ :**జమ్మూ కాశ్మీర్ లోని అవంతిపోరాలో గల త్రాల్ ప్రాంతంలో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో విషాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. జైషే మహ్మద్ మిలిటెంట్ అమీర్ వాణి, లొంగిపోవాలని తన తల్లి చేసిన ఆర్తనాదాలను పట్టించుకోకుండా కాల్పులు జరపడంతో భద్రతా బలగాల చేతిలో హతమయ్యాడు.గురువారం త్రాల్‌లో మిలిటెంట్ల ఉనికి గురించి సమాచారం అందడంతో భద్రతా బలగాలు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. భద్రతా దళాలు వారిని చుట్టుముట్టగానే, నక్కి ఉన్న మిలిటెంట్లు కాల్పులు జరపడంతో ఎదురుకాల్పులు ప్రారంభమ య్యాయి. తీవ్రమైన కాల్పుల సమయంలో భద్రతా బలగాలు చిక్కుకున్న మిలిటెంట్లను లొంగిపోవాలని ఒప్పించే ప్రయత్నం చేశాయి. ఈ క్రమంలోనే అమీర్ వాణికి అతని తల్లితో వీడియో కాల్ ద్వారా మాట్లాడే అవకాశం కల్పించారు.ఆన్‌లైన్‌లో ప్రచారంలో ఉన్న హృదయ విదారక వీడియోలో వాణి తల్లి కన్నీళ్లతో తన కొడుకును లొంగిపోయి ఇంటికి తిరిగి రావాలని వేడుకుంటుంది. అయితే అందిన నివేదికల ప్రకారం, వాణి లొంగిపోవడానికి నిరాకరిం చాడు.. దమ్ముంటే ఇండియన్ ఆర్మీ బలగాలను ముందుకు రావాలని తన తల్లితో చెప్పాడు.తల్లి చేసిన భావోద్వేగ విజ్ఞప్తిని బేఖాతరు చేస్తూ, వాణి భద్రతా బలగాలతో తలపడటం కొనసాగించాడు. తదనంతరం ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఈ ఆపరేషన్‌లో మొత్తం ముగ్గురు జైషే మహ్మద్ ఉగ్రవాదులు హతమయ్యారు.ఈ సంఘటన మరోసారి జమ్మూ కాశ్మీర్‌లో మిలిటెన్సీ వల్ల కలిగే సంక్లిష్టమైన.. విషాదకరమైన మానవ నష్టాన్ని హైలైట్ చేసింది, అక్కడ యువకులు హింస వైపు మళ్లి, దుఃఖంలో మునిగిపోయిన కుటుంబాలను వదిలివేస్తున్నారు. తమ కొడుకును రక్షించడానికి తల్లి చేసిన చివరి ప్రయత్నానికి సంబంధించిన వీడియో చాలా మందిని తీవ్రంగా కలచివేసింది. హింస వలయంలో చిక్కుకున్న కుటుంబాలు అనుభవించే

## భారత్ దాడి తర్వాత పాక్ లో అణు రేడియేషన్



**ఢిల్లీ :**భారతదేశం ఇటీవల పాకిస్తాన్‌పై నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం అయిన నేపథ్యంలో పాకిస్తాన్‌లోని అణు స్థావరాలపై భారత్ దాడి చేసిందని, దీనివల్ల రేడియేషన్ లీక్ జరిగిందని వచ్చిన వార్తలను అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (%ఋూజూ%) తోసిపుచ్చింది. తమకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం పాకిస్తాన్‌లోని ఏ అణు కేంద్రం నుంచి కూడా ఎలాంటి రేడియేషన్ లీక్ జరగలేదని గ్లోబల్ న్యూక్లియర్ వాచ్‌డాగ్ అయిన ప్రకటించింది.ఇటీవల పాకిస్తాన్‌లోని టెర్రర్ క్యాంపులతో పాటు, భారత్‌పై దాడి చేసేందుకు ప్రయత్నించిన పాకిస్తాన్ వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రావిన్సులోని సర్గోదా ఎయిర్ బేస్‌కు సమీపంలో ఉన్న కిరాణా హిల్స్‌పై భారత్ దాడి చేసిందని, ఈ ప్రాంతంలోనే పాకిస్తాన్ తన అణ్వాయుధాలను నిల్వ చేస్తుందని ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో అక్కడ నుంచి రేడియేషన్ లీక్ అవుతుందనే వార్తలు కలకలం సృష్టించాయి.అయితే ఈ వాదనలను భారత వైమానిక దళం ఖండించింది. భారత త్రివిధ దళాల సైనికాధికారుల సమావేశంలో ఎయిర్ మార్షల్ ఏకే భారతి మాట్లాడుతూ తాము కిరాణా హిల్స్‌పై దాడి చేయలేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్ తన అణ్వాయుధాలను కిరాణా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని తెలియజేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూనే, తాము ఆ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకోలేదని ఆయన పేర్కొన్నారు.మరోవైపు ఈ పరిణామాల నేపథ్యంలో రెండు అణ్వాయుధ దేశాల మధ్య అణు సంఘర్షణను నివారించామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తోసిపుచ్చారు. భారతదేశం యొక్క సైనిక చర్య సంప్రదాయ పద్ధతిలో జరిగిందని ఆయన స్పష్టం చేశారు.

పహల్గాం ఉగ్రదాడికి గట్టి సమాధానంగా భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా, మే 9 అర్ధరాత్రి మరియు 10వ తేదీన పాకిస్తాన్‌లోని కీలక వాయుసేన స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశామని భారత్ ప్రకటించింది. పూర్తిగా స్వదేశీ ఆయుధాలతో దాడులు చేసి 11 వాయుసేన స్థావరాలను దెబ్బతీసినట్లు తెలిపింది. వీటిలో సర్గోదాలోని ముషాఫ్ ఎయిర్‌బేస్‌తో పాటు పలు కీలక స్థావరాలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. సర్గోదా ఎయిర్‌బేస్ కిరాణా హిల్స్‌కు సమీపంలో ఉండటంతో, అణు స్థావరాలపై దాడి జరిగిందనే ఊహాగానాలు బలంగా వినిపించాయి. పాకిస్తాన్ తన ప్రధాన బలంగా చెప్పుకునే అణ్వస్త్రంపైనే దాడి జరగడంతో పాక్ సైనిక నాయకత్వంలో వణుకు పుట్టి, అమెరికాను ఆశ్రయించిందనే వాదనలు కూడా వినిపించాయి.అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని భావిస్తున్న కిరాణా హిల్స్ ప్రాంతం సర్గోదా వైమానిక స్థావరా నికి దగ్గరగా ఉంది. భారత్ ఈ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుందని భారత సైన్యం ధ్రువీకరించిన వెంటనే, పాక్ అణు స్థావరంపై దాడి గురించి ఊహాగానాలు విస్తృతమయ్యాయి. అయితే, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వీటిపై స్పందిస్తూ, తాము కిరాణా హిల్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదని స్పష్టం చేశారు.ప్రస్తుతం కాల్పుల విరమణకు అంగీకరించినప్పటికీ, అణ్వస్త్ర దేశాలైన భారత్–పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరడంతో ప్రపంచ దేశాలు ఆందోళన చెందాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఏపీలో మరో సైనిక స్కూల్.. కేతనకొండలో నాలుగో పాఠశాల



**నెల్లూరు:**ఏపీలో మరో సైనిక స్కూల్ ఏర్పాటు కానుంది. ఇప్పటివరకు సైనిక స్కూల్ అంటే ఉత్తరాంధ్రలోని కోరుకొండ సైనిక స్కూలు మాత్రమే అందరికి గుర్తుకు వస్తుంది. అయితే పదేళ్ల క్రితం చిత్తూరు జిల్లా కలికిరి, నెల్లూరు జిల్లా క్రిష్ణపట్నంలోనూ సైనిక స్కూల్ ఏర్పాటయ్యాయి. ఇక తాజాగా కేంద్ర ప్రభుత్వం మరో సైనిక స్కూలును రాష్ట్రానికి కేటాయించింది. ఇరి రాష్ట్రం నడిబొడ్డున ఉన్న విజయవాడలో ఏర్పాటు కానుంది. విద్యాభారతి ఆధ్వర్యంలో ప్రారంభించనున్న సైనిక స్కూల్ ఈ ఏడాది నుంచి ప్రవేశాలు జరగనున్నాయి.

విజయవాడకు సమీపంలోని కేతనకొండలో కొత్తగా సైనిక స్కూల్ ఏర్పాటుకు కేంద్రం అనుమతిచ్చింది. వచ్చేనెల నుంచి అడ్మిషన్లు, తరగతులు ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో రాష్ట్రంలో మొత్తం సైనిక స్కూళ్ల సంఖ్య నాలుగుకు చేరనుంది. విద్యాభారతి ఆధ్వర్యంలో నేతాజీ సైనిక స్కూల్ పేరుతో దీనిని ఏర్పాటు చేయనున్నట్లు విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యనిర్వహణ కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి వెల్లడించారు. సైనిక స్కూల్ ఏర్పాటుకు సంబంధించిన స్థలం, భవన దాత చలసాని బాబూ రాజేంద్రప్రసాద్, నేతాజీ సైనిక స్కూల్ సొసైటీ కార్యదర్శి వాసిరెడ్డి వినోద్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మాజీ చైర్మను డాక్టర్ సీఎల్ వెంకట్రావు కలిసి సైనిక స్కూల్ బ్రోచర్ ను తాజాగా ఆశిష్కరించారు. ఈ సైనిక స్కూల్ లో ఉభయ తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు 67 శాతం కోటా అమలు చేయనున్నారు. లోకల్ కేటగిరీలో ఎక్కువ సీట్లు తెలుగు విద్యార్థులకే కేటాయించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే పరీక్షల్లో అర్హత సాధించిన వారికి మాత్రమే ప్రవేశాలు కల్పిస్తారు. సైనిక స్కూల్ లో ప్రవేశాలకు అఖిల భారత స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఏడాది అడ్మిషన్లకు ఇప్పటికే పరీక్ష ముగిసింది. ఏటా 6, 9 తరగతిల్లో ప్రవేశాలకు పరీక్షలు నిర్వహిస్తారు.కాగా, కేతనకొండలో ఏర్పాటు కానున్న నేతాజీ సైనిక స్కూల్ ను జూన్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, బండి సంజయ్ లను ఆహ్వానించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. దేశవ్యాప్తంగా 100 సైనిక స్కూళ్లను నడపాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్వహించనున్న ఈ పాఠశాలలకు 8 ఎకరాల భూమి, భవనాలు చూపించాల్సివుంటుంది. కాగా, కేతనకొండలో ఏర్పాటు కానున్న సైనిక స్కూల్ ఈ ఏడాది ఆరో తరగతిలో మాత్రమే ప్రవేశాలు జరగనున్నాయి.

# లైవ్‌లోనే దారుణం టిక్‌టాక్ స్టార్‌ను కాల్చి చంపిన ఆగంతకుడు



**మెక్సికో:** మెక్సికోలో ఒక భయానకమైన సంఘటన చోటు చేసుకుంది. టిక్‌టాక్‌లో బాగా పాపులర్ అయిన వలెరియా మార్కెజ్ (23) అనే యువతిని దారుణంగా హత్య చేశారు. బ్యూటీ, మేకప్ వీడియోలతో టిక్‌టాక్‌లో బాగా పాపులర్ అయిన యువ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్‌ను లైవ్ స్ట్రీమింగ్ చేస్తుండగానే దారుణంగా కాల్చి చంపేశారు. గౌడలజరా నగరంలోని ఒక బ్యూటీ పార్లర్‌లో ఆమె లైవ్ స్ట్రీమింగ్ చేస్తుండగా.. ఒక వ్యక్తి గదిలోకి వచ్చాడు. "వలెరియా నువ్వేనా?" అని అడిగాడు. ఆమె "అవును" అని చెప్పేలోపే, అతను ఆమె ఛాతీ, తలపై గన్‌తో కాల్చేశాడు. వలెరియా అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ దారుణ హత్యకు గల కారణాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో ఆమె అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.వలెరియా మార్కెజ్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండేది. ముఖ్యంగా టిక్‌టాక్‌లో ఆమెకు పెద్ద సంఖ్యలో ఫాలోవర్లు ఉన్నారు. ఆమె తన లైవ్ స్ట్రీమింగ్‌ల ద్వారా ఎంతో మంది అభిమానులను సంపాదించుకుంది. అయితే, ఇలా లైవ్‌లో ఉండగా ఆమె హత్యకు గురికావడం అందరినీ కలచివేస్తోంది. ఆగంతకుడు నేరుగా గదిలోకి వచ్చి వలెరియాను గుర్తించి కాల్చడం చూస్తుంటే, ఇది పథకం ప్రకారం చేసిన హత్యగా పోలీసులు అనుమానిస్తున్నారు. హత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. వ్యక్తిగత కారణాలా, వ్యాపారపరమైన శత్రుత్వమా లేక మరేదైనా కారణమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన మెక్సికోలో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. గతంలో కూడా పలువురు సోషల్ మీడియా ప్రముఖులు దాడులకు గురైన సంఘటనలు ఉన్నాయి. దీంతో సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తం చేసేవారికి భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది. పోలీసులు ఆ ఆగంతకుడిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. గదిలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేస్తున్నారు. త్వరలోనే హంతకుడిని పట్టుకుంటామని పోలీసులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వలెరియా మార్కెజ్ హఠాన్మరణంతో ఆమె కుటుంబ సభ్యులు, స్నేహితులు తీవ్ర దుఃఖంలో ఉన్నారు. ఆమె అభిమానులు సోషల్ మీడియా ద్వారా తమ సంతాపం తెలుపుతున్నారు.

# అమ్మకాల్లో వివో.. ఒప్పో.. మోటరోలా పోకో దూకుడు



**హైదరాబాద్:**స్మార్ట్ ఫోన్ల వినియోగం అంతకంతకూ ఎక్కువ అవుతోంది. 5జీ టెక్నాలజీ దీనికితోడు మొబైల్ విప్లవంతో నగరాల్లో మాత్రమే కనిపించే స్మార్ట్ ఫోన్ల వినియోగం టైర్ టూ సిటీస్ తో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ అంతకంతకూ ఎక్కువ అవుతోంది. ఇటీవల కాలంలో నగరాల్లో స్మార్ట్ ఫోన్ల అమ్మకాల వృద్ధి రేటు మందగమనంగా మారితే.. అందుకు భిన్నంగా గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం వృద్ధి రేటు అంతకంతకూ పెరుగుతుండటం విశేషం. దీంతో మొబైల్ కంపెనీల చూపు చిన్ననగరాలు.. పట్టణాలు.. గ్రామీణ ప్రాంతాల మీద పడింది. తాజాగా 2023- 2024 స్మార్ట్ ఫోన్ల అమ్మకాలకు సంబంధించిన డేటాను విశ్లేషించినప్పుడు ఆసక్తికర అంశాలు వెలుగు చూపాయి. ప్రీమియం ఫోన్ల వినియోగంపై ఆసక్తి చిన్న పట్టణాల్లో పెరుగుతోందని.. దీనికి తోడు 5జీ స్మార్ట్ ఫోన్లు తక్కువ ధరలకే రావటం కూడా వీటిపై మక్కువ పెరుగుతున్నట్లు చెబుతున్నారు. క్వాల్కామ్.. మీడియాటెక్ వంటి చిప్ తయారీ దిగ్గజాలు రూ.12 వేల కంటే తక్కువ స్థాయిలో 5జీ ఫోన్లు లభించేలా చౌకైన 5జీ ప్రాసెసర్లను అందుబాటులోకి తీసుకురావటం స్మార్ట్ ఫోన్ మొబైల్ మార్కెట్ కు దన్నుగా మారిందని చెప్పాలి.ఇటీవల కాలంలో మధ్యతరగతి కొనుగోలుదారులు సైతం ప్రీమియం ఫోన్లకు అప్ గ్రేడ్ కావటం ఒక పరిణామంగా చెబుతున్నారు. 2024లో దేశీ స్మార్ట్ ఫోన్ పరిశ్రమ మొత్తం ఆదాయం ఆల్ టైం గరిష్ఠమైన 9 శాతం వార్షిక వృద్ధి రేటుకు చేరుకోవటం విశేషం. ప్రస్తుతం దేశంలో ఏటా 15 కోట్ల స్మార్ట్ ఫోన్ల అమ్మకాలకు చేరుకుంది. అయితే.. ఈ ఏడాది అమ్మకాలు ఫ్లాట్ గా ఉన్నట్లు చెబుతున్నారు.2023 - 2024 సంవత్సరాల్లో దిగ్గజ స్మార్ట్ ఫోన్ల కంపెనీల అమ్మకాలు ఎంతలా పెరిగాయన్న విషయం కళ్లకు కట్టేలా గణాంకాలు వెలువడ్డాయి. ఆసక్తికరమైన అంశం ఏమంటే కొన్ని కంపెనీల స్మార్ట్ ఫోన్ల అమ్మకాలు దూసుకెళ్లగా మరికొన్ని కంపెనీల అమ్మకాలు వెనక్కి వెళ్లటం కనిపిస్తుంది.2023తో పోలిస్తే 2024లో అమ్మకాల్లో దూకుడు ప్రదర్శించిన కంపెనీల్లో వివో.. ఒప్పో.. రియల్ మీ.. యాపిల్.. మోటరోలో.. పోకో.. ఐకూలు నిలిస్తే.. తిరోగమనంలో శాంసంగ్.. షావోమీ.. వన్ ప్లస్ కంపెనీలు నిలిచాయి. 30 నగరాల్లో నిర్వహించిన మార్కెట్ అధ్యయనం ప్రకారం బడా నగరాల్లో వార్షిక అమ్మకాల వృద్ధి సింగిల్ డిజిట్ కు పరిమితం అవుతుంటే.. టైర్ 2.. అంతకంటే చిన్న నగరాల్లో మాత్రం అమ్మకాలు డబుల్ డిజిట్ లో ఉండటం ఆసక్తికరంగా మారింది. ఫీచర్స్ ఫోన్స్ వినియోగదారులు అప్ గ్రేడ్ అవుతున్న వైనం గ్రామీణ.. చిన్న పట్టణాల్లో కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుందని చెబుతున్నారు.

# ఇస్రో శాటిలైట్స్‌తో ఇండియా ఆపరేషన్ సక్సెస్ 23 నిమిషాల్లో చైనా రాడార్లు ధ్వంసం



**ఢిల్లీ :**పహల్గాం దాడికి ప్రతీకారంగా ఇండియా పాకిస్థాన్‌కు గట్టి బుద్ధి చెప్పింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్, పీఓకేలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసింది. ఈ దాడుల్లో వందకు పైగా టెర్రరిస్టులను మట్టుబెట్టింది. ఆ తర్వాత పాకిస్థాన్ ఎదురుదాడికి దిగినా, ఇండియా దెబ్బకు బిత్తరపోయింది. ఇండియా దాడులను అడ్డుకోలేక చేతులెత్తేసింది. పాకిస్థాన్‌కు చైనా అండగా నిలిచినా, ఇండియాను ఎదుర్కోవడం వాళ్ల తరం కాలేదు.'ఆపరేషన్ సిందూర్'లో ఇండియా దాడులను ఆపడానికి పాకిస్థాన్ చైనా ఎయిర్ డిఫెన్స్ సాయం కూడా తీసుకుంది. అయినా పాకిస్థాన్‌కు గట్టి దెబ్బ తగిలింది. చైనా ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్‌ను, రాడార్లను ఇండియా కేవలం 23 నిమిషాల్లోనే ధ్వంసం చేసింది. ముందు వాటిని జామ్ చేసింది. ఆ తర్వాత పూర్తిగా పని చేయకుండా చేసేసింది. కరెక్ట్ టార్గెట్‌లతో ఆపరేషన్‌ను సక్సెస్ ఫుల్‌గా పూర్తి చేశామని ఇండియన్ ఆర్మీ అధికారులు చెప్పారు. ఈ ఆపరేషన్‌లో చైనాకు చెందిన పీఎల్-15 మిసైల్స్, టర్కీకి చెందిన యూఏవీలు, లాంగ్ రేంజ్ రాకెట్స్, క్వాడ్ కాప్టర్లు, డ్రోన్స్ లాంటి వాటిని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నాశనం చేసింది. పాకిస్థాన్ లేటెస్ట్ ఆయుధాలు వాడినా, ఇండియా తయారు చేసిన ఎయిర్ డిఫెన్స్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్స్‌ను ఏమీ చేయలేకపోయాయని అధికారులు తెలిపారు.ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నూర్ ఖాన్, రహీమ్ యార్ ఖాన్ లాంటి పాకిస్థాన్ ఎయిర్ బేస్‌లను టార్గెట్ చేసింది. దానితో పాటు సూసైడ్ డ్రోన్స్ వాడి శత్రువు రాడార్లను, మిసైల్ సిస్టమ్స్‌ను, హై వాల్యూ టార్గెట్స్‌ను ధ్వంసం చేసింది. లాటరింగ్ మందుగుండు సామగ్రి అంటే, టార్గెట్ ఏరియా చుట్టూ తిరుగుతూ, కరెక్ట్ టార్గెట్ కోసం వెతికి, దాడి చేసే ఆయుధాలు. వాటినే ఇండియా వాడింది. ఇండియా లేటెస్ట్ టెక్నాలజీతో ఆపరేషన్ సిందూర్‌ను సక్సెస్ ఫుల్‌గా పూర్తి చేశామని చెప్పారు.సిందూర్ ఆపరేషన్‌లో ఇస్రో కూడా కీలక పాత్ర పోషించిందని ఇండియన్ ఆర్మీ చెప్పింది. ఆపరేషన్ సిందూర్ టైమ్‌లో మే 11 నుంచి దేశ పౌరుల భద్రత, వ్యూహాత్మక ప్రయోజనం కోసం కనీసం 10 శాటిలైట్స్ 24 గంటలూ పనిచేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కేవలం వ్యూహాత్మక విజయం మాత్రమే కాదు. ఇది ఇండియా డిఫెన్స్ స్వదేశీకరణ విధానాలను ప్రపంచానికి చాటి చెప్పింది. ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ నుంచి డ్రోన్స్ వరకు ఇండియా స్వదేశీ టెక్నాలజీని అత్యంత ముఖ్యమైన సమయంలో అందించింది. ఇండియా 21వ శతాబ్దంలో హైటెక్ మిలిటరీ పవర్‌గా తన పాత్రను సక్సెస్ ఫుల్‌గా నిరూపించుకుందని తెలిపారు.

# పాక్ అబద్ధాలకు చెక్.. ఆదంపుర్‌లో ఎస్-400 క్షేమం



**ఢిల్లీ :**పాకిస్థాన్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌కు కేవలం కొద్ది దూరంలో ఉన్న నూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌ను భారత్ చావు దెబ్బ తీయడంతో, కంగుతిన్న పాకిస్థాన్.. తమ పరువు కాపాడుకోవడానికి ఆదంపుర్‌పై దాడి చేసి ఎస్-400ని ధ్వంసం చేశామని ఒక పచ్చి అబద్ధాన్ని ప్రచారం చేయడం మొదలుపెట్టింది. అయితే, భారత ప్రధాని మోదీ స్వయంగా ఆదంపుర్‌ను సందర్శించి, అక్కడ ఎస్-400, మిగ్-29 యుద్ధ విమానాలు క్షేమంగా ఉన్నాయని ప్రపంచానికి చాటిచెప్పారు. వాస్తవానికి వ్యూహాత్మకంగా ఆదంపుర్ వైమానిక స్థావరానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. భారత్-పాకిస్థాన్ మధ్య జరిగిన ప్రతి యుద్ధంలోనూ శత్రుదేశానికి ఇది మొదటి టార్గెట్‌గా మారినా, తన ఉక్కు సంకల్పంతో అన్ని దాడులను తట్టుకొని గంభీరంగా నిలబడింది.ఆదంపుర్ వైమానిక స్థావరాన్ని 1950లలో ఏర్పాటు చేశారు. ఇది పంజాబ్‌లోని జలంధర్ నగరానికి అతి దగ్గరలో ఉంటుంది. ఇక్కడి నుంచి పాకిస్థాన్ సరిహద్దు కేవలం 100 కిలోమీటర్ల దూరం మాత్రమే. ఇది భారతదేశంలోని రెండవ అతిపెద్ద వైమానిక స్థావరంగా గుర్తింపు పొందింది. గడిచిన 75 ఏళ్లుగా పాకిస్థాన్ రాడార్‌లో నిత్యం గురిపెట్టినా, ఈ స్థావరం మాత్రం చెక్కుచెదరని ఉక్కు కోటలా నిలబడింది. పాకిస్థాన్ ఎల్లప్పుడూ దీని భద్రతా వ్యవస్థలోకి చొరబడాలని కుట్రలు పన్నుతూనే ఉంటుంది. ఈ నెల 9-10 తేదీల్లో పాకిస్థాన్ ఏకంగా 6 క్షిపణులను ప్రయోగించగా, వాటన్నింటినీ భారత రక్షణ వ్యవస్థ కేవలం ఏడు కిలోమీటర్ల దూరంలోనే నేలకూల్చింది. ఈ స్థావరం భారత వైమానిక దళానికి చెందిన అత్యంత కీలకమైన 47వ స్క్వాడ్రన్‌కు ప్రధాన స్థావరం. ఈ స్క్వాడ్రన్‌ను 'బ్లాక్ ఆర్చర్స్' అని కూడా పిలుస్తారు. దీనితో పాటు, 'ఫస్ట్ సూపర్‌సోనిక్స్'గా పేరుగాంచిన 28వ స్క్వాడ్రన్ కూడా ఇక్కడే ఉంటుంది. ఈ రెండు స్క్వాడ్రన్‌లు ఈ స్థావరం రోజువారీ కార్యకలాపాలకు వెన్నెముకలాంటివి. వ్యూహాత్మకంగా ఆదంపుర్ ఒక తిరుగులేని శక్తి కేంద్రం. దీని చుట్టుపక్కల కేవలం 150 కిలోమీటర్ల పరిధిలోనే అత్యాధునిక ఆపాచీ హెలికాప్టర్లు ఉన్న పఠాన్‌కోట్, సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాలు ఉన్న హల్వారా, పాకిస్థాన్ సరిహద్దుల్లోని అమృత్‌సర్, రఫేల్ యుద్ధ విమానాల కేంద్రమైన బఠిండా, చండీగఢ్ వైమానిక స్థావరాలు ఉన్నాయి. వీటన్నింటినీ ఒక గ్రిడ్ వలె అనుసంధానిస్తూ ఆదంపుర్ ఎయిర్‌బేస్ తనదైన ముద్ర వేస్తోంది. ఈ నేపథ్యంలోనే అత్యాధునిక ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ మొదటి రెజిమెంట్‌ను ఇక్కడే మోహరించారు. దీనితో పశ్చిమ సరిహద్దులు ఈ శక్తివంతమైన రక్షణ ఛత్రం కిందకు వచ్చాయి.1965లో పాకిస్థాన్ వైమానిక దళం ఆదంపుర్‌పై ముందస్తు దాడికి తెగబడింది. ఆ తర్వాత 135 మంది స్పెషల్ సర్వీస్ గ్రూప్ పారా కమాండోలను ఇక్కడ ఎయిర్ డ్రాప్ చేసింది. కానీ, అప్రమత్తమైన భారత గ్రామీణ ప్రజలు ఆ కమాండోలలో చాలా మందిని పట్టుకొని మన దళాలకు అప్పగించారు. మిగిలిన కమాండోలు ప్రాణాలతో బయటపడటానికి పాకిస్థాన్‌కు పారిపోయారు. ఆ సమయంలో ఈ ఎయిర్‌బేస్‌లో వైమానిక దళం 1వ స్క్వాడ్రన్ ఉండేది. అది సర్గోదా సహా పాకిస్థాన్ ఇతర కీలక వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది.ఇక 1971 యుద్ధ సమయంలో పఠాన్‌కోట్‌లోని రన్‌వేను పాకిస్థాన్ ధ్వంసం చేయగా, ఆదంపుర్ నుంచే యుద్ధ విమానాలు గాల్లోకి ఎగిరి ఆ ఎయిర్‌బేస్‌కు రక్షణ కల్పించాయి. ఆ యుద్ధం మొత్తం ఈ స్థావరం పూర్తి శక్తి సామర్థ్యాలతో పనిచేసింది. 1999 కార్గిల్ యుద్ధంలో కూడా ఇక్కడి నుంచే మిరాజ్ 2000 విమానాలు బయల్దేరి శత్రువుల బంకర్లను ధ్వంసం చేశాయి. టైగర్ హిల్స్, టోలోలింగ్ శిఖరాలను తిరిగి స్వాధీనం చేసుకోవడంలో ఈ స్థావరం కీలక పాత్ర పోషించింది.

# చీఫ్ సెక్రటరీ, అధికారులను జైలుకు పంపిస్తాం



**హైదరాబాద్:**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీ ంకోర్టు మరోసారి తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది.

అటవీ ప్రాంతాన్ని పునరుద్ధరించడంలో జాప్యం చేస్తే చీఫ్ సెక్రటరీతో పాటు సంబంధిత అధికారులను జైలుకు పంపిస్తామని సుప్రీంకోర్టు తీవ్రంగా హెచ్చరించింది. 'కంచె గచ్చిబౌలిలో అటవీ ప్రాంతం పునరుద్ధరించకపోతే చీఫ్ సెక్రటరీ మరియు అధికారులను జైలుకు పంపిస్తాం" అని ధర్మాసనం స్పష్టం చేసింది.విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ గవాయి పలు ప్రశ్నలు సంధించారు. "అన్నీ సక్రమంగా ఉంటే సెలవులున్న సమయంలో ఎందుకు పని ప్రారంభించారు? సోమవారం చేసుకోవచ్చు కదా?" అని ఆయన ప్రశ్నించారు. వేల సంఖ్యలో చెట్లను అక్రమంగా కొట్టేశారని, వాటిని వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. "వేల చెట్లు అక్రమంగా కొట్టేశారు. అవన్నీ త్వరగా పునరుద్ధరణ చేయాలి" అని ఆయన అన్నారు.ప్రభుత్వం వ్యవహరించిన తీరును తప్పుబడుతూ, "ఇష్టానుసారంగా డజన్ల కొద్ది బుల్డోజర్లు పెట్టి చెట్లను తొలగించారు. ఇదంతా ముందస్తు పథకం ప్రకారమే చేసినట్టు కనిపిస్తుంది" అని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ప్రభుత్వానికి మరింత ఇబ్బంది కలిగించేలా ఉన్నాయి.తదుపరి విచారణను జూలై 23వ తేదీకి వాయిదా వేస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. అటవీ ప్రాంత పునరుద్ధరణకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది. సుప్రీంకోర్టు యొక్క ఈ హెచ్చరికలు తెలంగాణ ప్రభుత్వానికి ఒక బలమైన సంకేతంగా పరిగణించవచ్చు.

# 21 ఎన్ కౌంటర్లు.. ముగిసిన ఆపరేషన్ కర్రెగుట్టలు




**ఛత్తీస్‌ఘడ్:**తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగిన ఆపరేషన్ ముగిసింది. ఆపరేషన్ కగార్ పేరిట దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత ఎక్కువగా ఉండటంతో పలువురు మావోయిస్టులు, సెంట్రల్ కమిటీ నేతలు రెండు రాష్ట్రాల సరిహద్దుల్లోని కర్రె గుట్టల్లో తలదాచుకున్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. గత నెల 21న పెద్దఎత్తున కర్రె గుట్టల వద్దకు చేరుకున్న బలగాలు స్పెషల్ ఆపరేషన్ చేపట్టాయి. ఇలా మొత్తం 21 రోజులు పాటు గాలించగా, ప్రతిరోజూ ఎదురుకాల్పులతో కర్రె గుట్టల్లో భీకర యుద్ధం జరిగింది. ఈ ఘటనల్లో మొత్తం 31 మంది మావోయిస్టులు మరణించినట్లు భద్రతా బలగాలు ప్రకటించాయి.ఆపరేషన్ కర్రె గుట్టల్లో మొత్తం 31 మంది మావోయిస్టులు హతమైనట్లు సీఆర్‌పీఎఫ్ డీజీ జ్ఞానేంద్ర ప్రతాప్(జీపీ)తోపాటు ఛత్తీస్‌ఘడ్ డీజీపీ అరుణ్ దేవ్ గౌతమ్ అధికారికంగా ప్రకటించారు. గత నెలలో ప్రారంభించిన ఆపరేషన్ 21 రోజులు కొనసాగిందని, మొత్తం 21 ఎన్‌కౌంటర్లు జరిగాయని వారు వెల్లడించారు. మావోయిస్టు సమస్య అంతానికి ఇది ఆరంభమేనని, లొంగిపోవడం తప్ప మావోయిస్టులకు మరో మార్గం లేదని స్పష్టం చేశారు.తెలంగాణ మావో యిస్టు పార్టీ, ఛత్తీస్‌ఘడ్ నక్సల్స్ కర్రె గుట్టల్లో ఉన్నట్లు సమాచారం రావడంతో ఏప్రిల్ 21న ఆపరేషన్ ప్రారంభించినట్లు తెలిపారు. అత్యంత కఠిన పరిస్థితుల్లో బలగాలు కూంబింగ్ జరప గా, మావోయిస్టులు కాల్పులు జరపడంతో 21 సార్లు ఎదురుకాల్పులు జరపాల్సివచ్చిందని వెల్లడిం చారు. అంతేకాకుండా 450 బీరు బాంబులు, ఐఈడీలను గుర్తించి నిర్వీర్యం చేసినట్లు తెలిపారు. మరణించిన 31 మంది మావోయిస్టుల్లో ఇప్పటివరకు 28 మంది మాత్రమే గుర్తించారు.

# ఆపరేషన్ సిందూర్ వేళ భారత్ పై పాక్ అనుకూల గ్రూపుల



**ఢిల్లీ :**భారత్ తన 'ఆపరేషన్ సిందూర్' మిషన్ లో కీలక దశలో నిమగ్నమై ఉన్న సమయంలోనే, పాకిస్థాన్ , దానితో అనుబంధం కలిగిన ముస్లిం దేశాల నుంచి భారత్‌పై భారీ ఎత్తున సైబర్ దాడులు జరిగినట్లు భారత దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఈ దాడుల్లో ప్రభుత్వ మద్దతు ఉన్న, అలాగే ప్రభుత్వేతర హ్యాకింగ్ గ్రూపులు పాలుపంచుకున్నాయని విశ్లేషణలో వెల్లడైంది. పాకిస్థాన్, తుర్కియే, బంగ్లాదేశ్, మలేషియా, ఇండోనేషియా, ఇరాక్, చైనాకు సంబంధించిన గ్రూపులు ఈ సైబర్ దాడులకు పాల్పడినట్లు నిపుణులు గుర్తించారు. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలు, ఎంఎస్ఎంఈలు, పోర్టులు, ఎయిర్‌పోర్టులు, పవర్‌గ్రిడ్‌లు, రవాణా సేవలు వంటి కీలక మౌలిక సదుపాయాలను ఇవి లక్ష్యంగా చేసుకున్నాయి. బీఎస్ఎన్ఎల్, యూపీఐ, డిజిటల్ వాలెట్లు, స్టాక్ ఎక్స్ఛేంజీలు, పెద్ద కంపెనీలు కూడా ఈ దాడుల జాబితాలో ఉన్నాయి. రక్షణ రంగ సంస్థల నుంచి కూడా కీలక డేటాను దొంగిలించే ప్రయత్నాలు జరిగాయి. భారత డిజిటల్ ఆస్తులపై పాకిస్థాన్ జరిపిన సైబర్ యుద్ధంగా దీనిని ఇంటర్పోల్ ట్రైనర్ పెండ్యాల కృష్ణశాస్త్రి అభివర్ణించారు.ఇటీవల ది సెంట్రల్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ సైబర్ దాడికి గురైనప్పుడు, దాని సిస్టమ్‌లో 'మిస్టర్ హబిబ్404' పేరుతో "సురక్షితమే అని మీరు అనుకుంటున్నారా... మేము ఇక్కడే ఉన్నాం" అనే సందేశం కనిపించింది.

# ఇదేం వెర్రి కామెడీ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ సీరియస్



**గుంటూరు:**ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల జోరు పెరిగిపోయింది. ఎక్కడ పడితే అక్కడ రీల్స్ , ఛాలెంజ్ వీడియోలు , ప్రాంక్స్ చేస్తూ సోషల్ మీడియాలో హడావిడి చేస్తున్నారు. ఫ్యాన్ ఫాలోయింగ్ కోసం చిరాకు కలిగించే పిచ్చి కామెడీలు చేసి నానా రచ్చ చేస్తున్నారు. ఇక అటువంటి వారి విషయంలో ఆర్టిసి ఎండి వీసీ సజ్జనార్ పోస్ట్ పెట్టారు.వీడియోను పోస్ట్ చేసి ఘాటుగా స్పందించిన సజ్జనార్ఏం కామెడీగా ఉందా? ఏంటా పిచ్చి వేషాలు అంటూ సీరియస్ అయిన ఆయన, ఓ వీడియోను పోస్ట్ చేసి ఘాటుగా స్పందించారు. వీసీ సజ్జనార్ పోస్ట్ చేసిన వీడియోలో ఒక వ్యక్తి కదులుతున్న ఆర్టీసీ బస్సు వద్దకు వెళ్లి, లోపల ఉన్న కండక్టర్ ను గుంటూరు వెళ్లాలంటూ అడుగుతాడు.ఆర్టీసీ కండక్టర్ ఆ బస్సు గుంటూరు వెళ్లదని చెప్పడంతో, కాలికున్న చెప్పు తీసి చెవి దగ్గర పెట్టుకొని అరే.. ఈ బస్సు గుంటూరు వెళ్ళదు అంటరా అంటూ ఎవరికో చెబుతున్నట్టు యాక్ట్ చేస్తాడు. ఇక ఈ వీడియోను పోస్ట్ చేసిన సజ్జనార్ సదరు వ్యక్తి పైత్యానికి ఆగ్రహం వ్యక్తం చేశారు.వీడికి ఏమైనా పిచ్చా , వెర్రా?చెప్పు చెవి దగ్గర పెట్టుకుని స్నేహితుడితో మాట్లాడుతున్నట్టు సదరు యువకుడు వెళ్లి పోతుండడంతో బస్సులో ఉన్న ప్రయాణికులతో పాటు రోడ్డు మీద ఉన్న ప్రయాణికులు కూడా అతని వంకే చూస్తారు.

# విశాఖ ప్రయాణికులకు గుడ్ న్యూస్..




**హైదరాబాద్:** వేసవి సెలవుల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల సౌకర్యార్థం చర్లపల్లి, విశాఖపట్నం మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడపనున్నట్లు ప్రకటించింది.ఈ ప్రత్యేక రైలు వివరాలు ఇలా ఉన్నాయి:ట్రైన్ నెం. 07441 (చర్లపల్లి - విశాఖపట్నం): ఈ రైలు మే 17, 2025 శనివారం మధ్యాహ్నం 2గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి మరుసటి రోజు అంటే 18వ తేదీ ఆదివారం తెల్లవారుజామున 3గంటల 35 నిమిషాలకు విశాఖపట్నం చేరుకుంటుంది.ట్రైన్ నెం. 07442 (విశాఖపట్నం - చర్లపల్లి): తిరుగు ప్రయాణంలో ఈ రైలు మే 18,2025 ఆదివారం రోజున రాత్రి 11 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి 19వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల 40 నిమిషాలకు చర్లపల్లికి చేరుకుంటుంది.ఇక ఈ స్పెషల్ ట్రైన్స్ నల్లగొండ, మిరియాలగూడ,నడికుడి,గుంటూరు, విజయవాడ ,ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట,అన్నవరం, దువ్వాడ స్టేషన్లలో ఆగుతుందని రైల్వే అధికారులు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.ఈ ప్రత్యేక సర్వీసుల ద్వారా చర్లపల్లి మరియు విశాఖపట్నం మధ్య ప్రయాణించే వారికి మెరుగైన సౌకర్యం లభించనుంది.

## రైతుల అకౌంట్లలోకి త్వరలోనే ఆ డబ్బు..



**హైదరాబాద్:**ఆరుగాలం కష్టించి పంటలు పండించిన రైతన్నలకు అకాల వర్షాలు తీవ్ర నష్టం చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాల కారణంగా కూడా చాలామంది రైతన్నలు పంట నష్టపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని దీనంగా ఎదురు చూస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసి కూడా రైతులు పడరాని పాట్లు పడుతున్నారు.కీలక ప్రకటన చేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రైతులకు ఊరట కలిగించే కీలక విషయాన్ని వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.. అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో ముఖ్యంగా వరి, మొక్కజొన్న సాగు చేసిన రైతులు అకాల వర్షాల కారణంగా పంట నష్టంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, వారికి సత్వరమే పరిహారం అందేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పంట నష్ట పరిహారాన్ని అంచనా వేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లుగా ఆయన పేర్కొన్నారు.రైతుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందితెలంగాణ ప్రభుత్వం రైతుల పట్ల చాలా సానుకూలంగా ఉంటుందని, ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించేందుకు సిద్ధంగా ఉందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. గతంలో కూడా అకాల వర్షాలతో పంట నష్టం జరిగినప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం అందించిందని గుర్తు చేశారు.ఎకరానికి రూ. 10000 చొప్పున నష్టపరిహారం ఇచ్చినట్టుగా పేర్కొన్న ఆయన ఈ సంవత్సరం కూడా అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని తెలిపారు. అయితే పంట నష్టపోయిన రైతులకు పరిహారం విషయంలో మంత్రులు ప్రకటనలు చేస్తున్నారు. కానీ ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి ప్రకటన రాలేదు. అకాల వర్షాలతో ఇటీవల పంట నష్టపోయిన రైతన్నలు పరిహారం కోసం, ప్రభుత్వ ప్రకటన కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.

## టీటీడీకి భారీ విరాళం ఇచ్చిన ఎన్ఆర్ఐ..



**తిరుమల:**అమెరికాలోని బోస్టన్‌కు చెందిన ఎన్నారై భాగవతుల ఆనంద్ మోహన్, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ట్రస్టులకు భారీ విరాళాలు అందజేశారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుని తిరుమలలోని క్యాంపు కార్యాలయంలో కలిసి విరాళాల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఆయన సేవా మనోభావాన్ని కొనియాడారు. తిరుమల శ్రీవారి సేవలో భాగంగా ఎన్నారైలు ఇటువంటి విరాళాలు ఇవ్వడం పట్ల దేవస్థానం కృతజ్ఞతలు తెలిపింది.ఆనంద్ మోహన్ రూ.1,40,05,696 విలువైన విరాళాలను పలు ట్రస్టులకు పంపిణీ చేశారు. వాటిలో..మరోవైపు తిరుమలలో దర్శనాలకు సంబంధించి టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. మే 15వ తేదీ నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల లేఖలకు మాత్రమే తాత్కాలికంగా తిరిగి అనుమతిని ఇవ్వనున్నట్టు టీటీడీ ప్రకటించింది.నూతన మార్గదర్శకాలు..సిఫార్సు లేఖలు తప్పనిసరిగా ప్రామాణిక లెటర్‌హెడ్ పై ఉండాలి.సంబంధిత అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండాలి.ఈ నిబంధనలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజాప్రతినిధులకు మాత్రమే వర్తించనుంది.ఇతర రాష్ట్రాల నాయకులు, ప్రముఖుల లేఖలు పరిగణనలోకి తీసుకోబడవు.

## పర్వతాలెక్కి తిరిగిరాని లోకాలకు భారతీయ ఇంజినీర్



**అమెరికా:**అమెరికాలోని వాషింగ్టన్ రాష్ట్రంలో ఒక హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. నార్త్ క్యాస్కేడ్స్ పర్వత శ్రేణిలో సాహస యాత్రకు వెళ్లిన నలుగురు సభ్యుల బృందం ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో భారత సంతతికి చెందిన 48 ఏళ్ల విష్ణు ఇరిగిరెడ్డితో పాటు మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, ప్రాణాలతో బయటపడిన మరొక యువకుడి పరిస్థితి కూడా విషమంగా ఉంది. ఈ వార్త సియాటెల్‌లోని భారతీయ సమాజంలో తీవ్ర విషాదాన్ని నింపింది.సియాటెల్‌కు చెందిన విష్ణు ఇరిగిరెడ్డి అక్కడి ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ 'ఫ్లూక్ కార్పొరేషన్'లో ఇంజినీరింగ్ విభాగానికి ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఆయన తన ముగ్గురు స్నేహితులు టిమ్ న్గుయెన్ (63), ఒలెక్సాండర్ మార్టినెంకో (36), ఆంటన్ త్సేలిక్‌లతో (38) కలిసి నార్త్ ఎర్లీ వింటర్స్ స్పైర్స్ ప్రాంతంలో పర్వతారోహణకు వెళ్లారు. వారు పైకి ఎక్కుతుండగా వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. తుఫాను వస్తుందని గ్రహించిన వారు వెంటనే వెనక్కి తగ్గాలని నిర్ణయించుకున్నారు. కానీ విధి మరోలా తలచింది. వారు కిందకు దిగుతున్న సమయంలో వారి సేఫ్టీ త్రెడ్ (యాంకర్ పాయింట్) ఒక్కసారిగా తెగిపోవడంతో దాదాపు 200 అడుగుల లోతులో పడిపోయారు.ఈ ప్రమాదంలో త్సేలిఖ్ అనే యువకుడు ప్రాణాలతో బయటపడ్డాడు. తీవ్ర గాయాలపాలైనప్పటికీ, అతడు సుమారు 64 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి అధికారులకు ప్రమాదం గురించి తెలియజేశాడు. వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు హెలికాప్టర్ల సహాయంతో మృతదేహాలను వెలికి తీశాయి. గాయపడిన త్సేలిఖ్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిసున్నారు. అతనికి అంతర్గత రక్తస్రావం, మెదడుకు గాయాలైనట్లు వైద్యులు తెలిపారు.భారత్‌కు చెందిన విష్ణు ఇరిగిరెడ్డి సియాటెల్‌లో స్థిరపడ్డారు. ఆయన గ్రేటర్ సియాటెల్‌లో ఒక పేరుగాంచిన టెక్ నిపుణుడిగా గుర్తింపు పొందారు. అంతేకాకుండా స్థానికంగా జరిగే అనేక కార్యక్రమాల్లో ఆయన చురుకుగా పాల్గొనేవారు. ఆయన మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విష్ణు పనిచేస్తున్న ఫ్లూక్ కార్పొరేషన్ కూడా ఆయన మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఆయన ఒక గొప్ప టీమ్ లీడర్ అని, ఆయన మరణం సంస్థకు తీరని లోటని పేర్కొంది.

## చదువురాని వారే టార్గెట్.. నకిలీ వీసాలతో విదేశాలకు



**హైదరాబాద్, మే 15:** చదవులేని వారిని టార్గెట్ చేసుకుని.. వారికి విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మబలుకుతారు. వారి దగ్గర నుంచి లక్షలు వసూలు చేస్తారు. నకిలీ వీసాలు సృష్టించి విదేశాలకు పంపేందుకు ప్రయత్నిస్తుంటారు. అయితే వీరి ఆగడాలకు చెక్ పెట్టారు పోలీసులు. శంషాబాద్‌లో నకిలీ వీసాల ముఠాను ఎయిర్‌పోర్టు, ఎస్వోటీ పోలీసులు అరెస్ట్ చేశారు. చదువులేని వారిని విదేశాలకు పంపుతున్న గ్యాంగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నకిలీ వీసాలతో ఇద్దరు కార్మికులు విదేశాలకు వెళ్లేందుకు సిద్ధం కావడంతో పోలీసులు పక్కా సమాచారంతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు.అలాగే నకిలీ వీసాలు తయారు చేస్తున్న ఇద్దరు సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 14 నకిలీ వీసాలను సీజ్ చేశారు. నకిలీ వీసా ముఠాలతో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. గతంలో కూడా వీళ్లు చాలా మందిని తెలంగాణ నుంచి నకిలీ వీసాలతో విదేశాలకు పంపేందుకు ప్రయత్నాలు చేశారు. ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి ఒక్కొక్కరి వద్ద నుంచి లక్షలు వసూలు చేసి వాళ్లను విదేశాల్లో ఉద్యోగాల పేరుతో నకిలీ వీసాలతో దేశం దాటించాలని ప్రయత్నం చేశారు. దీనిపై ఎయిర్‌పోర్టు పోలీసులకు, ఎస్వోటీ పోలీసులకు సమాచారం రావడంతో వెంటనే వారిని అదుపులోకి తీసుకున్నారు. గతంలో ఎవరెవరిని ఈ విధంగా పంపించారనే అంశంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సరస్వతీ పుష్కరాలకు ప్రత్యేక బస్సులు



**భూపాలపల్లి:**సరస్వతి నది పుష్కరాలు ప్రారంభమయ్యాయి. తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో మొదలైన ఈ పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. ఈ నెల 26వ తేదీ వరకు ఈ పుష్కరాలు కొనసాగనున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల కోసం ఏపీ, తెలంగాణ ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసాయి. ప్యాకేజీలు ప్రకటించాయి.తెలంగాణలో సరస్వతీ పుష్కరాలు ప్రారంభమయ్యాయి. మే15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు పన్నెండు రోజుల పాటు ఈ పుష్కరాలు జరుగనున్నాయి. రోజుకూ 40 నుంచి 50 వేల మంది భక్తులు పుష్కరాలకు వస్తారని అంచనా వేశారు. పుష్కరాల కోసం రూ. 35 కోట్లతో రేవంత్ ప్రభుత్వం ఏర్పాట్లను చేపట్టింది. తెలంగాణ ఆర్టీసీ 33 జిల్లాల నుంచి 220 ప్రత్యేక బస్సులను నడుపనుంది. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి పుష్కరాలకు లక్షల సంఖ్యలో భక్తులు తరలి రానున్నారు. అదే విధంగా ఏపీఎస్ఆర్టీసీ సైతం ఈ పుష్కరాల కోసం ప్రత్యేక బస్సులను ప్రకటించింది. ప్యాకేజీలను ఖరారు చేసింది. కాళేశ్వరం, త్రివేణి సంగమ యాత్రకు విజయవాడ నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. కాగా, సూపర్ లగ్జరీ బస్సుల్లో రూ.1999, ఇంద్ర ఏసీ బస్సులో రూ.2599 టికెట్ ధరగా నిర్ణయించారు. ఇవి బస్సు ఛార్జీలు మాత్రమేనని, భోజనం, ఇతర వసతులు భక్తులే చూసుకోవాలన్నారు. భక్తులు తమ సీట్లను ఆన్‌లైన్‌లో (%ఖజూంతీఎశీఅశ్రీఱఅవ.ఱఅ%), సమీప బస్‌స్టేషన్‌లో ఆర్టీసీ అధీకృత టికెట్ బుకింగ్ ఏజెంట్ల వద్ద బుక్ చేసుకోవచ్చు. ఈ బస్సులు 16న రాత్రి 10 గంటలకు పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో బయలుదేరి ఖమ్మం, వరంగల్, భూపాలపల్లి మీదుగా మరుసటి రోజు ఉదయం 5 గంటలకు కాళేశ్వరం చేరుకుంటాయి.భక్తులు పుష్కర స్నానం చేశాక, ముక్తేశ్వర స్వామి దర్శనం అనంతరం ధర్మపురిలోని లక్ష్మీనర సింహస్వామి, కొండగట్టు ఆంజనేయస్వామి, వేములవాడ రాజన్న ఆలయాలను దర్శించుకొని రాత్రి అక్కడే బస చేయాలి. మూడో రోజు ఉదయం వరంగల్‌లోని భద్రకాళి దేవాలయం, వేయి స్తంభాల గుడి, రామప్ప ఆలయ సందర్శన తర్వాత నాలుగో రోజు ఉదయం విజయవాడకు చేరు కుంటాయి. వివరాలకు 80742 98487, 93903 98475 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## బంగారం ప్రియులకు పండుగలాంటి వార్త భారీగా బంగారం ధరల పతనం



**హైదరాబాద్:**బంగారం ప్రియులకు పండగలాంటి వార్త. బంగారం కొనుగోలు చేయాలనుకునేవారు విపరీతంగా పెరిగిన బంగారం ధరలతో బంగారం షాపుల వంక చూడడమే మానేశారు. అయితే ప్రస్తుతం మళ్ళీ తగ్గుతున్న ధరలతో బంగారం కొనుగోలు పైన ఆసక్తి చూపిస్తున్నారు. దేశంలో నేడు బంగారం, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి.భారీగా తగ్గుతున్న బంగారం, వెండి ధరలునిన్న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 96 వేల 60 రూపాయలు ఉండగా, మే 15 నేటికి 2130 రూపాయలు తగ్గి 93,930 రూపాయలకు చేరింది. ఇక వెండి ధర మే 14న కిలో 99 వేల 100 రూపాయలు ఉండగా, మే 15 నాటికి 2320 రూపాయలు తగ్గి 96 వేల 780 రూపాయలకు చేరింది.ఇక ప్రస్తుతం భారతదేశంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 86 వేల 100 రూపాయలుగా ఉంది. నిన్నటి కంటే 1950 రూపాయల మేర ధర తగ్గింది. ఇటు 24 క్యారెట్ల బంగారం ధర 2130 రూపాయలు తగ్గి 93,930 రూపాయలకు చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 86 వేల 250 రూపాయలుగా ఉంది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 94,080 రూపాయలుగా ఉంది.ముంబై, తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలిలాదేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 86, 100 రూపాయలు గానూ, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 93,930 రూపాయలు గాను ప్రస్తుతం అమ్ముడవుతోంది. ఇక తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 86 వేల వంద రూపాయలు గానూ, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 93,930 రూపాయలు గాను ప్రస్తుతం కొనసాగుతుంది.ఇక మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో కూడా బంగారం ధరలు తగ్గుతున్నాయి బుధవారం అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 3232 డాలర్లు ఉండగా నేడు 82 డాలర్లు తగ్గి 3150 కి చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్ తో పాటు దేశీయ మార్కెట్లలో కూడా బంగారం ధర తగ్గదల బంగారం ప్రియులకు కాస్త రిలీఫ్ అని చెప్పాలి.

## దండి కొడుతున్న వానలు ఏపీలో ఈ జిల్లాలకు తీవ్ర హెచ్చరిక



**అమరావతి :**ఏపీ జిల్లాల్లో భిన్నమైన వాతావరణం నెలకొంది. ఓవైపు ఎండలు.. మరోవైపు వానలు దంచికొడు తున్నాయి. కోస్తా.. సీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు ప్రాంతాల్లో ఎండ తీవ్రత కొనసాగుతండగా .. మరి కొన్ని ఏరియాల్లో వర్షాలు కొనసాగుతున్నాయి. కాగా, వాతావరణ శాఖ కీలక హెచ్చరిక చేసింది. అటు అండమాన్ ను తాకిన నైరుతి రుతుపవనాలు ఈ నెల 27న కేరళను తాక నున్నాయి. జూన్ 10 నుంచి తెలుగు రాష్ట్రాల్లోకి ప్రవేశించే అవకాశం ఉంది.ఏపీలోని పలు జిల్లాల్లో రానున్న నాలుగు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. కోస్తా జిల్లాల్లో ఎండలతో పాటుగా వర్షాలు కురుస్తున్నాయి. అనేక జిల్లాల్లో ఈదురు గాలులతో వర్షాలు రావటంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో భారీ వర్షాలకు పంటలు నీట మునిగాయి. ఎగువ ప్రాంతాల నుంచి వాగు ఉధృతి పెరగడంతో ఒక్కసారిగా ఇళ్లల్లోకి నీరు చేరింది. కక్కలపల్లి మండలం ప్రజాశక్తి నగర్, రాప్తాడు మండలం కందుకూరు సమీపంలో ఉన్న సీపీఐ కాలనీలో నీరు పెద్ద ఎత్తున వచ్చి చేరింది. ఇంటి నుంచి బయటకు రాలేక కాలనీ ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. వేసుకునే దుస్తుల నుంచి తినే ధాన్యం వరకు తడిసిపోయాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నీటి ఉధృతి అధికమవుతుండటంతో ఇళ్లల్లో ఎవరు ఉండకూడదని హెచ్చరికలు జారీ చేశారు. నీటి ప్రవాహం తగ్గించేందుకు చర్యలు చేపట్టారు. శ్రీ సత్యసాయి జిల్లా తలుపుల మండలం సిద్దగూరిపల్లిలో వర్షం బీభత్సం సృష్టించింది. సిద్దగూరిపల్లిలోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో స్థానికులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో కదిరి- పులివెందుల ప్రధాన రహదారిపై రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో బుధవారం రాత్రి ఈదురుగాలితో కూడిన భారీ వర్షం కురిసింది. పిడుగులు పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో విపత్తుల నిర్వహణ సంస్థ ముందస్తు హెచ్చరికలను ప్రజలకు పంపుతోంది.

# తిరుమలలో మళ్లీ మొదలు భక్తులకు ఇక



**తిరుమల:** టీటీడీ మరో అరుదైన అవకాశం కల్పించింది. ప్రస్తుతం వేసవి సెలవుల్లోనూ తిరుమల లో రద్దీ సాధారణంగా ఉంది. రద్దీ కారణంగా జూలై 15 వరకు నిలుపుదల చేసిన వీఐపీ సిఫారసు లేఖలను .. ఇప్పుడు రద్దీ తగ్గటంతో తిరిగి పునరుద్దరించారు. నేటి నుంచి సిఫారసు లేఖలను టీటీడీ అనుమతిస్తోంది. రేపు (శుక్రవారం) నుంచి బ్రేక్ దర్శనాలు కేటాయించనున్నారు. కాగా, ఇదే సమయంలో టీటీడీ యువత కోసం మరో నిర్ణయం అమలు చేస్తోంది. టీటీడీ నిర్దేశించిన విధంగా చేస్తే.. కుటుంబం మొత్తానికి వీఐపీ బ్రేక్ దర్శనం కేటాయించనున్నారు.

లేఖల పునరుద్ధరణతిరుమలలో వేసవి రద్దీ ఎక్కువగా ఉంటుందని టీటీడీ అంచనా వేసింది. ఫలితంగా జూలై 15 వరకు బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది. సిఫారసు లేఖలను నిలుపుదల చేసింది. ప్రోటోకాల్ పరిధి లో ఉన్న వారికి మాత్రమే అవకాశం కల్పించింది. అయితే, టీటీడీ అంచనా వేసిన విధంగా వేసవి రద్దీ ఈ సారి కనిపించటం లేదు. దీంతో.. తాత్కాలికంగా తిరిగి సిఫారసు లేఖలను పునరుద్దరిస్తూ టీటీడీ నిర్ణయించింది. నేటి నుంచి తిరిగి సిఫారసు లేఖలను స్వీకరిస్తున్నారు. రేపటి నుంచి అవ కాశం మేర బ్రేక్ దర్శనాలు కల్పిస్తామని టీటీడీ వెల్లడించింది. ఇది తాత్కాలిక నిర్ణయంగా పేర్కొంది. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇచ్చేలా నిర్ణయాలు ఉంటాయని టీటీడీ వెల్లడించింది.రామకోటి తరహాలో గోవింద కోటిని ఎవరైతే రాస్తారో వారికి, వారి కుటుంబసభ్యులకు వీఐపీ దర్శనాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం కల్పిస్తోంది. ఈ కార్యక్రమాన్ని రెండేళ్ల క్రితమే ప్రవేశపెట్టినా, ఇప్పటివరకూ పెద్దగా ప్రచారంలో లేదు. 25 ఏళ్లు, లేదా అంతకంటే తక్కువ వయసున్న వారు ఈ గోవింద కోటి రాసేందుకు అర్హులు. వారు 10,01,115 సార్లు గోవింద కోటి రాస్తే వారితో పాటు కుటుంబ సభ్యులందరికీ వీఐపీ బ్రేక్?దర్శనం చేసుకోవచ్చు. ఈ పుస్తకాలు ఎక్కడపడితే అక్కడ దొరకవు. కేవలం టీటీడీ సమాచార కేంద్రాలు, పుస్తక విక్రయ కేంద్రాలు, ఆన్?లైన్?లోనే గోవింద కోటి నామాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఈ పుస్తకం ఒక్కోటి 200 పేజీలు ఉంటాయి. ఇందులో 39,600 నామాలు రాసుకో వచ్చు .కుటుంబం మొత్తానికి బ్రేక్ఇలా 10,01,116 గోవిందకోటి నామాలు పూర్తి చేయడానికి దాదాపు 26 పుస్తకాలు అవసరం అవుతాయి. కోటి నామాల పుస్తకాలను రాయడానికి కనీసం మూడేళ్ల సమయం పడుతుందని టీటీడీ అంచనా వేసింది. ఈ గోవిందకోటి నామాలను రాయడం పూర్తి చేసిన వారు వాటిని తిరుమలలోని టీటీడీ పేష్కార్?కార్యాలయంలో అందిస్తే, వారికి మరుసటి రోజు వీఐపీ బ్రేక్?దర్శనం కల్పిస్తామని పేష్కార్? రామకృష్ణ తెలిపారు. యువతలో ఆధ్యాత్మి కం పెంచడానికి, అలాగే సనాతన ధర్మంపై ఆసక్తిని కల్పిం చడా నికి టీటీడీ కొత్త ఆలోచన చేసింది. మొదటిసారిగా గోవిందకోటి నామాల పుస్తకాన్ని కర్ణాటకకు చెందిన కీర్తన గతేడాది ఏప్రిల్?లో పూర్తి చేశారు. బెంగళూరులో ఇంటర్?పూర్తి చేసిన ఆమె 10,01,116 సార్లు గోవింద నామం రాసి టీటీడీకి సమర్పి ంచారు.

# ఉచిత బస్సు... అచ్చన్న కూడా ప్రకటించేశారు



**కర్ణాటక:**ఉచిత బస్సు మహిళలకు అన్నది తెలుగుదేశం కూటమి ఎన్నికల్లో ఇచ్చిన ఒక అందమైన హామీ. అది కర్ణాటకలో సక్సెస్ అయిన పవర్ ఫుల్ హామీ దాంతో తెలంగాణాలోనూ కాంగ్రెస్ అచ్చెం అలాగే వాడేసింది. అక్కడా సూపర్ సక్సెస్ అయింది. దాంతో ఏపీలో ఎన్నికల వేళ టీడీపీ మేనిఫేస్టోలో పెట్టింది. అది కాస్తా జనాలకు వీర లెవెల్ లో రీచ్ అయి బంపర్ సక్సెస్ అయింది.ఇలా హామీ అయితే సక్సెస్ అయింది అమలులో మాత్రం ఒక ఏడాది కాలం లేటు ఉచిత బస్సు అన్నట్లుగా ఏపీలో సీన్ ఉంది. ఉచిత బస్సు కర్ణాటకలో తెలంగాణాలో వెంటనే స్టార్ట్ అయి సూపర్ ఫాస్ట్ గా రోడ్ల మీద పరుగులు తీసింది. అయితే ఏపీలో మాత్రం అది ఇంకా ఔటర్ దగ్గరే ఆగిపోతోంది.దానికి కారణాలు ఉన్నాయి. కర్ణాటక తెలంగాణాలలో రాష్ట్రమంతటా ఉచిత బస్సు సదుపాయం మహిళలకు కల్పించారు. దాంతో ఖజానాకు తడిసి మోపెడుగా భారం అయింది. ఏపీలో చూస్తే ఈ రెండు రాష్ట్రాలలో అధ్యయనం చేశారు. ఆ మీదట తాపీగా అమలు చేయాలని చూశారు. ఇక రాష్ట్రమంతటా కాదు, జిల్లాలకే అని ఒక షరతు పెట్టినట్లుగా ప్రచారంలో ఉంది. ఆ జిల్లాలలో కూడా కొత్తగా కొన్ని బస్సులు కొని వాటిలోనే ఉచిత సర్వీస్ అమలు చేయాలని చూస్తున్నారు. దాంతో ఇది చాలా ఆలస్యం అవుతోంది. ఎంత కాదనుకున్నా ఉచిత బస్సు ఏపీలో కూడా వందల కోట్ల రూపాయలలోనే భారం అయ్యేలా ఉంది. దానికి అదనపు బస్సులు అదనపు సిబ్బంది ఉండాలి. అందుకే ఈ పథకం రోడ్డు ఎక్కడానికి చాలా కష్టం అవుతోంది.

ఇక ఉచిత బస్సు పథకం రేపో మాపో అంటూ గత ఏడాదిగా స్టేట్మెంట్ ఇవ్వని కూటమి మంత్రి లేడనే చెప్పాలి. సంబంధిత రవాణా శాఖ మంత్రితో పాటు అంతా వచ్చే నెల నుంచే ఉచిత బస్సు పథకం అమలు అని ప్రకటనలు ఇచ్చుకుంటూ పోయారు. తీరా చూస్తే అవి వర్కౌట్ కాలేదు. దాంతో జనాలలో మొదట్లో ఉన్న ఆసక్తి కస్తా ఆ తర్వాత లేకుండా పోయింది.ఇక ఉగాది నుంచి ఉచిత బస్సు పథకం అని కూడా ఒక స్టేట్మెంట్ వచ్చింది. ఆ తరువాత నుంచి ఎవరూ ఆ వైపుగా ఆలోచించడం లేదు. దాదాపుగా ఈ పథకం గురించి ఇచ్చారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఎస్సీ/ఎస్టీ లను అవమాన పరుస్తున్న కాంగ్రెస్ పార్టీ

**వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఎస్సి మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్**





**వర్ధన్నపేట ప్రతినిధి :ఏప్రిల్ 15** అందాల పోటీల్లో పాల్గొంటున్న వారి పర్యటన కోసం పేద ప్రజల పొట్టకూడుతూ..చిరు వ్యాపార సముదాయాలను కలచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని,మిస్ వరల్డ్ పోటీలో పాల్గొంటున్న వారి కాళ్ళను దళితులైన ఎస్సీ /ఎస్టీ వారిచే వారి కడిగించడం కాంగ్రెస్ పార్టీ సిగ్గుమాలిన చర్య..దళితుల ఓట్లతో గద్దెనెక్కి ఇప్పుడు అదే ఎస్సీ/ ఎస్టీ వారిని అవమానించడం బాధాకరమని బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా పక్షాన కొండేటి శ్రీధర్ అన్నారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కొండేటి అనిత, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, సీనియర్ నాయకులు భూక్యా నాయక్, గిరిప్రసాద్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా అవకాశం ఇస్తే తేనెపల్లి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తాను:గట్టుపల్లి రవీందర్ రెడ్డి



**గుర్రంపోడు:మే 15**

:గుర్రంపోడు మండలంలోని తేనెపల్లి గ్రామ సర్పంచ్ గా ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గట్టుపల్లి రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సర్పంచ్ గా తనకు ఒక్కసారి తేనెపల్లి ప్రజలు అవకాశం ఇస్తే నిస్వార్థంగా గ్రామానికి సేవ చేస్తానని అన్నారు.మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ల సహకారంతో గ్రామానికి అధిక నిధులు సమకూరుస్తానని తెలిపారు.తనకు ఎలాంటి పదవి లేకపోయినా గతంలో తేనెపల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించానని పేద ప్రజలకు ఆర్థిక సహాయాలు చేశానని తెలిపారు.ఒక్క సారి తనను సర్పంచ్ గా గెలిపిస్తే ఐదు సంవత్సరాల కాల పరిమితిలో 30 సంవత్సరాల అభివృద్ధిని తేనెపల్లిలో చేసి చూపిస్తానని అన్నారు. సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామానికి ప్రభుత్వం నుండి మంజూరైన నిధులను ఎలా ఖర్చు చేశానో వార్డు సభ్యుల సమక్ష ంలో అందరికీ తెలియజేస్తా నని ఒకసారి తనకు అవకాశం ఇచ్చిన తర్వాత తేనెపల్లి గ్రామంలోని బీసీ సోదరులు,ఎస్సీ సోదరులు,ఎస్టీ సోదరులు

అందరూ సర్పంచ్ గా గెలిచే విధంగా సహకరిస్తానని అన్నారు. తేనెపల్లి గ్రామంలో ఉన్న ఎల్లమ్మ తల్లి గుడికి ప్రహరీ గోడ నిర్మిస్తా నని,గ్రామంలోని ముత్యాలమ్మ గుడిని నిర్మిస్తానని, పెద్దమ్మ తల్లి గుడిని పునర్నిర్మాణం చేయి స్తానని, ప్రజల సహకారంతో మరియు తన సొంత నిధులతో తేనెపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతి ష్ఠ మహోత్సవం జరిపిస్తానని, పిడబ్ల్యుడి రోడ్డు నుండి తేనెపల్లి గ్రామం వరకు ఉన్న బీటీ రోడ్డు కు మరమ్మతులు చేయిస్తానని, తేనెపల్లి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని తెలియజేశారు.

## వివాహ నిశ్చితార్థ వేడుకకు హాజరైన గుర్రంపోడు కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి



**గుర్రంపోడు :మే 15,**:గుర్రంపోడు మండలం పిట్టలగూడెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు పోలే వెంకన్న – ఏసమ్మ ల కుమారుడు పోలే ప్రసాద్ వివాహ నిశ్చితార్థ వేడుక గురువారం కొప్పోలు క్రాంతి ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఈ వివాహ నిశ్చితార్థ వేడుకకు గుర్రంపోడు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి నియోజకవర్గ విస్తృత సమావేశం



**వర్ధన్నపేట ప్రతినిధి :మే 15** వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జి చాడ మరియా (సురేఖ) ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఏపీ సీఎం టిడిపి జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ, టిడిపి పోలీటబ్యూరో సభ్యులు, బక్కిని నరసింహులు, అరవింద్ కుమార్, టీటీడీ బోర్డు సభ్యులు, నన్నూరి నర్సిరెడ్డిల ఆదేశాల మేరకు బారతీయ కళామంధీర్ లో వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జి,చాడ మరియా (సురేఖ ) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి కార్యకర్తలకు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమానికి . ముఖ్య అతిధులు నియోజకవర్గ పరిశీలకులు నాగవెల్లి సురేష్ ,జి ఎల్ శ్రీధర్ , నల్లకుంట రవికుమార్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా 5 మండలాల కమిటీలతో పాటు గ్రామ డివిజన్ కమిటీలు నియామకం జరిగినట్లు నియోజకవర్గ ఇన్చార్జి చాడమరియ సురేఖ అన్నారు . సమావేశంలో అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి,ఉపా ధ్యక్షులు, కార్యదర్శులు,అన్ని గ్రామ ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాలు ఆవిష్కరించిన మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్యామ్ రావు

**ప్రతి ఒక్కరూ మహా నీయుల అడుగుజాడల్లో నడవాలి**

**రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురే శ్యామ్ రావు**

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా : మే 15,**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కన్నేపల్లి ఎక్స్ రోడ్ వద్ద సమాజిక సమానత్వానికి, మహిళా విద్యకు శ్రామిక హక్కులకు బలంగా నిలిచిన మహాత్మ జ్యోతిబా పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు

లెండుగురే శ్యామ్ రావు, ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్ రావు, ఉపాధ్యక్షుడు నాందేవు, జిల్లా ప్రధాన కార్యదర్శి నికోడే గంగారాం హాజరై మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు లెండుగురే శ్యామ్ రావు మాట్లాడుతూ...మాలి కులస్తులు ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా వెనుకబడి ఉన్నామని గత 40 సంవత్సరాలుగా ఎస్టీ హోదా కోసం





పోరాటాలు చేస్తున్నామని కానీ రాజకీయ నాయకులు కేవలం వాళ్ళు ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారని అన్నారు.ఎన్నికలు రాగానే రాజకీయ పార్టీల నాయకులు మాలి కులస్తుల వద్దకు వచ్చి గెలిపిస్తే ఖచ్చితంగా ఎస్టి హోదా కల్పిస్తామని చెప్పి, మాయమాటలు చెబుతూ మాలి కులస్తులను మోసం చేస్తున్నారని రాష్ట్ర అధ్యక్షుడు మండిపడ్డారు.రానున్న రోజుల్లో మాలి కులాస్తులకు ఎస్టీ హోదా కల్పించి న్యాయం చేయకపోతే రాజకీయ నాయకులకు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.గత ప్రభుత్వం 2016లో ఎస్సీ హోదా కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ ఎమ్మెల్యేలు బిజెపి పార్టీ ఎంపీలు ఏ ఒక్కరు కూడా మాట్లాడం లేదని ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా నగోసే విశ్వనాథ్,జ్యోతిరావు పూలే, మందాడే కల్పన, సావిత్రి బాయ్ పూలే వేశాధారణ లో అచ్చం ప్రతిరూపాలుగా నిలిచి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో మాలి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్లె శ్రీనివాస్, సంఘం చింతలమానేపల్లి మండల అధ్యక్షుడు నికోడే బాపురావు, కన్నె పెల్లి మాజీ సర్పంచ్ రమేష్,మాజీ ఎంపిటిసి మోతీరావు, యువ నాయకులు మోర్లే పాండురంగ్,సంఘం నాయకులు, జిల్లాల నాయకులు ,మహిళలు, యువకులు సైతం బారి సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**







**పెంచికల్ పేట్ :మే 15,**

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన చట్టం లో భాగంగా పైలట్ మండలం గా ఎంపిక చేసిన జిల్లాలోని పెంచికల్ పేట మండలంలో ఈ నెల 16వ తేదీన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని పెంచికల్ పేట మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాట్లను జిల్లా ఎస్.పి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి సందర్శించి అనంతరం అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పర్యటన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు తమ కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా ఎస్.పి. ఆధ్వర్యంలో బందోబస్తు, రూట్ ప్లానింగ్, ఎస్కార్ట్, భద్రత సంబంధిత అంశాలు, గౌరవ వందనం, శాంతిభద్రతలు, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని, జిల్లా రవాణా శాఖ అధికారి సమన్వయంతో అవసరమైన వాహనాలను సమకూర్చాలని, రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో హెలిపాడ్ పర్యవేక్షించాలని, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమన్వయం, ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ పనులు పరిశీలించాలని తెలిపారు. ఆప్కారి శాఖ ఆధ్వర్యంలో హెలికాప్టర్ పైలెట్లకు వసతి, భోజన సౌకర్యం, మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో త్రాగునీరు, రోడ్లు భవనాల శాఖ, పెంచికల్ పేట, కాగజ్ నగర్ తహసిల్దార్ ల సమన్వయంతో స్టేజ్ ఏర్పాట్లు, పెంచికల్ పేట, సిర్పూర్ టి, బెజ్జూర్ తహసిల్దార్ లో సమన్వయంతో ప్రముఖులకు భోజనం, అల్పాహార ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కాగజ్ నగర్ సబ్ కలెక్టర్, పెంచికల్ పేట తహసిల్దార్ సమన్వయంతో ప్రోటోకాల్ ప్రక్రియ పర్యవేక్షించాలని, పెంచికల్ పేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తాసిల్దార్ అధికారులకు భోజన ఏర్పాట్లు, ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఆహార నాణ్యత పరిశీలించాలని, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంబులెన్స్, వైద్యులు, మెడికల్ కిట్స్, అవసరమైన రక్త నిల్వలు ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో హెలిపాడ్, బహిరంగ సభ ప్రాంతాలలో అగ్ని నిరోధకాలు సిద్ధంగా ఉంచాలని, జిల్లా వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ సమన్వయంతో కుర్చీలు, సమీకరణ ఏర్పాట్లు చూడాలని, జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో వేదిక అలంకరణ, జిల్లా పౌర సంబంధాల శాఖ, రోడ్లు భవనాల శాఖ సమన్వయంతో సౌండ్ సిస్టం పర్యవేక్షణ, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా, జిల్లా పంచాయతీ శాఖ, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో పారిశుధ్య నిర్వహణ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కార్యక్రమ ఏర్పాట్లపై కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ బాధ్యతగా వ్యవహరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేద సమాజం సంస్కృత ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,మే 15,**:మే నెల 15వ తేదీ 2025 వ సంవత్సరం గురువారం వేద సమాజం సంస్కృత ఉన్నత పాఠశాల సాలూరు పట్టణం లో 2003-2004 10వ తరగతి అభ్యసించిన విద్యార్థుల ఆత్మీయ సమావేశం అద్భుతంగా జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వివిధ రంగాలలో స్థిరపడి తమ పిల్లలు కూడా స్కూల్ కి వెళ్తున్న సమయంలో సుమారు 35 నుండి 37 ఏళ్ల వయస్సు మధ్యలో ఉన్న యువత చిన్న పిల్లలగా మారిపోయి, వయస్సు అనేది శరీరానికే గాని మనసుకు కాదు అని గుర్తు చేశారు. ఓ మధుర అనుభూతిగా,జ్ఞాపకంగా ఫోటోలు సెల్ఫీలు వీడియోలు తీసుకొని వాటిని భద్రపరుచుకున్నారు.

## జన్మదినం సందర్భంగా వృద్ధ ఆశ్రమంలో బియ్యం పంపిణీ




**కల్వకుర్తి: మే15, :** కల్వకుర్తి సబ్ ఇన్స్పెక్టర్ మాధవ రెడ్డి జన్మదినం సందర్భంగా తిలక్ నగర్ కాలనీ కి చెందిన యువకులు పట్టణంలోని వృద్ధ ఆశ్రమంలో బియ్యం,పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.అంతకుముందు ఎస్సై మాధవ రెడ్డి తో ఆశ్రమంలో కేక్ కట్ చేపించి,శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మాధవ రెడ్డి తో వృద్ధులకు 50 కేజీల బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో రవి యాదవ్,కరుణాకర్ రెడ్డి,రాంరెడ్డి,భరత్ గౌడ్,శ్రీను,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సీనియర్ పాత్రికేయులు రావుల వెంకటనారాయణ గౌడ్ జన్మదిన వేడుకలు



**గుర్రంపోడు: మే 15**

:గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు రావుల వెంకటనారాయణ గౌడ్ 50వ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలోని పాత్రికేయుల గుర్రంపోడు మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రావుల వెంకటనారాయణ గౌడ్ ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త నాగరాజు, ఎడవెల్లి రమేష్, శివారెడ్డి, పోలేపల్లి శేఖర్, ఐతరాజు నాగరాజు, ముష్టిపల్లి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రేకుల తడకల్లో బతికే పేదల స్థానం ఎక్కడ

**బాధితులు మొహర్లే ఆయాజీ ఆవేదన వ్యక్తం చేశారు**



**ఆసిఫాబాద్: మే15,**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయంటూ ఇప్పటికే వాంకిడి మండలం సరండి గ్రామానికి చెందిన లక్ష్మణ్, దేవాజి తెలిపిన విషయం తెలిసిందే.కాగ అర్హులైన పేదలకు అన్యాయం జరిగిందని రోజు రోజుకు బాధిత పేదలు మీడియా కి తమ గోడును విన్నవిస్తున్నారు.గ్రామానికి చెందిన మరో బాధితుడు అయిన మొహర్లే అయాజి మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను కమిటీలు ఆస్తిపాస్తులు,వ్యవసాయ భూమిలు కలిగిన ఉన్న వారికే కేటాయించారని, నిజంగా ఇండ్లు లేని పేదలను పట్టించుకోలేదని తనతోపాటు పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. సరండి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరిగిందని తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని, ఇందిరమ్మ ఇల్లు కేటాయించిన వాటిలో నిరుపేదలకు మొండిచేయి చూపారని ఆరోపించారు పేదల బతుకులు రేకుల తడకల్లోనే మగ్గిపోవాలా అని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని అధికారులను వేడుకుంటున్నా సరండి గ్రామానికి చెందిన.లక్ష్మణ్, దేవాజి.మాట్లాడుతూ సరండి గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అర్హత ఉన్నవారికి మొండి చేయి చూపిస్తుందని, ఇందిరమ్మ కమిటీ కే ఇల్లు అని, ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరిగాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకం నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అనే కార్యక్రమాన్ని చేపట్టింది కానీ అర్హులకు ఈ పథకం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## విపరీతమైన అలసట, కాళ్ళ మంటలు.. మీకీ సమస్య ఉన్నట్టే



చాలామంది చిన్న పని చేసినా అలసిపోతుంటారు. అరికాళ్ళు మంటలు, నొప్పులు అంటూ తెగ బాధ పడుతూ ఉంటారు. చేతులు, కాళ్లు తిమ్మిరి వచ్చిందని, విపరీతంగా మరిచిపోతున్నాం అని తెగ బాధపడుతూ ఉంటారు. అయితే అటువంటి వారు ఖచ్చితంగా కొన్ని విషయాలలో జాగ్రత్తలు తీసుకోవాలి. తీసుకునే ఆహారంలో ఉన్న లోపాలను తెలుసుకొని, మన శరీరంలో విటమిన్ లోపాలు అర్థం చేసుకుని అందుకు తగినట్లుగా ఆహారాన్ని ప్లాన్ చేసుకోవాలి.ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్తచాలామందికి కాళ్లు చేతులు తిమ్మిర్లు గా ఉండడం, సూదులతో పొడిచినట్టు నొప్పులుగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే ఈ సమస్య విటమిన్ బి 12 లోపం వల్ల వస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. డయాబెటిస్ కంట్రోల్ లో లేనివారిలోనూ ఈ సమస్య వస్తుంది. ఈ సమస్య ప్రధానంగా నరాలకు సంబంధించిన సమస్యను కలిగి ఉంటుందని చెబుతున్నారు.ఎవరైనా అరికాళ్ళలో, చేతులలో మండుతున్నట్టు అనిపిస్తే దానిని విస్మరించకూడదు అని వైద్యులకు చూపించవలసిన అవసరం ఉందని హెచ్చరిస్తున్నారు. చేతులకు, కాళ్లకు ఎటువంటి గాయాలు కాకుండా మంటగా అనిపిస్తే డాక్టర్లను సంప్రదించాలని చెబుతున్నారు. అంతేకాదు విటమిన్ బి12 లోపం కారణంగా చాలామంది నడుస్తున్నప్పుడు తడబడతారని చెబుతారు. కంటి నిండా నిద్ర పోయినా కూడా చెబుతున్నారు.

# శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వారి 7వ వార్షిక మహోత్సవంలో పాల్గొన్న ఉప్పల



, అబ్దుల్ పూర్ మెట్ : రంగారెడ్డి జిల్లా అబ్దుల్ పూర్ మెట్ మండలం గౌరెల్లి గ్రామం గుట్ట లో స్వయంభూ స్వర్ణ గిరి లక్ష్మి నృసింహ స్వామి దేవాలయం లో జరిగిన లక్ష్మి నృసింహ స్వామి వారి 7 వ వార్షిక మహోత్సవంలో టి పీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ,టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. స్వామి వారి ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధనం రఘునాధా చార్యులు, ప్రవీణ్ కుమార్ చార్యులు, నవీన్ కుమార్ చార్యులు దేవస్థాన పాలక మండలి చైర్మన్ నెల్లూరి రాజు, శ్రీనివాస్, నిరుడు రాజు ముదిరాజ్, రాజేష్ గౌడ్, దివ్య దాసు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కుటుంబం అవార్డు అందుకున్న శోభ లయన్ డాక్టర్ రామచంద్రరావు



హైదరాబాద్ : పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ చిక్కడపల్లి లోని శ్రీత్యాగరాయ జ్ఞాన సభ నందు అంతర్జాతీయ కుటుంబాల దినోత్సవం సందర్భంగా ప్రముఖులకు ఆదర్శ కుటుంబం అవార్డు ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఆదర్శ కుటుంబం అవార్డు గ్రహీతలు శోభ,డాక్టర్ రామచంద్రరావు దంపతుల కు శాసన మండలి తెలంగాణ రాష్ట్ర ప్రతి పక్షనేత సిరికొండ మధుసూదనా చారి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమానికి సభాధ్యక్షులుగా మురళీమోహన్ రాజు వ్యవహారించారు. ఈకార్యక్రమంలో సినీ దర్శకులు డాక్టర్ నిట్టాల గోపాలకృష్ణ, రిటైర్డ్ జడ్జి డాక్టర్ బూర్గుల మధుసూదన్ రావు, కార్పొరేటర్ ట్రైనర్ సర్వేపల్లి గోపికృష్ణ, కవయిత్రి డాక్టర్ రాధా కుసుమ, నిర్వాహకులు కె.మురళీమోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మ కార్యక్రమంకు హాజరైన సబితా ఇంద్రారెడ్డి



ఎల్బీనగర్ : మహేశ్వరం నియోజక వర్గం ఆర్కే పురం డివిజన్ వాసవి కాలనీ కి మొరిశెట్టి శ్రీనివాస్ ఈ నెల 3వ తేదీన పరమపదించాడు. గురువారం నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని మొరిశెట్టి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చిన మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త, జిల్లెల కృష్ణారెడ్డి, నియోజక వర్గ బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, రామ్ నరసింహ గౌడ్, న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, సాజిద్, పెంబర్తి శ్రీనివాస్, కొండల్ రెడ్డి , జగిని రమేష్, మంచుకొండ సురేందర్ గుప్తా, మంచుకొండ శ్రీనివాస్, పద్మా రాము, మహేందర్, శ్రీనివాస్, రాజ్ కుమార్ గుప్తాలు ఉన్నారు.

# వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ :మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని చిత్రసీమ కాలనీలోని అభయాంజనేయ స్వామి వారి 12వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి. నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు జగదీష్,దేవాలయం చైర్మన్ వెంకటేశ్వర్లు,జనరల్ సెక్రటరీ నాగేశ్వరరావు, కాలనీ అధ్యక్షులు మోహన్ రెడ్డి,జనరల్ సెక్రటరీ వెంకటరమణ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ముగిసిన వేసవి శిక్షణ శిబిరాలు



మలక్ పేట్ : మలక్ పేట్ లోని ప్రభుత్వ పాఠశాల లో మే 1 తేదీ నుండి 15 వరకు నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణ శిబిర ము విజయవంతంగా ముగిసినట్లు డిప్యూటీ ఈఓ రాధ కృష్ణ, ప్రధాన ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ శిబిరంలో చెస్, ఆర్ట్, డాన్స్, స్పోకెన్ ఇంగ్లీష్, లాంటి శిక్షణ అందజేసినట్లు తెలిపారు. ఈ శిక్షణ ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు నేర్పించబడ్డదని తెలిపారు.

# పిడుగుపాటుకు మహిళా మృతి



షాబాద్:మండలపరిధిలోని మాక్తగూడ గ్రామంలో పిడుగు పాటుకు గురై చనిపోయిన గౌండ్ల స్వరూప గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓ దార్చిన సర్ధార్ నగర్ మార్కెట్ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి.నేపథ్యంలో సురేందర్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామా లలోకురుస్తున్న అకాల వర్షాలకు రైతులు మహిళలు జాగ్రత్తగా ఉండాలని వర్షం పడినప్పుడు చెట్ల కింద కరెంటు స్తంభాల పక్కన ఉండకూడదు అని ఆయన తెలిపారు. ఆయనతోపాటు డైరెక్టర్ శ్రీరాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ నర్సింలు, వేణుగోపాల్ శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు, అమరేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, సిరిపురం గ్రామ శాఖ అధ్యక్షులు బండ శ్రీనివాస రెడ్డి తండ్రిగారి దశదినకర్మకు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# ఎన్నికల బదిలీలే ఏకైక ఉమ్మడి ఎజెండా

**ప్రభుత్వ పెద్దల దృష్టికి బదిలీల సమస్య**

**రెవెన్యూ ఉద్యోగ సంఘాల సమావేశంలో వి.లచ్చిరెడ్డి**

హైదరాబాద్ : రాష్ట్రంలో ఎన్నికల బదిలీలే ఏకైక ఉమ్మడి ఎజెండాగా చేసుకొని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్దామని డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడి? పేర్కొన్నారు. డిప్యూటీ కలెక్టర్ల సంఘం ఆధ్వర్యంలో వి.లచ్చిరెడి? నేతృత్వంలో రెవెన్యూ సంఘాలతో ప్రత్యేక సమావేశం గురువారం హైదరాబాద్ లో జరిగింది. ఆయన మాట్లాడుతూ సంప్రదాయ బద్ధంగా జరిగే ఎన్నికల బదిలీలను ఇప్పుడు చేసుకోకపోతే భవిష్యత్తులో మరెప్పుడూ కూడా కాదన్నారు.ఈ అవకాశాన్ని రెవెన్యూ ఉద్యోగులుగా మనమంతా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు ఐఏఎస్ అధికారులతో ఏర్పాటు చేసిన త్రి సభ్య కమిటీ దృష్టికి బదిలీల అంశాన్ని తీసుకెళ్దామని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో మనం ఎదుర్కొంటున్న ఎన్నో ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయన్నారు.అన్నింటి కంటే అతి కీలకమైనది ఎన్నికల బదిలీలేనన్నారు. బదిలీల అంశాన్నే మనమంతా ఉమ్మడిగా ఏకైక ఎజెండాగా రూపొందించుకోవాలని సూచించారు. మన రెవెన్యూ విభాగం వైపు నుంచి ఏకైక అంశంగా ఎన్నికల బదిలీలు ప్రధానమైన డిమాండ్‌గా కమిటీ ముందు పెట్టి పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఎన్నికల బదిలీలు జరిగి సుమారు రెండేళ్లు కావస్తోందన్నారు.ఎన్నికల ప్రక్రియ ముగియగానే సాధారణంగానే జరగాల్సిన డీటీ, తహశీల్దార్ల బదిలీలు నేటికి కూడా కాలేదన్నారు.ఎన్నికల సమయంలో బదిలీపై వచ్చిన డిప్యూటీ తహశీల్దార్లు, తహశీల్దార్లను తక్షణమే వారి పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలని ప్రభుత్వ పెద్దల దృష్టికి కూడా తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. సకాలంలో బదిలీలు జరుగకపోవడంతో ఆయా కుటుంబాలు తీవ్ర వేదనకు గురవుతున్నాయని గుర్తు చేశారు. ముఖ్యంగా పిల్లల చదువులు, అనారోగ్య సమస్యలతో మన రెవెన్యూ కుటుంబ సభ్యుల బాధలు, ఇబ్బందులు అనేకం ఉన్నాయన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్.రాములు,రమేష్ పాక,తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం టీజీటీఏ రాష్ట్ర సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్, ,హిళా విభాగం అధ్యక్షురాలు రాధా, పాల్గొన్నారు.

# దేవరుప్పుల మండలంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సన్నాహక సమావేశం



జనగామ జిల్లా : దేవరుప్పుల మండలంలో కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో నిర్వహించిన సంస్థాగత సన్నాహక సమావేశ ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. దేవరుప్పుల మండలం ప్రధాన చౌరస్తా నుండి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఘనస్వాగతం పలికారు. ర్యాలీలో మహిళలు, యువత, పెద్ద ఎత్తున, పాల్గొన్నారు. ఈ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. బూతు స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ జెండా పట్టి పార్టీని గెలిపించే వారే నిజమైన కాంగ్రెస్ వాది, ప్రజలే మా బలం.పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములుగా ముందుకు రావాలి.ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పెంచడమే మా లక్ష్యం. దేవరుప్పుల మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తాం. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తే,వచ్చే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించగలం అన్నారు. ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని ఎన్నటికీ మర్చిపోము. కష్టపడ్డ ప్రతి కార్యకర్తని కంటికి రెప్పలా కప్పుడుకుంటాం. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలి. దేవరుప్పుల మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అన్ని విధాలా కృషి చేస్తాం. ప్రభుత్వం ద్వారా లభిస్తున్న అవకాశాలను ప్రతి గ్రామానికి చేర్చడం తన లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, టిపిసిసి మెంబర్ లాకావత్ లక్ష్మీనారాయణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,యూత్ మండల అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు భూక్య సర్జన్ నాయక్, ఎస్ఎస్ఎల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, మాజీ మండల అధ్యక్షుడు సురేష్ బాబు, కాసారపు ధర్మారెడ్డి,మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, సోషల్ మీడియా కో ఆర్డినెటర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్‌కు లేదు

**దేప భాస్కర్ రెడ్డి**



జల్ పల్లి : కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు బి ఆర్ ఎస్ కు లేదు అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేపభాస్కర్ రెడ్డి అన్నారు.గురువారం మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపాలిటీ లోని నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు,మహేశ్వరం నియోజకవర్గంకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వందల కోట్లతో అభివృద్ధికి శంకు స్థాపనలు చేయడం జరిగింది అన్నారు.స్కిల్ యూనివర్సి టీ,ఫ్యూచర్ సిటీ వంటి పనులను మతిభ్రమించి కాంగ్రెస్ పార్టీపై అనవసర ఆరోపణలు చేస్తూ నిందలు వేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు వీరు ఇలాగే ప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో వీరికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు అని అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత ప్రయాణం,విద్యుత్, గ్యాస్, అందిస్తుందని సన్నబియ్యం పంపిణి చేస్తుండటం జిర్ణించుకొని లేకనే విమర్శలు చేస్తున్నారు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 56 వేల ఉద్యోగాలు ఇచ్చిం దన్నారు.జల్‌పల్లిలో ఎన్నికల ముందు వేసిన శిలాఫలకాల అభి వృద్ధి ఎక్కడ ఉందన్నారు.ఎమ్మెల్యే గా ఎన్నికై నప్పటినుంచి ఇప్పటి వరకు నియోజకవర్గం లో ఎన్ని అభివృద్ధి పనులకు సిఫారసు చేశారో తెలపాలని,మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి పై చర్చకు రావాలని సవాల్ విసిరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు షైక్ జహంగీర్, తయ్యాబ్ దహని, సయ్యద్ అబ్దుల్ రౌఫ్, మస్నా రవికుమార్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మి నారాయణ, బి యాదగిరి,నవాజ్ పాల్గొన్నారు.

# కనిపించే దేవుళ్ళు అమ్మానాన్న

**-ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము**



ఆమనగల్లు: మండల కేంద్రంలో గురువారం సాయిరాం మెడికల్ అండ్ ఆప్టికల్ వారి సహకారంతో వందేమాతరం ఫౌండేషన్, శృతిలయ కల్చరల్ అకాడమీ మై విలేజ్ మాడల్ విలేజ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా వివేక విద్యా భారతి పాఠశాలలో తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం నిర్వహించారు.తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమానికి దాదాపు 250 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వందేమాతరం ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి యద్మ మాధవ రెడ్డి, లీలాలక్ష్మారెడ్డి (CGR) ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి శ్వేత రాము దంపతులు పాల్గొని ప్రత్యక్షంగా కనిపించే దేవుళ్ళు అమ్మానాన్నలని వారిని గౌరవించి పూజించడం మన బాధ్యత అని పేర్కొన్నారు , కార్యక్రమంలో వివేక విద్యా భారతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్, శ్రీనివాసులు,మహేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ సార్ గారు, శృతిలయ కల్చరల్ అకాడమీ డైరెక్టర్ చిత్తరంజన్ దాసు గారు ఆచార్య రమేష్ గురూజీ, ఉమాపతి గురుజి , వాలంటీర్లు శ్రీశైలం వసంత ,కవిత , శ్యామల, నాగార్జున మాస్టర్ , దీపక్ మాస్టర్ గోపి మాస్టర్ జంగయ్య,అనిత ,పల్లవి, ఉదయ్ కుమార్, అశోక్, సాయి చరణ్ రాహుల్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర నగర్‌లో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పర్యటన



హైదరాబాద్ : గురువారం ఉదయం అంబర్పేట నియోజకవర్గం లోని అంబర్పేట డివిజన్ నరేంద్ర నగర్‌లో బస్తి సమస్యలను తెలుసుకోవడానికి అంబర్పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ వీధిలైట్లు డ్రైనేజ్ సమస్య అద్వానపు రోడ్లు మ్యాన్హోల్ల సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారులను పిలిపించి వెంటనే మరమ్మత్తులు పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ ప్రదీప్ కుమార్, సిబ్బంది రాజేష్, స్థానిక ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు చంద్రయ్య, చిన్న, నరేంద్ర చారి, భాస్కర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కాలేరు



హైదరాబాద్ : అంబర్పేట నియోజకవర్గం బాగ్ అంబర్పేట డివిజన్ సాయి మధురానగర్ లో 38 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు నిర్మించనున్న నూతన సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన అంబర్పేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశు బాగంబర్పేట డివిజన్ కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి. అనంతరం అధికారులతో కలిసి పాదయాత్ర ద్వారా స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. అధికారుల చొరవతో సమస్యను త్వరలో పరిష్కరిస్తానని కూడా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు భారాసా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోవర్ధన్ కుంటుంబానికి సిపిఎం ఆర్థిక సహకారం



రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండ లం, సిరిపురం గ్రామానికి చెందిన ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ తుంగ గోవర్ధన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబానికి సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో 33,500/-రూ. ఆర్థిక సహకారం రైతు సంఘ జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి చేతుల మీదగా వారి కూతుళ్ళకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అందరితో కలివిడిగా ఉంది సేవా గుణం కలిగిన గోవర్ధన్ మృతి వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు. సిపిఎం కార్యకర్తల ఆర్థిక సహకారంతో కుటుంబానికి అందించటం జరుగుతుందని, గోవర్ధన్ కుంటుంబానికి సిపిఎం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, రాపోలు ప్రభాకర్, నాయకులు అంబటి సురేందర్ రెడ్డి, భారత మృత్యుంజయ, కునూరు వెంకటేశం, దోమలపల్లి నర్సింహా, సిల్వేరు సత్తయ్య, గాదె కృష్ణ, ఏళ్ల సంతోష్ రెడ్డి, గుంజె సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కమిటీని రద్దు చేయాలి

**ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు**



మునగాల: అనర్హుల కు ఇందిరమ్మ ఇండ్లు మంజూ రు చేశారని ఆరోపిస్తూ సూర్యాపేట జిల్లా, మున గాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ కార్య దర్శి మరియు ఎమ్మార్వో లకు వినతి పత్రం అందజేసి నిరసనలు తెలిపారు. ముఖ్యంగా అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లుగా తక్షణమే మళ్ళీ సర్వే చేసి అర్హులను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయవలసిందిగా డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కమిటీలో కాంగ్రెస్ పార్టీ వారినే అధ్యక్షులు నియమించారని, వారు పార్టీకి అనుకూలమైన వ్యక్తులకు మాత్రమే ఇండ్లు కేటాయించినట్టు వాళ్ళు ఆరోపించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కోఆపరేటివ్ అధికారి



**షాద్‌నగర్ :** షాద్‌నగర్ మార్కెట్‌యార్డ్ పరిధిలోని వరి కొనుగోలు కేంద్రంను గురువారం జిల్లా వ్యవసాయ కో ఆపరేటివ్ అధికారులు పరిశీలించారు,వరి ధాన్యాన్ని పరిశీలించి,తేమ శాతం ఎక్కువగా ఉండడంతో ఆరబెట్టాలని రైతులకు సూచించారు. అదేవిదం గా రైతులు కొను గోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యం తడిసి పోకుండా టార్పాలిన్ కవర్ తో కప్పి ఉంచాలని సూచిం చారు. బుధవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి మార్కెట్ యార్డ్ లో తడిసిన వరి,మొక్క జొన్న ధాన్యం ప్రైవేట్ ట్రేడర్స్ కు రైతులు అమ్మడానికి తెచ్చిన ధాన్యం అని మార్కెట్ అధికారులు తెలిపినారు. ఈ పర్యటనలో డీసీ వో సుధాకర్, డిఎస్వో వనజాతరెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి తేజ్‌కుమార్,ఏఎంసి సెక్రటరీ శ్రీనివాస్,కొందుర్గ్ పాక్స్ సీఈఓ ఎండీషరీఫ్ పాల్గొన్నారు


# పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో భగ్గుమన్న వర్గపోరు రాజకీయం



**జనగామ :** దేవరుప్పుల మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణ సన్నాహక సమా వేశాని దేవరుప్పుల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ యూత్ ఉపా ధ్యక్షుడు సాయి ప్రకాష్, తోటకూరి రమేశ్‌ని సన్నాహక సమావేశానికి రాకుం డా అడుకోని పోలీసులు అరెస్టు చేయడంతో ఒక్క సారిగా పార్టీ నాయకులు రెండు వర్గాలుగా చీలిపోయి ఆందోళనకు దిగారు.దీంతో సమావేశా నికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లను ఎందుకు ఆపుతున్నారు ఎందుకు అరెస్టు చేస్తున్నారు అని పోలీసులతో వాగ్వాదానికి దిగిన దేవరుప్పుల మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అనుచరులు.

# అప్జల్‌గంజ్‌లో అగ్ని ప్రమాదం

**పసికందును కాపాడిన అగ్నిమాపక సిబ్బంది**





**హైదరాబాద్ :** హైదరాబాద్ అప్జల్ గంజ్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది.గురు వా రం ఉదయం మూడు అంతస్తుల రెసిడెన్సియల్ భవనం లో ఈ ప్రమాదం సంభవించింది. భారీగా మంటలు ఎగసి పడడంతో..వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి స్థానికులు సమాచారం అందించారు.వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పేశారు. బిల్డింగ్ లో చిక్కు కున్న వారిని బ్రాండో స్కై లిఫ్ట్ ద్వారా అగ్నిమాపక సిబ్బంది కాపాడారు.రెండు కుటుంబాలకు చెందిన ఏడుగురిని సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.మొదటి అంతస్తు నుంచి రెండు మూడు అంతస్తులకు భారీగా మంటలు వ్యాపించడం తో నాలుగు ఫైరింజన్ల ద్వారా మంటలను పూర్తిగా అదుపు చేశారు.ఈ భవనంలో ప్లాస్టిక్ గోదాం ఉండడంతో మంటలు పెద్ద ఎత్తున వ్యాపించాయి.షార్ట్‌సర్క్యూట్ వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు ఫైర్ అధికారులు గుర్తించారు.సమయానికి చేరుతున్న అగ్నిమాపక సిబ్బంది సంభవించిన భారీ అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న వారిని ప్రత్యేక క్రేన్ ద్వారా కొన్ని రోజుల పసికందును సైతం సురక్షితంగా కాపాడారు.అదేవిధంగా సుమారు 7 మందిని ప్రాణాపా యలనుండి కాపాడారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఈ దుర్ఘటన ఎలా జరిగిందో విచారిస్తున్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**వెల్దండ:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన గుద్దటి శంకరమ్మ గురువారం ఉదయం మరణించింది.విషయం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ సమయానికి అందుబాటులో లేకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుద్దటి క్రిష్టాలు ద్వారా వారి కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో దాసరి మహేష్,మారేపల్లి శ్రీను, మట్ట భరత్ గౌడ్ చిమ్ముల తిరుపతి రెడ్డి,గుద్దటి నారాయణ, గుద్దటి కృష్ణయ్య, మట్ట నాగార్జున్ ,పుట్ట శివ, తదితరులు పాల్గొన్నారు.

# సిరిపంగి భారతమ్మ జ్ఞాపకార్థంగా 100 మందికి అన్నదానం



**నార్కట్ పల్లి :** మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 259 నా, కి శే సిరిపంగి భారతమ్మ 6వ వర్ధంతి సందర్భంగా వారి భర్త సిరిపంగి నర్సింహ నిరుపేదలకు బాటసారులకు నిస్సహా యులకు 100 మందికి అన్నదానం చేయడం జరిగింది. మా అమ్మ వర్ధంతి రోజున ఇంత మందికి అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉంది అని కొడుకు సిరిపంగి దిలీప్ కుమార్ తెలిపారు.మారైతీర ముఖ్య వేడుకలు వున్న ఇక్కడే జరుపుకుంటాం అని తెలియజేశాడు.ఇంట్లో వేడుకలు లక్షలు పెట్టి ఫక్షన్ హాల్ లో వృథాగా ఖర్చు చేసే కంటే ఇక్కడ నిరుపేదల ఆకలి తీరిస్తే కలిగే ఆనందం కోట్లల్లో కలిగింది అని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.నార్కెట్ పల్లి లో మనం స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ప్రతిరోజూ ఉచిత భోజనం కార్యక్రమం కు దాతలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధికి ప్రతీకగా బొల్లారంను తీర్చిదిద్దుతున్నాం

**రూ.15 కోట్ల తో సిసి రోడ్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా బొల్లారంపారిశ్రామికవాడగా పేరొందిన బొల్లారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికా బద్ధంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లారం మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి గల్లీలో సిసి రోడ్లు.. అంతర్గత మురుగు నీటి కాలువలు.. ఇంటింటికి రక్షిత మంచినీరు అందించామని తెలిపారు.భవిష్యత్తులోనూ మున్సిపాలిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల అక్రమాలపై విచారణ జరిపించాలి

**ఫీజులను పెంచకుండా నిర్ణయం చేయాలి**
**- ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్**

**హైదరాబాదు :** తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళా శాలల అనుమతులకు సంబందించి ఉన్నత విద్యామండలి ఈ కాలంలో తనిఖీలు నిర్వహించింది.ఈ తనిఖీలలో అనేక లోపాలు బయటపడ్డాయని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధ్యాపలకులను నియమించకుండా బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయటం కోసం సిలికాన్ వేలి ముద్రలని వేస్తూ అక్రమంగా అధ్యాపకులు ఎక్కువగా ఉన్నారనే పేరుతో ప్రభుత్వాన్ని ఉన్నత విద్యామండలిని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు మోసం చేస్తున్నాయి.తెలంగాణ రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కళాశాలలు ఉండగా అందులో కేవలం పదుల సంఖ్యలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలు మాత్రమే టిఎఎఫ్ఆర్‌సి నిబంధనలకు అనుగుణంగా అధ్యాపకులు సౌకర్యాలు కలిగి ఉన్నాయి. మిగతా కాలేజీలలో ఎక్కడ కూడా ఆ రూపంలో అనుమతులు లేవు. రీయంబర్స్‌మెంట్‌ను పొందాలనే దురుద్దేశంతో విద్యార్థులను చేర్పించుకోవటం కోసం కొత్తకొత్త కోర్సుల పేరుతో లక్షల రూపాయలు ఫీజులు పెంచుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా సుమారు 2 లక్షల 40 వేల నుండి ఒక లక్షా 75 వేల కలేజీల ఫీజులు పెంచాలని ప్రతిపాదలు తెలంగాణ అడ్మిషన్ ఫీ రెగ్యులేషన్ కమిటీ (టిఎఎఫ్ఆర్‌సి)కి ఇచ్చారు. ఇందులో ప్రధానంగా టిఎఎఫ్ఆర్‌సి దగ్గర ఈ ఫీజులు నిర్ణయించడం కోసం మేము అధ్యాపకుల మీద ఎక్కువగా ఖర్చు పెడుతున్నామని, మౌలిక వసతులు కల్పించిడం కోసం ఖర్చు పెడుతున్నామని చెబుతున్నారు. ఈ పేరుతో అనుమతులు ఇచ్చే ఉన్నత విద్యామండలిని కూడా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.కొన్ని వందలకోట్ల అవినీతికి పాల్పడే ప్రయత్నం చేస్తున్నారు. దీనితో పాటు సరైన సౌకర్యాలు లేకుండా అలాగే ఒకొక్క ఇంజనీరింగ్ కాలేజిలో ఒక సీటుకి ప్రధానంగా కంప్యూటర్ సైన్స్‌కి ఏటా 50 వేల సీట్లను పెంచడానికి ప్రభుత్వం దగ్గర అక్రమ పద్ధతులలో అనుమతులు తీసుకుంటున్నారు. అనుమతులు తీసుకుని 14 లక్షల నుండి 20 లక్షలు అక్రమ డొనేషన్లు తీసుకుంటున్న పరిస్థితి తెలంగాణలో ఉంది. కాబట్టి తెలంగాణలో ఈ కాలంలో ఉన్నత విద్యామండలి నిర్వహించినటువంటి తనిఖీల వివరాలను బహిర్గతం చేయాలి.ఈ రూపంలో ఇంజనీరింగ్ కాలేజీలలో ఉన్న లోపాల మీద సిఎం ఉన్నత స్థాయి కమిటీ సమీక్ష చేసి చర్యలు తీసుకోవాలి. అలాగే ఫీజులు పెంచకుండా తగ్గించే ప్రయత్నం చేయాలి.ఇంజనీరింగ్ కాలేజీల అక్రమాలన్నింటిని బయట పెట్టి తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులందరికీ ఇంజనీరింగ్ విద్యను అందించే ప్రయత్నం చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. తప్పుడు ఆడిట్ రిపోర్ట్లను ఇస్తున్న శ్రీనాథ్ రెడ్డి అక్రమాలపై విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు.

# ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్లను చివరి పనిదినాన్నే అందించాలి

**తెలంగాణ నిర్మాణంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకమైంది**
**ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి త్వరలోనే రాహుల్ గాంధీకి లేఖ రాస్తాం.. ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను కలుస్తాం**
**బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ డిమాండ్**



**హైదరాబాద్ :** రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్ లకు సంబంధించిన డబ్బులను ఆఖరి పనిదినాన్నే అందించాలనీ,ఇప్పటికే ప్రభుత్వం బకాయిపడ్డ నిధులను వెంటనే విడుదల చేయాలని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం బాగ్ లింగంపల్లి లోని బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయంలో ఉద్యోగుల ఉపాధ్యాయుల కన్వీనర్ జోగు శ్రీనివాస్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో దాసు సురేశ్ మాట్లాడుతూ ఒక్కొక్క ఉద్యోగి దాదాపుగా 30 నుంచి 35 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవలు అందించి పదవి విరమణ చేయగా వారికి రావలసిన పిఎఫ్, గ్రాడ్యూటీ, వేతన సవరణ బెనిఫిట్,జిపిఎఫ్,లీవ్ ఎన్కాష్మెంట్‌లకు సంబంధించిన డబ్బులను ప్రభుత్వం చెల్లించకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక బందులకు గురవుతున్నారని చెప్పారు.పిల్లల పెళ్లిళ్ళు, కుటుంబ సభ్యుల ఆరోగ్యం,చదువులకు కావాల్సిన డబ్బులు సర్దుబాటు కాక వారు తీరు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొంత మంది ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులకు తీసుకొచ్చి వాటిని తిరిగి సకాలంలో చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వాపోయారు. కొంతమంది కోర్టులను ఆశ్రయించి తమకు రావాల్సిన డబ్బుల కోసం పోరాడుతున్నారని చెప్పారు. వీరందరికీ న్యాయం చేయాల్సిన సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్కలు వీరికి ఇవ్వాల్సిన డబ్బులకు నిధులు కేటాయించకుండా ప్రైవేట్ కాంట్రాక్టర్ల బిల్లులు మాత్రం జాప్యం లేకుండా చెల్లించడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనల ద్వారా లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, తెలంగాణ రైసింగ్ అంటూనే మరోపక్క ఇప్పుడు తన వద్ద డబ్బులు లేవని తనను కోసినా రూపాయి రాదని ఉద్యోగులను మానసిక వేదనకు గురి చేయడం తగదన్నారు. ఉద్యోగ సంఘాల నాయకులు సైతం ఉద్యోగుల పక్షాన తమ పోరాటాన్ని తీవ్రతరం చేయాలన్నారు.వారు నిర్ణయించే కార్యాచరణలో తెలంగాణ సమాజం సైతం భాగస్వామ్యమవుతుందని, అన్ని జిల్లాల నుండి బీసీ రాజ్యాధికార సమితి కార్యవర్గం ఉద్యోగులకు అండగా ఉండనుందని తెలిపారు.త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన రాహుల్ గాంధీకి లేఖ రాయడంతో బాటు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ను కలిసి సమస్యలను వివరించనున్నామన్నారు.ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తులసి సత్య నారాయణ, ఎంబీసీ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేశ్వర్లు ,రిటైర్డ్ సూపెరింటెండ్ ఇంజనీర్ సురేశ్ , ఉపాధ్యాయ నాయకులు కొండా రామ్ మోహన్, బీసీ రాజ్యాధికార సమితి సికింద్రాబాద్ నియోజకవర్గ కన్వీనర్ బొమ్మ నరేందర్ ,గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారు పద్మావతి, ఉపాధ్యక్షురాలు తాళ్ల భాగ్య లక్ష్మి, సీనియర్ మహిళా నాయకురాలు కరుణశ్రీ, మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా నాయకులు కృష్ణ గౌడ్ ,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి జ్యోతి గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ సిటిజన్ సమితి కార్యదర్శి శారద, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఏఐకేఎంఎస్ మద్దతు




**మహబూబాబాద్ :** కార్మిక సంఘాలు ఈనెల 20న ఇచ్చిన దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెకు అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ ఆరోజు జరుగు సమ్మెలో కార్మిక కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ పిలుపునిచ్చారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఆఫీసు బేరర్ సమావేశం మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బండారి ఐలయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ కార్మిక కర్షకుల హక్కుల హరించే విధానాలను వ్యతిరేకిస్తూ కార్పొరేట్ శక్తుల ఊడిగం చేస్తున్న మూడు విధానాలను నివసిస్తూ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశోక్య సాత్విక సమ్మెకు రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈనెల 16 నుండి 19వరకు అన్ని గ్రామాలలో మన సంఘం ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కార్మికులు చేసే పోరాటానికి మన సంఘం తరపున ప్రచారం చేస్తూ సంఘీభావం తెలియ జేయవలసిందిగా గ్రామీణ భారత్ బంద్ ను మన సంఘ కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిస్తున్నాం. సమావేశంలో నాయకులు మైనం యాకయ్య జి సక్రు యాదగిరి యుగంధర్ గజ్జి లింగన్న ఎస్కే తాజ్ పాషా, సామ పాపయ్య, హెచ్ , లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**, సూర్యాపేట:** ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున వ్యవసాయ కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి,డాక్టర్. జే. రమ్య తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబెడ్కర్ నగర్ ఆధ్వర్యంలో కార్మికులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వడ దెబ్బ తగలకుండా తరుచుగా మంచినీళ్లు, నిమ్మరసం, పండ్లరసాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజాద్ అలీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క కు కృతజ్ఞతలు తెలిపిన మినీ అంగన్వాడీలు



**హైదరాబాద్ :** అప్గ్రేడ్ అయిన (మినీ) అంగన్వాడీలకు పెరిగిన వేతనాన్ని ఈ నెల నుంచి జమ చేసినందుకు రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ను హైదరాబాద్ సెక్రటేరియట్ లో కలిసి కృతజ్ఞతలు తెలిపిన (మినీ) అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మి కమిటీ సభ్యులు.అదే విధంగా పలు అంగన్వాడీ సమస్యల పై వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శంకరమ్మ, లక్ష్మీ,శివమ్మ,దేమంత్ పాల్గొన్నారు.

# ఆదమరిస్తే అంతే., చిన్నారులు జరభద్రం

**పార్కింగ్ చేసే కార్లలో పిల్లలు ఎక్కకుండా చూడాలి -- ఎస్పి నరసింహ**




**సూర్యాపేట:** వేసవికాలంలో పార్క్ చేసిన వాహనా ల్లోకి అనుకోకుండా వెళ్ళిన పిల్లలు తీవ్రమైన వేడిమి వల్ల ఊపిరాడక మృతి చెందుతున్న సంఘటనలు చాలా చోట్ల ఇటీవల నమోదె_నాయి.ఈ నేపథ్యంలో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండడానికి ప్రజలు తగిన జాగ్రత_లు తీసుకోవాలని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ప్రకటనలో తెలిపినారు. జాగ్రత్తలు పాటిస్తే ఇలాంటి ఘటనలు జరగకుండా విలువైన చిన్నారుల ప్రాణాలను రక్షించగలం అని ఎస్పి అన్నా రు.సూచనలు:వాహనాన్ని లాక్ చేయకముందు వాహనంలో ఎవరైనా ఉన్నారా అని పూర్తిగా తనిఖీ చేసుకోవాలి. ముందు, వెనుక సీట్లను గమనించి పరిశీలించుకోవాలి.పార్క్ చేసే వాహనం లో లేదా వాహనం చుట్టుపక్కల పిల్లలను ఒంటరిగా వదిలివెళ్ళకూడదు.వాహన తాళాలను పిల్ల లకు అందుబాటులో ఉంచకూడదు. అనుకోకుండా వాహనంలోకి వెళ్లి చిక్కుకుపోయే ప్రమాదం గమనించగలరు.వాహనాలు ఆడుకునే ప్రదేశాలు కాదని పిల్లలకు స్పష్టంగా అర్థమయ్యేలా తెలి యజేయాలి.వాహనాల్లో ఒంటరిగా ప్రవేశించరాదని వారికి అర్థమయ్యేలా వివరించి చెప్పాలి "రియర్ సీట్ రిమైండర్","చైల్డ్ డిటెక్షన్ అలర్ట్"వంటి భద్రతా పరికరాలను వాహనాల్లో అమర్చం డి.వాహనాల విండోలకు బ్లాక్ ఫిల్ములు లేదా అధిక టింటింగ్ ఉపయోగించరాదువాహనంలో ఎవరైనా ఉంటే గుర్తించలేని ప్రమాదం ఉంది.వాహనం వాడకంలో లేకపోయినప్పటికీ డోర్లు, విండోలను పూర్తిగా మూసి లాక్ చేయాలి. పిల్లలు కనిపించకుండా పోతే, వాహనాల్లో, సమీప వాహనాల్లో పరిశీలించాలి.

# ఎమ్మెల్యే వీరేశం జన్మదినం సందర్భంగా క్రీడా టోర్నమెంట్



**రామన్నపేట:** జన హృదయ నేత, నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదిన సందర్భంగా యువనాయకులు వేముల విపుల్ కుమార్ ఆధ్వర్యంలో నకిరేకల్ వేదికగా ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి వేములాస్ వాలీబాల్, కబడ్డీ క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 20వ తారీకు నుండి ప్రారంభించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదడతాయని, ఈ నెల 18 వరకు క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకొని క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని, ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న ప్రతి ఒక్క యువకుడు సద్వినియోగం చేసుకోవాలి అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్, ఎన్.ఎస్.యు.ఐ మండలాధ్యక్షులు మోటే క్రాంతి, పల్లపు రవి, నోముల ప్రవీణ్, గురుకు శివ, లావణం సాయి, అజార్, రిజ్వాన్, సింగరాజు యశ్వంత్, లవణం కృష్ణ, సుర్వి మచ్చగిరి, రంజిత్, సునీల్, చింటూ తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల గురించి మరిన్ని వివరాలకు 8008327576, 6304194634 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

# లయన్స్ క్లబ్ వారి ఉచిత కంటి వైద్య శిబిరం



**సూర్యాపేట:** లయన్స్ క్లబ్ అఫ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి వారు మోదీనా పురం గ్రామంలో గురు వారం నాడు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఇందులో 7 మంది ని ఉచిత కంటి ఆపరేషన్ కొరకు సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి కి తీసుకెళ్లారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మన్ దోసపాటి గోపాల్, ఆర్గనైసింగ్ సెక్రటరీ ఉప్పల రాజేంద్రప్రసాద్, ట్రెసర్రర్ చిలుముల శ్రీనివాస రెడ్డి, మేనేజర్ తల్లాడ మల్లికార్జున్, డాక్టర్ క్రాంతి, విజన్ టెక్నాషియన్ బంగారు స్వాతి, క్యాంపు ఇంచార్జి వీరంద్ర చారీ పాల్గొన్నారు.

# పైప్ లైన్ పనులను ప్రారంభించిన ఎంపీ మల్లు రవి



**కడ్తాల్:** కడ్తాల్ మండలం మైసి గండిగ్రా మంలోని ప్యారడైస్ కాల నీ, ఎల్లమ్మ తండలో ప్రజల దాహార్తిని తీర్చడా నికి ఉద్దేశించి మిషన్ భగీరథ పథకం ద్వారా 5 లక్షల రూపాయలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి నిధుల ద్వారా మంజూరు చేసిన పైప్ లైన్ పనులను ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించారు. కార్య క్రమంలో పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు బిచ్య నాయక్, జగన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, జహార్ లాల్, హీరా సింగ్, చందుజి, శేఖర్ గౌడ్, కిషన్ చేకూరి వెంకటేష్, తులసిరామ్, అమర్ సింగ్ పాల్గొన్నారు

# యువ ఆటగాడికి స్థానం కోసమే కోహ్లీ రిటైర్మెంట్!!



దిగ్గజ క్రికెటర్లు విరాట కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడం వెనకాల చాలా పెద్ద కథే నడిచిందని తాజాగా కొన్ని కథనాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా కోహ్లీ సడెన్ రిటైర్మెంట్ నిర్ణయం వెనకాల ఒక ఉద్దేశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే సీనియర్ ఆటగాళ్లు రిటైర్మెంట్ కు దగ్గర పడిన స్థితిలో జట్టు సంధి కాలంలో కెప్టెన్ గా ఉండాలని కోహ్లీ భావించాడని తెలుస్తోంది. అందుకే ఇంగ్లాండ్ పర్యటనకు తనను సారథిగా ఎంపిక చేయాలని బోర్డును కోరాడని సమాచారం. అయితే ఈ నిర్ణయాన్ని బోర్డు సున్నితంగా తిరస్కరించి, యువ ఆటగాడికి ఇవ్వనున్నామని చెప్పడంతో కోహ్లీ ఇలా సడెన్ గా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు గత రెండేళ్లుగా ఫామ్ లేమితో సతమతమవుతున్న కోహ్లీ.. తన వీడ్కోలు సిరీస్ లాగా ఇంగ్లాండ్ సిరీస్ ఆడాలని, అందులో సత్తా చాటి, తనకెంతో ఇష్టమైన రెడ్ బాల్ ఫార్మాట్ కు టాటా చెప్పాలని భావించినట్లు తెలుస్తోంది. బీసీసీఐ నిర్ణయంతో అసంతృప్తికి లోనయిన కోహ్లీ.. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రితో పంచుకున్నాడని సమాచారం. అలాగే తన డియరెస్ట్ ఫ్రెండ్ తోపాటు బోర్డులోనే చాలా ఇన్ఫ్లూయెన్స్ ఉన్న రాజీవ్ శుక్లాతో పలు దఫాలుగా ఈ నిర్ణయంపై చర్చలు జరిగాయని తెలుస్తోంది. అయితే ఇవేమీ కోహ్లీ రిటైర్మెంట్ నిర్ణయాన్ని మార్చలేక పోయాయని, దీంతో ఆటకు అల్విదా పలికినట్లు సమాచారం. అలాగే నిర్ణయాన్ని ప్రకటించేముందు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తోనూ రెండుసార్లు మాట్లాడాడని, ఐపీఎల్ కు స్మాల్ బ్రేక్ రావడంతో, ఈ చర్చలు ముమ్మరంగా సాగినట్లు తెలుస్తోంది.గతంలో ఉన్నట్లుగా డ్రెస్సింగ్ రూం.. ప్రస్తుతం లేదని, తనకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వడం లేదని కోహ్లీ కంప్లయింట్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే మునుపటిలాగా సీనియర్లకు ఉన్న సౌకర్యాలు కరువైనట్లు తెలుస్తోంది. ఈ విషయమై బోర్డు పెద్దలతో మాట్లాడినా పెద్దగా ఫలితం లేదని సమాచారం. నిజానికి ఇంగ్లాండ్ టూర్ తర్వాత రోహిత్, కోహ్లీ రెడ్ బాల్ కు దూరమవ్వాలని భావించారని, అయితే పరిస్థితులు అనుకూలించక అంతకుముందు గానే అల్విదా చెప్పినట్లు తెలుస్తోంది. ఇక రెడ్ బాల్ క్రికెట్లో పది వేల పరుగులను సాధించాలని కోహ్లీ ఎన్నోసార్లు చెప్పాడు. అయితే ఆ కోరిక తీరకుండానే తను టెస్టు ఫార్మాట్ కు వీడ్కోలు పలికాడు. అలాగే కేవలం వన్డేలకే పరిమితమవడంతో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ నెలకొల్పిన అంతర్ జాతీయ వంద సెంచరీల రికార్డును కూడా విరాట్ కోహ్లీ చేరే అవకాశం లేదని తెలుస్తోంది.

# 2025 ఐపీఎల్ మే 17న రీస్టార్ట్

**● హంగు, ఆర్భాటాలు లేకుండా నిర్వహణ!!**

2025 ఐపీఎల్ మే 17న రీస్టార్ట్ కానుంది. ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న జట్లన్నీ టోర్నీకి రెడీ అవుతున్నాయి. ఆటగాళ్లు ఇప్పటికే తమతమ ఫ్రాంచైజీ క్యాంపుల్లో చేరి ప్రాక్టీస్ మొదలు పెట్టేశారు. మే 17న ఆర్సీబీ-కేకేఆర్ మ్యాచ్?తో టోర్నీ పునః ప్రారంభం కానుంది. అయితే మిగిలిన మ్యాచ్‌లను ఎలాంటి హంగు, ఆర్భాటాలు లేకుండా నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుత ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్ సహా 17 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. అయితే ఈ మ్యాచ్‌లను సింపుల్‌గానే నిర్వహించాలని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ బీసీసీకి సూచించాడు. గ్రౌండ్‌లో చీర్ లీడర్స్, డీజే హడావుడి లేకుండా టోర్నీ జరపాలని బోర్డుకు చెప్పాడట. గతనెల కశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో కుటుంబాల గౌరవార్థం ఈ నిర్ణయం తీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది. అయితే గావస్కర్ ప్రస్తావించిన అంశాన్ని బీసీసీఐ కూడా



పరిగణలోకి తీసుకున్నట్లు సమాచారం. అందుకు సమ్మతిస్తూ హంగు, ఆర్భాటాలు లేకుండా మిగతా మ్యాచ్‌లు నిర్వహించేందుకు బీసీసీఐ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.కాగా, పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో మే 08న టోర్నీ తాత్కాలిక వాయిదా పడింది. ధర్మశాల వేదికగా జరిగిన దిల్లీ- పంజాబ్ మ్యాచ్?ను మధ్యలోనే రద్దు చేశారు. దేశంలో నెలకొన్ని టెన్షన్ వాతావరణం దృష్ట్యా టోర్నీకి బ్రేక్ ఇచ్చారు. తాజాగా భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడం వల్ల టోర్నమెంట్‌ను మళ్లీ ప్రారంభిస్తున్నారు. అయితే భద్రతా కారణాల వల్ల మిగిలిన టోర్నీని ఆరు వేదికల్లో నిర్వహిస్తున్నారు. మే 17న పునః ప్రారంభం కానున్న టోర్నీ జూన్ 03న ముగుస్తుంది. అయితే ఈసారి ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా సాగేలా కనిపిస్తోంది. టోర్నీలో ఇప్పటికే 57 మ్యాచ్‌లు పూర్తైనా అధికారికంగా ఏ జట్టు కూడా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించలేదు. మూడు (సన్?రైజర్స్, రాజస్థాన్, చెన్నై) జట్లకు మినహా ఏడు టీమ్స్‌కు ప్లేఆఫ్స్ అవకాశాలు సజీవంగా ఉన్నాయి.

# పీఎస్ఎల్‌ను వదిలి ఐపీఎల్‌లోకి!!

భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత ఇప్పుడు ముగిసింది. సరిహద్దులో ఇప్పుడు పూర్తి ప్రశాంత వాతావరణం నెలకొంది. అయితే ఈ ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్, పీఎస్-ఎల్(పాకిస్తాన్ సూపర్ లీగ్)లను మధ్యలో వాయిదా వేయాలని నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. ఐపీఎల్ 2025 మిగిలిన మ్యాచ్‌లు మే 17 నుంచి ప్రారంభం కానున్నాయి. అదే సమయంలో పాకిస్థాన్ సూపర్ లీగ్ 10వ సీజన్ మ్యాచ్‌లు కూడా ఈ తేదీ నుంచి జరుగుతాయి.భద్రతా కారణాల దృష్ట్యా విదేశీ ఆటగాళ్లందరూ రెండు టోర్నమెంట్ల నుంచి నిష్క్రమించి తిరిగి ప్రారంభమవుతుందనే సమయంలో మళ్లీ తిరిగి వచ్చారు. ఇప్పుడు ఒక ఆస్ట్రేలియన్ ఆటగాడు పీఎస్ఎల్ 2025 టోర్నీలో పాల్గొనడానికి పాకిస్థాన్ చేరుకోవలసి ఉంది. కానీ ఈ ఆటగాడు పాకిస్థాన్ సూపర్ లీగ్‌ను విడిచిపెట్టి ఐపీఎల్‌లో ఆడటానికి వచ్చాడు. ఆ విధ్వంసక ఆసీస్ బ్యాటర్ పంజాబ్ కింగ్స్ జట్టులో చేరాడు.ఐపీఎల్ ఆడటానికి పాకిస్థాన్ సూపర్ లీగ్‌ను మధ్యలో వదిలిపెట్టిన ఆటగాడి పేరు మిచెల్ ఓవెన్. గ్లెన్ మ్యాక్స్‌వెల్ టోర్నమెంట్ నుంచి తప్పుకున్న తర్వాత అతని స్థానంలో పంజాబ్ కింగ్స్ మిచెల్ ఓవెన్‌ను జట్టులోకి తీసుకుంది. పీఎస్ఎల్‌లో బాబర్ ఆజం కెప్టెన్సీలో పెషావర్ జల్మీ తరఫున ఆడిన తర్వాత మిచెల్ ఓవెన్ పాకిస్థాన్ సూపర్ లీగ్‌లోనే మళ్లీ ఆడతాడని భావించారు. కానీ మిచెల్ ఓవెన్ పాకిస్థాన్ సూపర్ లీగ్‌ను విడిచిపెట్టి ఐపీఎల్‌లో పాల్గొనడానికి భారత్‌కు చేరుకున్నాడు. పంజాబ్ కింగ్స్ తమ ఎక్స్ ఖాతాలో మిచెల్ ఓవెన్ ఫోటోను కూడా షేర్ చేసింది.ఆసీస్ క్రికెటర్ మిచెల్ ఓవెన్ తన విస్ఫోటక బ్యాటింగ్‌కు ప్రసిద్ధి చెందాడు. చివరి మ్యాచ్‌లో హొబర్ట్ హరికేన్స్ తరఫున ఆడుతూ మిచెల్ ఓవెన్ తన జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాడు. మిచెల్ ఓవెన్ 42 బంతుల్లో 108 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. 257 స్ట్రైక్ రేట్‌తో ఆడిన ఈ ఆసీస్ క్రికెటర్ 11 అద్భుతమైన సిక్సర్లు కొట్టి చివరి మ్యాచ్‌ను పూర్తిగా ఏకపక్షంగా మార్చేశాడు. ఐపీఎల్‌లోని మిగిలిన మ్యాచ్‌లలో మిచెల్ ఓవెన్ నుంచి పంజాబ్ జట్టు అలాంటి ప్రదర్శనను ఆశిస్తుంది.

# 10వ తరగతి పరీక్షల్లో ఫెయిలైన వైభవ్ సూర్యవంశీ



యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి వార్తల్లోకెక్కాడు. ఇటీవల వైభవ్ ఐపీఎల్?లో అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డ్ కొట్టాడు. ఆ తర్వాత కెరీర్?లో ఆడిన మూడో మ్యాచ్?లోనే విధ్వంసం సృష్టించాడు. కేవలం 35 బంతుల్లోనే సెంచరీ బాది యావత్ క్రికెట్ ప్రపంచం దృష్టిని తన వైపునకు తిప్పుకున్నాడు. ఇవన్నీ అటుంచితే తాజాగా మరోసారి వైభవ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాడు. అతడు 10వ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయ్యాడంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్?ఈ) ఇటీవల 10వ తరగతి పరీక్ష ఫలితాలు వెల్లడించింది. ఈ ఫలితాల్లో ఐపీఎల్ సంచలనం వైభవ్ ఫెయిల్ అయ్యాడంటూ సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. అతడి పరీక్షా పేపర్లను బీసీసీఐ డీఆర్ఎస్ పద్ధతిలో రివ్యూ చేయాలంటూ ఓ పోస్ట్ వైరల్ అవుతోంది. అయితే అది 'సెటైరికల్ పోస్ట్'. వైభవ్ 10వ తరగతి ఫెయిల్ అయ్యాడంటూ వస్తున్న వార్తల్లో ఏ మాత్రం నిజం లేదు.'ఫెయిల్ అయ్యాడనే దాంట్లో నిజం లేదు. మరి పాసయ్యాడా?' అంటూ ఫ్యాన్స్ గూగుల్?లో తెగ వెతికేస్తున్నారు. అయితే వైభవ్ పాస్ కూడా కాలేదు. అదేంటి అనుకుంటున్నారా? అసలు పరీక్ష రాస్తేనే కదా, ఫెయిల్ లేదా పాస్ అయ్యేది. వాస్తవానికి వైభవ్ ఈ ఏడాది ఎలాంటి CBSE 10th పరీక్షలు రాయలేదు. సోషల్ మీడియా పోస్టులన్నీ ఉత్తుత్తి ప్రచారమే!అయితే వైభవ్ ఐపీఎల్? కారణంగానే పది పరీక్షలు రాయలేదని కథనాలు వస్తున్నాయి. అవి కూడా రూమర్సే. ఎందుకంటే వైభవ్ ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన మనోడు 10వ పరీక్షలకు ఇంకో ఏడాది సమయం ఉందన్న మాట!ఇక వైభవ్ క్రికెట్ కెరీర్ విషయానికొస్తే, గతనెల లఖ్?నవూ మ్యాచ్?తో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఈ సీజన్?లో 5 మ్యాచ్?ల్లో వైభవ్ 155 పరుగులు చేశాడు. ఇందులో గుజరాత్?పై 35 బంతుల్లో సెంచరీ బాది, ఐపీఎల్?లో అత్యంత వేగంగా శతరం నమోదు చేసిన భారత బ్యాటర్?గా నిలిచాడు.

# విరాట్ కోహ్లీ దగ్గర శిక్షణ పొందా...

**● సంజయ్ బంగర్ కుమార్తె అనయ బంగర్**

భారత మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ కుమార్తె అనయ బంగర్ విరాట్ కోహ్లీతో తన సంభాషణను గుర్తు చేసుకుంది. తన తండ్రితో పాటు విరాట్ కోహ్లీ దగ్గర శిక్షణ పొందానని చెప్పింది. ఆ సమయంలో విరాట్ కోహ్లీ అనయ బంగర్‌కు బ్యాటింగ్ చిట్కాలు కూడా ఇచ్చినట్లు తాను చెప్పుకొచ్చింది. గతేడాది తన హార్మోన్ల మార్పుల కారణంగా వార్తల్లో నిలిచిన అనయ బంగర్.. విరాట్ కోహ్లీ నుంచి సలహాలు తీసుకున్నానని.. కోహ్లీ తన బలాలపై దృష్టి పెట్టమని ప్రోత్సహించినట్లు చెప్పింది.అనయ బంగర్ మాట్లాడుతూ.. "నేను విరాట్ కోహ్లీని చాలా సార్లు కలిశాను. నా తండ్రితో పాటు విరాట్ కోహ్లీ దగ్గర శిక్షణ కూడా పొందాడు. కోహ్లీ నాకు కొన్ని సలహాలు ఇచ్చాడు. నేను బ్యాటింగ్ చేయడం చూశాడు. కోహ్లీ బ్యాటింగ్ చేయడాన్ని దగ్గరగా చూసే అవకాశం నాకు లభించింది" అంటూ అనయ బంగర్ చెప్పుకొచ్చింది.మ్యాచ్ ఒత్తిడిని ఎలా ఎదుర్కొంటారని విరాట్ ను ఒకసారి అడిసారి అడిగినట్లు అనయ బంగర్ తెలిపింది. తమ సొంత బలాలను పూర్తిగా అర్థం చేసుకుని నమ్మే స్థాయి వరకు ప్రాక్టీస్ చేస్తామని విరాట్ కోహ్లీ తనకు చెప్పారని ఆమె వెల్లడించింది. మైదానంల తాము ఏం చేయగలరో వారికి తెలుసన్నారు. వారు దానిని నమ్ముతారని అనయ బంగర్ పేర్కొంది.బుధవారం 14న అనయ బంగర్ సోషల్ మీడి యాలో ఒక వీడియోను పోస్ట్ చేసింది. అందులో ఆమె క్రికెట్ ఆడుతున్నట్లు కనిపించింది. ఆమె ఫ్రంట్ ఫుట్ ఆడుతున్నట్లు కనిపించింది. ఆ క్లిప్‌కు క్యాప్షన్ ఇస్తూ ఆమె ఇలా రాసుకొచ్చింది. "నా వద్ద నుంచి ఏదో పెద్ద విషయం రాబోతోందని మీకు తెలియజేస్తున్నాను" అంటూ రాసుకొ చ్చింది. టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ విషయానికొస్తే.. కోహ్లీ మే 12న టెస్ట్ క్రికెట్ కు వీడ్కోలు పలికాడు. టెస్ట్ క్రికెట్ లో భారత్ తరపున అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబి తాలో కోహ్లీ నాల్గవ స్థానంలో ఉన్నాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌లో 2011లో అరంగేట్రం చేశాడు.



# టెస్ట్ కెప్టెన్ రేసులోకి మరో పేరు!

**● రెండేళ్ల పాటు కెప్టెన్‌గా రవీంద్ర జడేజా?!**

రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత టీమిండియా కొత్త టెస్ట్ కెప్టెన్ గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి. భారత జట్టు కెప్టెన్సీ రేసులో శుభ్‌మన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా పేర్లు ముందంజలో ఉన్నాయి. జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌ను దృష్టిలో ఉంచుకుని, కెప్టెన్సీ బాధ్యతను శుభ్‌మన్ గిల్‌కు అప్పగించవచ్చని భావిస్తున్నారు. అయితే భారత మాజీ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ కెప్టెన్ కోసం ఒక ఆటగాడి పేరును సూచించాడు. అశ్విన్ సూచించిన ఆటగాడి పేరు కూడా ఎప్పుడూ చర్చలోకి రాలేదు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్ అయిన తర్వాత జట్టులో అత్యంత అనుభవజ్ఞుజైన ఆటగాడిని జట్టుకు కెప్టెన్‌గా చేయాలని అశ్విన్ సూచించాడు.రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పోర్ట్స్ జర్నలిస్ట్ విమల్ కుమార్‌తో మాట్లాడుతూ .. టీమిండియా కొత్త టెస్ట్ కెప్టెన్ గురించి మాట్లాడారు. 25 ఏళ్ల శుభ్‌మన్ గిల్‌పై ఇప్పుడు అంత ఒత్తిడి తీసుకురావడం సరైనది కాదని అశ్విన్ అన్నాడు. రవీంద్ర జడేజాను రెండేళ్ల పాటు కెప్టెన్‌గా చేయవచ్చని ఆయన అన్నారు. "జట్టులో అత్యంత అనుభవజ్ఞుడైన ఆటగాడు రవీంద్ర జడేజా. మీరు కొత్త ఆటగాడికి శిక్షణ ఇవ్వాలనుకుంటే జడేజాను రెండేళ్లపాటు కెప్టెన్‌గా చేయండి. జడేజా రెండేళ్ల పాటు జట్టుకు నాయకత్వం వహించవచ్చు. శుభ్‌మన్ గిల్‌ను రవీంద్ర జడేజాకు డిప్యూటీ అంటే వైస్ కెప్టెన్‌గా చేయవచ్చు" అని అశ్విన్ అన్నాడు.భారత జట్టుకు కెప్టెన్ కావడం ప్రతి ఆటగాడి కల అని అశ్విన్ అన్నాడు. ఈ క్రమంలో రవీంద్ర జడేజా కూడా ఈ పాత్రను సంతోషంగా అంగీకరిస్తాడని చెప్పుకొచ్చాడు. జడేజాను కెప్టెన్ గా చేయమని తాను బలవంతం చేయడం లేదని.. కానీ జడేజాకు కెప్టెన్సీని అప్పగించడంలో ఎటువంటి హాని లేదని అశ్విన్ పేర్కొన్నాడు.రవీంద్ర జడేజా గతంలో ఐపీఎల్‌లో కెప్టెన్‌గా వ్యవహరించాడు. అయితే రవీంద్ర జడేజా కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ ప్రదర్శన చాలా నిరాశపరిచింది. రవీంద్ర జడేజా సీజన్ మధ్యలో కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. రవీంద్ర జడేజాకు అనుభవానికి లోటు లేదు. రవీంద్ర జడేజా 2012లో టెస్ట్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily



## నెం.1 పొజిషన్ లో ఉండటం అంత ఈజీ కాదు

చాంద్ సా రోషన్ చెహ్రా మూవీతో నటిగా అడుగుపెట్టిన తమన్నా అప్పుడే సినీ ఇండస్ట్రీలో 20 ఏళ్లు పూర్తి చేసుకుంది. ప్రస్తుతం తమన్నా తెలుగులో ఓదెల2 సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ఏప్రిల్ 17న రిలీజ్ కానుంది. ఓదెల రైల్వే స్టేషన్ కు సీక్వెల్ గా తెరకెక్కిన ఈ సినిమాకు అశోక్ తేజ దర్శకత్వం వహించగా సంపత్ నంది కథ అందించారు.

ఓదెల2 రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర ప్రమోషన్స్ లో పాల్గొంటున్న తమన్నా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించింది. నటనను తానెప్పుడూ జాబ్ గా చూడలేదని, తాను చేస్తున్న ప్రతీ పనినీ ఎంజాయ్ చేస్తూ చేశానని, అందుకే ఎప్పుడూ ఏ సినిమా విషయంలో తన నటన కష్టంగా అనిపించలేదని తమన్నా తెలిపింది. టెన్త్ క్లాస్ లోనే సినిమాల్లోకి వచ్చిన తమన్నాకు స్టడీస్ లో టీచర్లు ఎంతో హెల్ప్ చేసేవారట. ఒక్కోసారి ఆమె అసైన్‌మెంట్స్ కూడా టీచర్లే రాసేవారని చెప్తోన్న తమన్నా, రియల్ లైఫ్ లో తాను కాలేజ్ కు వెళ్లలేదని, కానీ రీల్ లైఫ్ లో కాలేజ్ స్టూడెంట్ గా చాలానే సినిమాలు చేశానని, ఇండస్ట్రీలోకి వచ్చి అప్పుడే 20 ఏళ్లు అవుతుందంటే నమ్మబుద్ధి కావడం లేదని, కెరీర్ మొదలుపెట్టిన కొత్తల్లో ఇన్ని ఏళ్లు ఇండస్ట్రీలో ఉంటాననుకోలేదని తమన్నా అంటోంది. ఈ సందర్భంగా తమన్నా తన 21వ సంవత్సరంలో జరిగిన ఓ సంఘటనను గుర్తు చేసుకుంది. తన బర్త్ డే సందర్భంగా ఒక రోజు షూటింగ్ నుంచి బ్రేక్ తీసుకుని ఇంట్లో ఉన్నానని, అప్పుడు న్యూస్ పేపర్లో తనపై ఓ న్యూస్ ఆర్టికల్ వచ్చిందని, అందులో తనను తమిళంలో నెం.1 నటి అని రాశారని చెప్పుకొచ్చింది. అయితే ఆ వార్త చదవగానే తాను కన్నీళ్లు పెట్టుకున్నానని చెప్తోన్న తమన్నా, అంత త్వరగా ఆ స్థానానికి వెళ్తాననుకోలేదని అందుకే అది చూడగానే ఏడ్చానని తెలిపింది. అయితే నెం.1 ప్లేస్ లో ఉండటం అంత ఈజీ కాదని తెలుసుకున్న అమ్మడు దాన్ని ఒక బాధ్యతగా తీసుకుని మంచి సినిమాలు చేసి ఆడియన్స్ ను అలరించాలనుకున్నట్టు చెప్పింది.



## దివి.. ఇంత అందంగా కనిపిస్తే ఎలా..

తెలుగు ప్రేక్షకులకు 'బిగ్ బాస్' ద్వారా పరిచయమైన దివి వాద్య సొగసుల తారగా ఎదుగుతున్న నటి. గ్లామర్‌కు తగ్గటే, తను ఎంచుకునే డ్రెస్‌లు, ఫోటోషూట్లు, స్టైలింగ్ అన్నీ ప్రత్యేకంగా ఆకట్టుకుంటూ ఉంటాయి. తాజాగా ఆమె పంచుకున్న ట్రెడిషనల్ అవతార్‌లోని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నీలి లెహంగా, మల్టీ కలర్ హ్యాండ్లూమ్ చోళితో దివి చేసిన ఈ ఫోటోషూట్ చాలా అందంగా ఉంది.

చేతులను పైకి ఎత్తుతూ తీసుకున్న స్టిల్స్‌లో ఆమె స్టైల్, ఫీల్ చూసినవాళ్లను కట్టిపడేస్తోంది. 'నువ్వు చూసి వెళ్ళిపోతావు.. నీకు కనపడని దృశ్యాలా మేము మిగిలిపోతాం' అంటూ క్యాప్షన్ కూడా వైరల్ అవుతుండడం విశేషం. దివి కెరీర్‌పై ఓ లుక్కేస్తే.. 'మహర్షి' సినిమాలో చిన్న పాత్రలో కనిపించిన తర్వాత బిగ్ బాస్-4లో భాగమైంది. అక్కడ తన అందం, స్వభావంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది.

ఆ తర్వాత 'లంబసింగి' అనే సినిమాతో హీరోయిన్‌గా మారిన దివి, ప్రస్తుతం పలు ప్రాజెక్ట్స్‌లో కూడా భాగమైందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఆమె సోషల్ మీడియా యాక్టివిటీ ఒక ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ అయింతే ఉంది. ట్రెడిషనల్ లుక్స్, మోడ్రన్ ఫోటోషూట్లు.. ఇలా విభిన్నంగా కనిపిస్తూ ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. తాజాగా ఆమె చేసిన ఈ లెహంగా ఫోటోషూట్‌లోని ఫొటోలే ఇందుకు నిదర్శనం. ప్రతి ఫ్రేమ్‌లోనూ దివి ఒక నెమలి అందంతో మెరిసిపోతోంది.



## మత్తు కళ్లతో చిత్తు చేసిన షామా

తనదైన అందం ఆకర్షణతో షామా శికందర్ యువతరంలో భారీ ఫాలోయింగ్ ని తెచ్చుకుంది. బుల్లితెర నటిగా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా ఫ్యాన్స్ తనను వోన్ చేసుకున్నారు. తనకు ఉన్న ఫాలోయింగ్‌కి తగ్గట్టే ఇన్ స్టా వేదికపై నిరంతర ట్రీట్ కి ప్లాన్ చేస్తోంది ఈ బ్యూటీ. షామా తాజాగా షేర్ చేసిన ఓ ఫోటోషూట్‌లో వైట్ బాడీ కాన్ డ్రెస్‌లో మతులు చెడగొట్టింది. శరీరాన్ని అందంగా అల్లుకుపోయిన ఈ గౌన్ .. షామా ఎక్స్ ప్రెషన్స్ గురించి బోయ్స్ విస్తృతంగా చర్చిస్తున్నారు. ఈ అందమైన ఫోటోగ్రాఫ్ కి అద్భుతమైన క్యాప్షన్ ని షామా ఇచ్చింది. ఈ ఫోటోగ్రాఫ్ నలుపు, తెలుపు కావచ్చు, కానీ నన్ను నమ్మండి, ఆ క్షణం రంగులతో నిండి ఉంది... అని ఫోటోకి క్యాప్షన్ రాసింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది.

షామా కెరీర్ మ్యాటర్ కి వస్తే.. కేవలం 17 సంవత్సరాల వయసులో గ్లామర్ ప్రపంచంలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ. తనదైన అందం నటప్రతిభతో పెద్ద నిర్మాతలు దర్శకుల దృష్టిని ఆకర్షించింది. 1999లో ఆమిర్ ఖాన్- మనీషా కొయిరాలాతో కలిసి మన్ చిత్రంలో నటించే అవకాశం లభించింది. ఇంద్రకుమార్ ఈ చిత్రానికి దర్శకుడు. ఇది షామాకు ఒక గొప్ప అరుదైన క్షణం. ఆ తర్వాత వరసగా క్రేజీ ప్రాజెక్టులు లభించాయి. తరువాత యే మొహబ్బత్ హై, అన్ష్: ది డెడ్లీ పార్ట్, బస్తీ, ధూమ్ దడక్కా, కాంట్రాక్ట్, బైపాస్ రోడ్ సహా మరెన్నో హిట్ చిత్రాలలో నటించింది. నేడు సోషల్ మీడియాల్లో భారీ క్రేజ్ ఉన్న బ్యూటీగా వెలిగిపోతోంది. విదేశీ ప్రియుడు జేమ్స్ మిల్లిరాన్ తో ఈ భామ జీవితం హాయిగా, లగ్జరియస్ గా సాగిపోతోంది.

## బ్యాంకాక్ కొండలు కోనల్లో యువనటి గట్స్

పచ్చని ప్రకృతిని ఆస్వాధించే మనసుండాలే కానీ ఈ ప్రపంచంలో ఎగ్జోటిక్ లొకేషన్లకు కొదవేమీ లేదు. అందునా బ్యాంకాక్ అడవుల్లో సుదూర తీరాన పచ్చందాలను తనివి తీరా ఆస్వాధించి తీరాల్సిందే. అక్కడ కొండలు కోనలు గుట్టలు నదీ సముద్ర జలాల్లో విహరిస్తే కలిగే మజానే వేరు! ప్రస్తుతం అలాంటి అద్భుతమైన విహారయాత్రను ఆస్వాధిస్తోంది మెహ్రీన్ ఫీర్జదా.

తాజాగా కొండల మధ్య పచ్చని జలాల్లో బోట్ షికార్ చేస్తూ కనిపించింది. ఎత్తైన పర్వతాల నడుమ పచ్చని నీడ ఆ నది నీటిలో ప్రతిబింబిస్తోంది. అలాంటి చోట మెహ్రీన్ తనను తాను మర్చిపోయి ఇదిగో ఇలా ఫోజులిచ్చింది. హాఫ్ షోల్డర్ ఫ్రాక్ లో థై అందాలను కూడా ప్రదర్శిస్తోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం మెహ్రీన్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. చేతిలో సినిమాల్లేవ్. కావాల్సినంత తీరిక సమయం ఉంది. దానిని ఇలా సద్వినియోగం చేస్తోందంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.



Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861